# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారము, ఫిబ్రవరి 24, 2003

11వ శా. స. X స. వాల్యూం -- I నంబరు -- 6

శక సంవత్సరము - 1924, ఫాల్గుణం - 5

**MONDAY, THE 24th FEBRUARY, 2003**

**11 L.A. X S. VOL-- I No. - 6**

5 - PHALGUN , 1924 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పదవ సమావేశము )
## సోమవారము, ఫిబ్రవరి 24, 2003
## సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ

6. సభా సమక్షంలో ఉంచిన పత్రము

7. ప్రకటన

కట్‌మోషన్స్‌ను ప్రతిపాదించుట గురించి

8. ప్రభుత్వ బిల్లు

2003, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమనిధి మరియు ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల గుమస్తాల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు

9. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

రాష్ట్రంలో సార్వజనీన వ్యాధి నిరోధక కార్యక్రమము అమలు గురించి

10. 2003-2004 సం . వార్షిక ఆదాయ వ్యయ పట్టికపై సాధారణ చర్చ

-------

## సభా కార్యక్రమము

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్) :- మీరు లాఠీ - దండాలను ప్రయోగిస్తున్నారు . మార్చి 30వ తేదీ వరకు అసెంబ్లీ పెట్టారు . ఇక్కడ అసెంబ్లి నడుస్తుంటె, టివిలో చూస్తున్నాము . వార్తలు వింటున్నాము .... విధానపరమైన నిర్ణయాలు బయట చేస్తున్నారు . సభను అపహాస్యం పాలు చేయడం తప్ప మరొకటి లేదు . .... ఎడ్జర్న్‌మెంటు మోషన్ తీసుకోవాలని డిమాండుచేస్తున్నాము .

(ఈ సందర్భంలో సర్వశ్రీ శంకరరావు, జి . చిన్నారెడి, ఆనం రామనారాయణరెడ్డి, వరదరాజులు రెడ్డి, తదితర సభ్యులు ఎడ్జర్న్‌మెంటు మోషన్‌పై మాట్లాడటానికి ప్రయత్నించారు . )

డా. పి . శంకరరావు (షాద్‌నగర్):- ఎట్లా మేడమ్, కరవులో వలసలు పోతున్నారు . ఇది చాలా అన్యాయం . ....

డా.జి. చిన్నారెడ్డి (వనపర్తి):- మహబూబ్‌నగర్ జిల్లాలో 20 లక్షల మంది వలస పోతున్నారు . జిల్లాకు మంత్రిగారయ్యారు . ఎలాంటి ఉపాధి లేదు . పోయిన సంవత్సరం కన్నా ఈ సంవత్సరం ఎక్కువగా కరువు వుంది . ప్రభుత్వం వారిని ఆదుకోవాలి

(కాంగ్రెసు శాసనసభ్యులు ప్లే కార్డ్సు పట్టుకుని నిల్చుని వున్నారు . )

MADAM SPEAKER: The first Adjournment Motion given notice of by Dr. Y.S.Rajasekhar Reddy and others regarding non-implementation of Food for Work programme in spite of severe drought in the State has been dis-allowed.

The Second Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and another regarding non-implementation of Food for Work programme since six months and also for not distributing rice meant for Food for Work programme for the works done earlier and thereby causing great hardship to the people has also been dis-allowed.

మేడమ్ స్పీకరు :- కరువుపై మార్చి 4న చర్చ వుంది . లేదంటె, ఈరోజు 11.00 గంటలకు బిఎసి వుంది . క్వశ్చన్ అవర్ తరువాత దీని గురించి డిస్కస్ చేస్తాము .

శ్రీ నోముల నర్సింహయ్య:- మీరు చెప్పింది వింటున్నాము . కాదు అనడం లేదు . ఇక్కడ సభ నడుస్తుంటె విధానపరమైన నిర్ణయాలు చేయడం ఏమిటి?

(అంతరాయం )

మేడమ్ స్పీకరు :- బిఎసి . మీటింగులో మాట్లాడదాము . ప్లీజ్ కూర్చోండి .......

(కాంగ్రెస్ శాసనసభ్యులు తమ సీట్లలో కూర్చున్నారు . )

SRI Y. RAMAKRISHNUDU: Party banners are not supposed to be brought into the House.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### పురపాలక పాఠశాల భవనాల శిథిలావస్థ

ప్రశ్న నెం .51( 6282)

సర్వశ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు), ఆనం రామనారాయణరెడ్డి (రాపూర్)- గౌరవనీయులైన మునిసపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా :

అ) రాష్ట్రంలో శిథిలావస్థలో వున్న మునిసపలు పాఠశాల భవనాలను పునరుద్ధరించే చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన వుందా,

ఆ) అయితే, నెల్లూరు పట్టణంలోని శిథిలావస్థలో వున్న పాఠశాల భవనాల పునరుద్ధరణ పనులకు మంజూరు చేసిన గ్రాంట్ల వివరాలు తెలియచేస్తారా?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ బి.వి.మోహన్‌రెడ్డి) ః**

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః– మంత్రిగారు నిజంచెప్పారు . శిథిలమైన స్కూల్సు యొక్క నిర్మాణం మేము చేపట్టడం లేదని అన్నారు . మంచి మాటే . రాష్ట్ర వ్యాప్తంగా, ఈ మధ్య సర్వే నిర్వహించారు . శ్రీకాకుళం, పశ్చిమగోదావరి, చిత్తూరు, అనంతపూర్, నిజామాబాదు, నెల్లూరులో సర్వే నిర్వహిస్తే 82 శాతం పాఠశాలలు కనీసం టాయిలెట్ సౌకర్యాలు లేవు . అదేవిధంగా 35 శాతం పాఠశాలల్లో టీచర్లు కరువయ్యారు . 38 శాతం విద్యార్థులు ఈ స్కూల్సులో చేరడానికి ఇబ్బంధి పడుతున్నారు . మునిసిపల్ పరిపాలనా సంఘాలలో 90 శాతం పాఠశాలల్లో సరైన వసతులు లేవు . కనీసం ఎవరు కూడా పట్టించుకోలేనటువంటి పరిస్థితిలో వున్నారు . స్టేషనరి గ్రాంటు కొన్ని సంవత్సరాల నుంచి మనం ఇవ్వడం లేదు . ఈ పాఠశాలల్లో చదువుకునే పిల్లలకు కనీసం టాయిలెట్సు, కూర్చోడానికి బల్లలు ఏర్పాటు చేయడానికి గ్రాంటు ఇస్తున్నారా లేదా యని మంత్రిగారిని అడుగుతున్నాను . నెల్లూరు విషయానికి వస్తే, దాదాపు 63 స్కూల్సు ఉన్నాయి . ప్రైమరి గాని, ఉన్నతపాఠశాలగాని ఒకే రూములో 50 మంది విద్యార్థులను పెట్టి కండక్టు చేస్తున్నారు . బిల్డింగ్సు లేవు . బాడుగ ఇచ్చి చేస్తున్నారు .

ఉ. 8.40

మేడమ్ స్పీకర్ ః వింటున్నారు కదా?....

శ్రీ ఆనం వివేకానందరెడ్డి ః ఆంజనేయ భక్తుడు ఆయన. ఇక రామప్ప బడి, సుంకి చెంగన్న, ఎడ్లపల్లివారి స్కూల్, బసవనగర్‌లో వుండే స్కూల్ – వీటిని 1990 నుంచి కూడా అప్‌గ్రేడ్ చేయలేదు. అట్లాగే నెల్లూరు మునిసిపాలిటీలోనే 99 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. టీచర్స్‌కు దాదాపు మూడు నెలలనుంచి జీతాలు ఇవ్వడంలేదు. ఒంగోలు మునిసిపాలిటీలో ఇవ్వలేదు, నెల్లూరు మునిసిపాలిటీలో కూడా ఇవ్వలేదు. 4వ క్వార్టర్ విడుదల కాలేదు. ఇంకో ముఖ్య విషయం మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. నెల్లూరులో కొత్తగా కట్టిన ఒక స్కూల్ బిల్డింగ్ పడిపోయి ఆడ బిడ్డ చనిపోయింది. మా పురపాలక సంఘంలో క్షుద్ర శక్తులు ఉన్నాయి. బిల్డింగ్ కడితే సిమెంట్ మాయమైపోయి ఇసుక మిగులుతుంది, రోడ్డు వేస్తే సిమెంట్ ఉండదు,బూడిద ఉంటుంది. ఎన్ఎస్‌డిపి పైపులు వేస్తే ఆ పైపులను ఎత్తుకువెళ్లిపోతారు. బిల్డింగ్ గురించి ముఖ్యమంత్రిగారి సలహాదారు ఎంక్వయిరీ కండక్ట్ చేసారు. ఆ ఎంక్వయిరీ రిపోర్ట్ ఈరోజువరకూ బయటకు రాలేదు. ఇప్పటికి సంవత్సర కాలం అయింది.....

ఒక గౌరవ సభ్యుడు ః క్వశ్చన్ వేయండి.....

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః నేను అడిగేది స్కూల్ బిల్డింగ్స్ గురించి క్వశ్చనే. ....

మేడమ్ స్పీకర్ ః మెల్లగా మాట్లాడండి....

శ్రీ ఆనం వివేకానందరెడ్డి ః నిదానంగా మాట్లాడితే ఇట్లా గలాభా చేస్తారు. స్కూల్ బిల్డింగ్స్ పడిపోతే వాటిమీద ఎంక్వయిరీ చేయకపోతే ఎట్లా? కొత్త వాటిని కట్టము అంటారు, పాత వాటిని రిపేర్ చేయము అంటారు. స్కూల్ బిల్డింగ్స్ మీద,

నెల్లూరు మునిసిపాలిటీలో జరిగిన పనులమీద సుబ్బరామిరెడ్డిగారు ఇచ్చిన ఎంక్వయిరీ రిపోర్ట్‌ను బయటపెడతారా లేదా? ముఖ్యమంత్రిగారు నెల్లూరుకు వచ్చినప్పుడు వారియొక్క మాటలు ప్రజలకు చాలా ఊరట కలిగించాయి. ఇక మీదట అయినా ఈ పురపాలక సంఘంలో క్షుద్ర శక్తుల బాధ తప్పుతుందనే అభిప్రాయానికి వచ్చారు. కాని అలాంటిదేమీ జరగలేదు, వారి ఆగడాలు ఇంకా ఎక్కువ అయ్యాయని మనవిచేస్తున్నాను....

శ్రీ బి.వి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులకు మనవిచేసేది కొత్త బిల్డింగ్స్ లేవని నేను చెప్పలేదు. శిథిలావస్థలో ఉన్న బిల్డింగ్స్‌కు ఇకనుంచి గ్రాంట్ ఇవ్వడంలేదని చెప్పాము తప్ప కొత్త బిల్డింగ్స్ ఇస్తున్నాం. ఈ సంవత్సరం కూడా బడ్జెట్‌లో 500 బిల్డింగ్స్‌ను రూ. 7 కోట్లతో ప్రతిపాదించారు. నన్ను అడిగింది ఏమిటంటే శిథిలావస్థలో వున్న వాటి గురించి, స్థానికసంస్థల క్రింద వున్న బిల్డింగ్స్ రిపేర్స్‌కు డబ్బు కావాలనే ఉద్దేశంతో నేను చెపుతున్నాను తప్ప కొత్త బిల్డింగ్స్‌కు ఎలాంటి అభ్యంతరం లేదు. తప్పకుండా ఇస్తున్నాం . జనరల్ ఫండ్స్‌నుంచి రిపేర్స్‌కు వాడుకోవాలి. ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ కూడా మునిసిపాలిటీస్ లో అక్కడక్కడా బిల్డింగ్స్ ఇస్తున్నాయి. 1997-98 లో దాదాపు రూ. 26 కోట్ల 56 లక్షలు 5 సంవత్సరాలలో రాష్ట్రంలో 1500 కొత్త స్కూల్ బిల్డింగ్స్ కట్టడానికి ఇవ్వడం జరిగింది. నెల్లూరు మునిసిపాలిటీ విషయానికివస్తే 12 హైస్కూల్స్, 3 అప్పర్ ప్రైమరీ స్కూల్స్, 50 ఎలిమెంటరీ స్కూల్స్ – మొత్తం 65 స్కూల్స్ ఉన్నాయి. ఇక్కడ కూడా రెండు సంవత్సరాలలో రూ. 21 లక్షలు కొత్త బిల్డింగ్స్‌కు సాంక్షన్ చేయడం జరిగింది. ఇంతవరకు రాష్ట్రంలోని మునిసిపల్ ఏరియాలలో 50 పర్సెంట్ స్కూల్స్‌కు స్వంత బిల్డింగ్స్ లేకుండేవి, బాడుగ బిల్డింగ్స్‌లో ఉండేవి. ఇప్పుడు దాదాపు 1654 కొత్త బిల్డింగ్స్ వచ్చాయి . ఇప్పుడు దాదాపు 10 పర్సెంట్ – 198 స్కూల్స్ అద్దె బిల్డింగ్స్‌లో ఉన్నాయి. మొత్తం అన్ని స్కూల్స్‌కు రాబోయే దినాలలో తప్పకుండా బిల్డింగ్స్ కడుతున్నాం . ఇక వారు సుబ్బరామిరెడ్డిగారి ఎంక్వయిరీ రిపోర్ట్ గురించి చెప్పడం జరిగింది, ఆ రిపోర్టును తెప్పించి విషయాలు తెలియజేస్తానని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. తప్పకుండా ఈ ప్రభుత్వం బిల్డింగ్స్‌కు డబ్బు ఇస్తుంది, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌వారు కూడా అక్కడక్కడ బిల్డింగ్స్ ఇస్తున్నారు. దానిని బట్టి టైఅప్ చేసుకొని తప్పకుండా చేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : (పేపర్ కటింగ్‌ను చూపిస్తూ) ఒక బిడ్డ చనిపోయింది, చనిపోతే కూడా....

మేడమ్ స్పీకర్ : అది పంపించండి...

(పేపర్ కటింగ్‌ను గౌరవ స్పీకర్‌కు అందజేసారు)

డా. గోగినేని ఉమ (తెనాలి): అధ్యక్షా, సంపూర్ణ అక్షరాస్యత సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఈనాడు ముందుకుపోతున్నది. అయితే మునిసిపాలిటీలలో, ముఖ్యంగా తెనాలి మునిసిపాలిటీలో ప్రాథమిక పాఠశాలలలో ఒక్కొక్క గదిలో 2, 3 తరగతులను నిర్వహిస్తున్న పరిస్థితి ఉంది. అలాంటి చోట్ల అదనపు గదులను సాంక్షన్ చేసే ఆలోచన చేస్తున్నారా? అట్లాగే ప్రాథమిక పాఠశాలలలో కాంపోండ్ వాల్స్ లేవు, ఇక ఆడపిల్లలు వున్నటువంటి పాఠశాలలలో టాయిలెట్స్ లేవు. అందువల్ల వీటి నిర్మాణానికి ప్రభుత్వం ఎప్పటిలోగా డబ్బు సాంక్షన్ చేస్తుందని అడుగుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి (వెంకటగిరి): అధ్యక్షా, మంత్రిగారు లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అని సమాధానమిచ్చారు. గుజరాత్‌లో భూకంపం వచ్చి భవంతులు శిథిలావస్థకు చేరిన విషయం మనందరికీ తెలుసు. కాని మన రాష్ట్రంలో ఎలాంటి ప్రకంపనలు లేకుండానే ఎన్నో పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఇందుకు నిదర్శనం గూడూరు మునిసిపాలిటీలో దాదాపు 16 ఎలిమెంటరీ స్కూల్స్, 2 అప్పర్ ప్రైమరీ స్కూల్స్ ఉన్నాయి. వీటికి సరైన భవనాలుగాని, ఫర్నిచర్‌గాని, టీచర్స్‌గాని, టాయిలెట్స్‌గాని, పైకప్పులుగానీ లేకుండా విద్యార్థులు ఇబ్బందులపాలౌతున్న మాట యధార్థం కాదా అని అడుగుతున్నాను. ఇలాంటి భవనాలను పునరుద్ధరించడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా? పాత బిల్డింగ్స్ రిపేర్ చేయడానికి కుదరదు, కొత్తవి ఇస్తామంటున్నారు. కొత్తవి ఎప్పటిలోగా ఇస్తారు?

శ్రీమతి ఆర్. శోభ (మదనపల్లి): అధ్యక్షా, మదనపల్లి మునిసిపాలిటీలో కొన్ని స్కూల్స్‌లో అదనపు క్లాస్ రూమ్స్ కావలసి ఉన్నాయి, అతి త్వరలో వాటిని మంజూరు చేయవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, పట్టణ ప్రాంతాలలో శిథిలావస్థలో ఉన్న భవనాలను పునర్నిర్మాణం చేయడంగాని లేక అవసరం మేరకు అదనపు తరగతి గదులను నిర్మాణం చేయడంగాని జాప్యం జరుగుతోంది, ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం జరుగుతోందని చెప్పకతప్పదు. గ్రామీణ ప్రాంతాలలో డిపెప్ ద్వారా అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నారు, బాగానే ఉంది. కాని పట్టణ ప్రాంతంలో దశాబ్ద కాలంనుంచి ఒక్క అదనపు గది నిర్మాణంగాని, స్కూల్ భవన నిర్మాణం కూడా చేపట్టలేదు. ఉదాహరణకువ కరీంనగర్ జిల్లా జగిత్యాల మునిసిపాలిటీలో 3 సంవత్సరాల క్రితం 8 పాఠశాలలు మంజూరు అయ్యాయి. మిత్రులు వివేకానందరెడ్డిగారు చెప్పినట్టు స్థానిక మునిసిపల్ కౌన్సిల్స్ భవనాల రెంట్స్‌ను భరిస్తూ పాఠశాలల్ని నిర్వహిస్తున్నాయి. ప్రభుత్వం అదనపు గదుల నిర్మాణాన్నిగాని, పాఠశాల భవనాల నిర్మాణాన్నిగాని చేపట్టకపోవడం శోచనీయం . మునిసిపల్ పరిపాలన శాఖా మంత్రిగారుగాని, లేకుంటే స్కూల్ ఎడ్యుకేషన్ మంత్రి మండవ వెంకటేశ్వరరావుగారుగాని పట్టణ ప్రాంతాలలో అవసరమైనమేరకు అదనపు తరగతి గదుల, భవనాల నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల సంఖ్య ఎంతో సర్వే చేయించారా, వివరాలు మీ దగ్గర ఉన్నాయా అని మంత్రిగారిని అడుగుతున్నాను. ఇక తరగతి గదుల కొరతకు సంబంధించి సర్వే చేయించారా? మీ దగ్గర లెక్క ఉందా? వివరాలు మీ దగ్గర ఉంటే ఎప్పటిలోగా భవన నిర్మాణాలను, అదనపు గదుల నిర్మాణాలను పూర్తి చేయాలనుకొంటున్నారు? మీ దగ్గర విజన్ ఉంది కదా? ఆ విజన్ ప్రకారం ఎప్పటిలోగా పూర్తి చేయాలనుకొంటున్నారు?

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (నల్లమడ): అధ్యక్షా, సర్వ శిక్షణ అభయాన్‌ను ఉపయోగించి గవర్నమెంట్ హైస్కూల్స్, జడ్.పి. హైస్కూల్స్ భవనాలను నిర్మాణం చేసారు. అదే సర్వ శిక్ష అభయాన్‌ను మునిసిపల్ స్కూల్స్‌కు కూడా అన్వయించే అవకాశం ఉంది. ఇక రెండవది ఏమిటంటే మునిసిపాలిటీల పరిధిలో చాలా పేద విద్యార్థులు ఉన్నారు. వారు ఇంగ్లీష్ మీడియంలో చదవలేకపోతున్నారు. భవనాలను నిర్మించడంతోపాటు మునిసిపల్ స్కూల్స్‌లో ఇంగ్లీష్ మీడియంను కూడా ఏర్పాటుచేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? అదేవిధంగా జడ్.పి. హైస్కూల్స్‌లోగాని, గవర్నమెంట్ హైస్కూల్స్‌లోగాని కంప్యూటర్‌లో కూడా శిక్షణ ఇస్తున్నారు, అదేవిధంగా మునిసిపల్ హైస్కూల్స్‌లో కూడా కావలసిన సామగ్రిని, పుస్తకాలను అందజేసి కంప్యూటర్స్‌కు సంబంధించిన శిక్షణ ఇస్తారా?

ఉ. 8.50

శ్రీ బి.వి. మోహన్ రెడ్డి: రాజ్యలక్ష్మి గారు, నర్సింహయ్య గారు, ఉమగారు, జీవన్‌రెడ్డిగారు, రఘునాధ రెడ్డిగారు జనరల్‌గా స్కూల్ బిల్డింగ్స్ గురించి అడిగారు. రాబోయే బడ్జెట్‌లో దాదాపు 500 స్కూల్స్‌లో రు. 7 కోట్లతో ప్రతిపాదన పెట్టాము. సర్వ శిక్షణా ప్రాజెక్టులు మునిసిపల్ ఏరియాస్‌లో జరపడానికి ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌తో చర్చిస్తున్నాము. రిపోర్టు ఉంది. దీని మీద చర్య తీసుకుంటాము. జీవన్ రెడ్డిగారు చెప్పినట్లు కార్యక్రమాలు పెట్టుకున్నాము. మునిసిపల్ స్కూల్స్ డ్యామేజ్ అయినవి కొన్ని వున్న విషయం వాస్తవమే. అంగీకరిస్తున్నాను. ప్రత్యేకంగా దాని గురించి చర్య తీసుకోవాలనేది ఉంది. ఎడ్యుకేషన్ శాఖ వారితో మాట్లాడి ఈ కార్యక్రమాన్ని తీయారు చేసుకుని ప్రత్యేకంగా ఈ సంవత్సరం బడ్జెట్ కోసం ప్రయత్నం చేస్తున్నాము.

## చార్మినార్ సహకార బ్యాంకును తిరిగి తెరిపించుట

ప్రశ్న నెం. 52 (6448 )

శ్రీ కె. అప్పలనాయుడు(ఉత్తరాపల్లి), శ్రీ కె. హరిబాబు(విశాఖపట్నం) – గౌరవనీయులైన సహకార శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రభుత్వం ఖాయిలాపడి, మూసివేయబడిన చార్మినార్ సహకార బ్యాంకును తిరిగి ప్రారంభించడానికి చర్యలుతీసుకుంటుందా?

ఆ) సదరు బ్యాంకును పునరుద్ధరించడానికి, డిపాజిటుర్ల సొమ్మును వాపసు చేయడానికి ఆర్‌బిఐ ఏదేని సహాయాన్ని అందించిందా?

ఇ) బ్యాంకును మూసివేయడానికి ముందే మంజూరు చేసిన రుణాలను వసూలు చేయడానికి కృషి చేయడం జరిగిందా?

ఈ) అయితే, వాటి వివరాలేమిటి?

**సహకార శాఖా మంత్రి (శ్రీ చిక్కాల రామచంద్ర రావు):**

అ మరియు ఆ) అవునండీ, చార్మినార్ సహకార అర్బన్ బ్యాంకు పునర్ నిర్మాణం, పునరుద్ధరణకు పథకాన్ని రూపొందించి, ఆమోదం కోసం భారత రిజర్వు బ్యాంకుకు పంపడం జరిగింది. భారత రిజర్వు బ్యాంకు దీనిని చురుకుగా పరిశీలిస్తున్నది.
ఇ మరియు ఈ) ఇంతవరకు రు.40.78 కోట్ల మొత్తాన్ని వసూలు చేయడమయింది. న్యాయపరమైన చర్య ద్వారా బకాయిలను వసూలు చేసేందుకు డెప్యూటీ రిజిస్ట్రారు హోదాలో ఒక మధ్యవర్తిని సహకార సబ–రిజిస్రారు కేడరులోని మరో నలుగురు అధికారులను సీనియరు ఇన్స్పెక్టర్లను విక్రయ అధికారులుగా డిప్యూట్ చేయడం జరిగింది. 1999, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్థల డిపాజిటుదార్ల సంరక్షణ చట్టం, నియమావళి క్రింద సి.ఐ.డి వారు కొంతమంది రుణగ్రహీతల ఆస్తులను జప్తుచేసి, అభియోగం మోపడానికి చర్య ప్రారంభించడమైనది.

శ్రీ కోళ్ల అప్పల నాయుడు: అధ్యక్షా, ఇది చాలా విచారకరమైన విషయం. ఇవన్నీ విశాల దృక్పథంతో ఉన్న సహకార సంస్థలు. గ్రామీణ, పట్టణాలలో కానీ కేంద్ర బ్యాంకులలో కానీ విశాల దృక్పథంతో సామాన్యమైన ప్రజానీకానికి, రైతాంగానికి, ఇతరులకు కూడా సరసమైన వడ్డీలతో రుణాలు ఇచ్చేట్లుగా ఈ సంస్థ నడిపించుకోవాలనే ప్రయత్నంతో ఉన్న మహత్తరమైన విషయం. రాను రాను ప్రస్తుతానికి వచ్చే సరికి, ఈ సహకార రంగాన్ని జేబు సంస్థలుగా పరిగణించి, హద్దూ పద్దూ లేకుండా, సరైన మార్గాన్వేషణ లేకుండా, ఇష్టం వచ్చినట్లు దుబారా చేసిన పరిస్థితి అన్ని సంస్థలలో ఉంది. ముఖ్యంగా దానికి సరైన మార్గం

ఆలోచించవలసిన అవసరం ఉంది. మంత్రిగారు చాలా చక్కని పనితీరు గల వారు. ఈ టైంలో అన్యాయాలు, అక్రమాలు జరిగాయంటే, రాష్ట్రానికే తీరని నష్టం కలిగించే పరిస్థితి ఉంది. దీనిని అధిగమించవలసిన అవసరం ఉంది కనుక సరైన మార్గం అలోచించి,ఏ రకంగా ఈ బాకీలను రాబట్టాలి, ఎవరు అన్నారు అనేది ఆలోచించి, మార్గాన్వేషణ చెయ్యాలి.

శ్రీ చిక్కాల రామచంద్ర రావుః గౌరవ సభ్యులు చెప్పారు. ఈ బాకీలు రాబట్టడానికి అనేకమైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. రివైవల్ ప్యాకేజిని రిజర్వ్ బ్యాంక్‌కు మళ్లీ పంపడం జరిగింది.త్వరలో, అది వస్తే బాకీలు రాబట్టడానికి, డిపాజిటర్స్‌కు పేమెంట్‌ఇవ్వడానికి జాప్యం లేకుండా వెంటనే చెల్లిస్తాము.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి(పులివెందుల)ః మంత్రిగారు ఫైర్ ఫైటింగ్ అంటే మంటల వచ్చిన తరువాత ఆర్పే ప్రయత్నం చేస్తున్నట్లుగా చెప్పారు. The scam broke out in June,1998 itself more than three years ago. Is it a fact that the then Registrar of Co-operation basing on a report of auditors noticed that major irregularities have taken place in this Bank? ఓవర్ డ్రాఫ్ట్ ఫెసిలిటీ, చెక్ డిస్కౌంటింగ్ ఫెసిలిటీ మేనేజర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు కానీ, ఎం.డి కి కానీ అవకాశం లేకపోయినా ఇచ్చారు. ఇటువంటి ఇరెగ్యులారిటీస్ వ్యక్తిగతమైన లాభాల కోసం చేశారు. కనుక ఈ బ్యాంకు మీద పూర్తి స్థాయిలో విచారణ చెయ్యాలి. The then Registrar of Co-operation had already enquired through a Deputy Registrar of Co-operation. Is it a fact? A number of petitions from the beneficiaries, share-holders and depositors have been received by the Government. Is it a fact? The then Minister for Co-operation through a Government Order cancelled the enquiry which was ordered by the then Registrar of Co-operation. If so, for what reason, that particular enquiry was cancelled. 1998లో ఆ ఎంక్వయిరీ జరిగి ఉంటే, ఈ మూడు సంవత్సరాల నుంచీ ఫర్దర్ ఇర్రెగ్యులారిటీస్ జరగకుండా, బ్యాంకుల సక్రమంగా పని చేసి ఉండేది. ఇంత పెద్ద యెత్తున కొన్ని వందల కోట్ల రూపాయలు ఎంబెజెల్‌మెంట్ జరగకుండా అవకాశం ఉండేది. ఉత్తర్వులు ఎందుకు క్యాన్సిలే చేశారు?

శ్రీ కె. హరిబాబుః కోఆపరేటివ్ బ్యాంకులు – కేవలం చార్మినార్ బ్యాంక్ మాత్రమే కాదు, అన్ని అర్బన్ బ్యాంకులు రేపో మాపో జంట నగరలాలలో ఉన్నవి మూత పడే ప్రమాదం ఉంది. దీనికి ప్రధాన కారణం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ బ్యాంకు ప్రాధమిక అంచనాలు ఈ రకంగా ఉన్నాయని నివేదికలు ఇచ్చినా, సకాలంలో ప్రజలను హెచ్చరిక చెయ్యడంలో విఫలం కావడం వల్ల ఈ ప్రమాదాలు వస్తున్నాయి. ఆంధ్ర జ్యోతిలో చాలా ప్రస్ఫుటంగా చార్మినార్ బ్యాంకు మూతకు గల కారణాలు వచ్చాయి. ముందు జాగ్రత్త తీసుకుంటే డిపాజిట్‌దారులను రక్షించే వారం అయివుండేవారము. కానీ ఆ విధంగా జరగలేదు. ఈ బ్యాంకులు మూతపడకుండా ప్రత్యేక చట్టాన్ని తెస్తామంటున్నారు. అర్బన్ కోఆపేటివ్ బ్యాంకులు మూత పడడానికి ప్రధాన కారణం ద్వంద్వ నియంతృత్వ విదానం ఈ రోజున అమలులో ఉంది. డ్యూయెల్ కంట్రోల్ ఎప్పుడయితే ఇస్తున్నామో, బాధ్యత రిజిస్ట్రార్‌కి ఉంటుం దా, నియంత్రించే రిజర్వ్ బ్యాంక్‌కు ఉంటుందా అనే విషయాల మీద సరైన సమయంలో, సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల అర్బన్ బ్యాంకులు మూత పడే పరిస్థితులు వచ్చాయి. రాబోయే చట్టంలో డ్యూయెల్ కంట్రోల్ విధానానికి స్వస్థి చెప్పి, రిజర్వ్ బ్యాంక్‌కి అయినా అధికారం ఇస్తారా, లేక ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచుకుని, సక్రమంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటారా? రు. 40 కోట్లు బకాయిదారుల నుంచి వసూలు చేశామన్నారు. మిగతా బాకీ ఎంత? వసూలు కాని దానికి సంబంధించి ఆ బాకీదారుల మీద ప్రాసిక్యూషన్ ఛార్జిలు పెట్టామన్నారు. అంటే వారి మీద చట్ట పరంగా చర్యలు తీసుకుంటాము అంటే, ఆ బకాయిలు వసూలు కావు అనే అని వదిలేసే పరిస్థితి ఉందా?

جناب سید سجاد - سارے شہر حیدر آباد و سکندر آباد کے اندر لاکھوں لوگ اس سے متاثر ہوئے ہیں- غریب لوگ خودکشی کرنے پر مجبور ہو رہے ہیں وہ افلاس کی زندگی گذار رہے ہیں- چارمینار بنک کا احیاء کرنے کے تعلق سے کہا جا رہا ہے- ایسا معلوم ہوتا ہے کہ "ہتھیلی میں تاج محل بتانا "چارمینار بنک کب کھولنے والے ہیں اس تعلق سے واضح جواب دیں - تاکہ لوگوں کو معلوم ہو سکے - جو لوگ لون حاصل کئے تھے وہ کھلے عام پھر رہے ہیں ان لوگوں سے قرض کب وصول کرنے والے ہیں- لوگ خودکشی کرنے پر مجبور ہو رہے ہیں اور کئی لوگوں کی جانیں بھی گئی ہیں- میں منسٹر صاحب سے یہ پوچھنا چاہتا ہوں کہ چارمینار بنک کو کھولا جا رہا ہے یا نہیں اس تعلق سے حکومت کی کیا پالیسی ہے اس کا اعلان کریں اس سے ایوان کو اور عوام کو معلوم ہوگا- اس بنک میں کئی بچیوں کی شادیوں کے روپیے رکھے ہوئے ہیں یہ روپیہ انھیں وصول نہیں ہو رہا ہے جس کی وجہ سے وہ خودکشی کرنے پر مجبور ہو رہے ہیں- منسٹر اپنی پالیسی کا واضح اعلان کریں-

ఉ.9.00

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్) : మేడమ్ స్పీకర్ గారూ, గౌరవ మంత్రిగారు సమాధానం ఇస్తూ చార్మినార్ బ్యాంక్‌ను రీ–ఓపెన్ చేసి, డిపాజిటర్స్ అందరికీ న్యాయం చేయడానికి గాను అవసరమైన చర్యలు తీసుకొంటున్నామని మంత్రిగారు చెప్పారు. అదే విధంగా ఇప్పటి వరకు సుమారు రూ. 40.78 కోట్లు రికవరీ చేశామన్నారు. అయితే నేను మనవి చేసేదేమిటంటే, ఈ చార్మినార్ బ్యాంకే కాకుండా అర్బన్ బ్యాంక్స్ , కోఆపరేటివ్ బ్యాంక్స్ గురించి నేను మంత్రిగారికి లెటర్ పంపించడమే కాకుండా, ఇక్కడ అసెంబ్లీలో కూడ రూల్ 74 కింద ఒక నోటీసు కూడ ఇవ్వడం జరిగింది. ఈ రోజున వాసవీ బ్యాంక్ కూడ అదే పరిస్థితిలో ఉంది. వాసవి బ్యాంక్ ఛైర్మన్, డైరక్టర్స్, ఇల్లీగల్ డాక్యుమెంట్స్ పెట్టి బ్యాంక్ నుండి 30 కోట్ల రూ.లు డ్రా చేసి, బేగంపేటలో ఒక ప్రాపర్టీ కొన్న విషయం మీ దృష్టికి వచ్చిందా? ఈ విషయం గురించి నేను మంత్రిగారికి సుమారు సంవత్సరం కిందట ఒక లెటర్ వ్రాస్తే , ఇంతవరకు వారి నుండి నాకు సమాధానం రాలేదు. ఈ విధంగా పరిస్థితులు ఉత్పన్నం అవుతున్న, సందర్భంలో తమ పిల్లల భవిష్యత్ కోసం ఒక దృఢ సంకల్పంతో ఇటువంటి బ్యాంకుల్లో డిపాజిట్లు చేసుకున్న పేద వర్గాల డబ్బును ఈ విధంగా బ్యాంక్ డైరక్టర్లు దుర్వినియోగం చేస్తూ ఉంటే, ప్రభుత్వం దాని మీద ఏమి చర్యలు తీసుకొంటున్నది?

డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్): అధ్యక్షా, చార్మినార్ బ్యాంక్ మూతపడి రేపటితో సంవత్సరం కావస్తుంది. వేలాది మంది ఈనాడు వాళ్ల యొక్క డిపాజిట్లను కోల్పోయి, ఆర్థికంగా దెబ్బతిని, ఆత్మహత్యలు కూడ చేసుకున్న సంఘటనలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయని భావిస్తున్నాను. సహకార రంగంలోని అర్బన్ బ్యాంకుల పనితీరు అధ్యయనం చేయడానికి గాను కె.ఎస్.ఆర్. మూర్తితో కూడిన నల్గురు సభ్యుల కమిటీని నియమిస్తూ ప్రభుత్వం జి.ఓ.ఆర్.టి. నంబరు 1269 జారీ చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. చట్టంలో మార్పులు తీసుకొని రావడం కాని లేదా చట్టాన్ని మొత్తం అధ్యయనం చేయడానికి కాని ఈ కమిటీని వేయడం జరిగిందని చెప్పారు. ఆ కమిటీ యొక్క నివేదిక ప్రభుత్వానికి అందిందా? అందినట్లయితే ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొన్నది ? అదే విధంగా ఆస్థులు జప్తు చేయబడిన సభ్యుల వివరాలను కూడ మంత్రిగారు సభ దృష్టికి తీసుకొని వస్తారా?

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను తమరి ద్వారా మంత్రిగారిని కోరేదేమిటంటే, అర్బన్ బ్యాంకుల నిర్వహణ, డిపాజిట్లు, ఋణాల పంపిణీకి సంబంధించి ఎటువంటి ఇర్రెగ్యులారిటీస్ జరగకుండా ఉండటం కోసం నరసింహామూర్తి కమిటి అనేక సిఫారసులు చేసింది. అర్బన్ బ్యాంకులు దివాళా తీయకుండా తీసుకోవలసిన చర్యల గురించి ఆ నివేదికలో సిఫారసులు చేయడం జరిగింది. వాటిని ఎప్పుడైనా మీ వైపు నుండి పరిశీలించారా? పరిశీలించినట్లయితే వాటిని అమలు చేయడానికి ఏ మేరకు ప్రయత్నాలు చేశారు? చేసినా కూడా ఇటువంటివి జరుగుతున్నాయా? ఈ రోజున టి.వి.లో చూస్తుంటే చార్మినార్ బ్యాంక్‌లో పెట్టి, డిపాజిట్లు కోల్పోయిన వారు ఆత్మహత్యలు చేసుకొంటున్నట్లుగా మనం చూస్తున్నాం . ఇది ఎంతో ఆందోళన కల్గించే విషయం . కాబట్టి నరసింహామూర్తి కమిటీ నివేదికను చూసి, చర్యలు తీసుకొనే ఎక్సర్‌సైజ్ ఏమైనా చేస్తున్నారా?

శ్రీ చిక్కాల రామచంద్రరావు : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు రాజశేఖర్‌రెడ్డిగారు, హరిబాబుగారు, సజ్జాద్‌గారు, నాగేందర్‌గారు చార్మినార్ బ్యాంక్ గురించి అనేక విషయాలు చెప్పారు. చార్మినార్ బ్యాంక్ ఎంక్వయిరీలో కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. బ్యాంక్ యొక్క ఫైనాన్షియల్ పొజిషన్‌ను చూసినట్లయితే, మొత్తం 1 లక్షా 20 వేల మంది డిపాజిటర్స్ ఉన్నారు. లక్ష రూపాయాల లోపు డిపాజిట్ చేసుకున్న వాల్యూ రూ. 140 కోట్లు, అదే విధంగా 3068 మంది లక్ష రూపాయాల పైన డిపాజిట్ చేసిన వారు ఉన్నారు. దాని వాల్యూ మొత్తం రూ. 150 కోట్లు . లక్ష రూపాయాల లోపు డిపాజిట్ చేసుకొన్న వారికి ఆర్‌బిఐ వెంటనే డిపాజిటర్స్ క్రెడిట్ గ్యారంటీ ఇన్స్యూరెన్స్ స్కీమ్ క్రింద డబ్బు చెల్లించే అవకాశం ఉంది. అంతేకాకుండా డిపాజిటర్స్ అందరినీ రక్షించడం కోసం ఒక రివైవల్ ప్యాకేజ్ తయారుచేసి ఆర్‌బిఐ కి పంపించడం జరిగింది. దాని వల్ల కూడ విచారణలో కొంత ఆలస్యం జరిగింది. అంతేకాకుండా పూర్తి సమాచారం మాకు రావలసి ఉన్నందున ఒక స్పెషల్ ఆడిట్ కూడ వేయడం జరిగింది. దాని వల్ల కూడ కొంత ఆలస్యం జరిగింది. అంతేకాకుండా మల్టీ స్టేట్ కోఆపరేటివ్ యాక్ట్‌ను స్టేట్ కోఆపరేటివ్ యాక్ట్ క్రింద మార్చాలని అనుకోవడం వల్ల కూడ చట్టంలో మార్పులు తీసుకొని వచ్చేందుకు కూడ కొంత ఆలస్యం జరిగింది. అదే విధంగా మన గవర్నమెంట్, ఆర్‌బిఐ తర్జనభర్జనలు పడింది. డిపాజిట్లల్లోని 80 శాతాన్ని గవర్నమెంట్ సెక్యూరిటీ క్రింద జమ చేయాలని ఆంక్షలు పెట్టడం జరిగింది. దాని గురించి ముఖ్యమంత్రిగారు ఆర్‌బిఐ గవర్నర్‌తో మాట్లాడటం జరిగింది. మొన్ననే ఆర్‌బిఐ అధికారులు వచ్చి అన్ని విషయాలు చర్చించి వెళ్లారు. 40 శాతం వరకు డిపాజిట్లను గవర్నమెంట్ సెక్యూరిటీ కింద పెట్టాలని, మూడు, అయిదు సంవత్సరాల కాలపరిమితితో లక్ష రూపాయల పైన డిపాజిట్ చేసుకొన్న వారికి 50 శాతం వరకు తిరిగి చెల్లించాలని, అదే విధంగా లక్ష రూపాయాల లోపు డిపాజిట్లు కల్గిన వారికి 50 శాతం వరకు తిరిగి చెల్లించాలని చెప్పి ఒక రివైవల్ ప్యాకేజ్ తయారుచేసి రిజర్వు బ్యాంకు పంపడం జరిగింది. 1998 సంవత్సరానికి ముందే ఈ విషయంపై విచారణ జరిగిందని రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పారు. అది మా దృష్టికి వచ్చింది. దాని మీద సమగ్ర విచారణ జరిపి అన్ని విషయాలు పరిశీలిస్తాం . ఆల్‌రెడీ ఒక ఎంక్వయిరీ ఆఫీసర్‌ను వేయడం జరిగింది. అంతేకాకుండా వాసవి బ్యాంకు గురించి కూడ నాగేందర్‌గారు చెప్పారు. దాని మీద 51 ఎంక్వయిరీ జరుగుతున్నది. ఎంక్వయిరీ రిపోర్టు వచ్చిన తరువాత తగిన యాక్షన్ తీసుకొంటాం .

శ్రీ చిక్కాల రామచంద్రరావు : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు రాజశేఖర్‌రెడ్డిగారు, హరిబాబుగారు, సజ్జాద్‌గారు, నాగేందర్‌గారు చార్మినార్ బ్యాంక్ గురించి అనేక విషయాలు చెప్పారు. చార్మినార్ బ్యాంక్ ఎంక్వయిరీలో కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. బ్యాంక్ యొక్క ఫైనాన్షియల్ పొజిషన్‌ను చూసినట్లయితే, మొత్తం 1 లక్షా 20 వేల మంది డిపాజిటర్స్ ఉన్నారు. లక్ష రూపాయాల లోపు డిపాజిట్ చేసుకున్న వాల్యూ రూ. 140 కోట్లు, అదే విధంగా 3068 మంది లక్ష రూపాయాల పైన డిపాజిట్ చేసిన వారు ఉన్నారు. దాని వాల్యూ మొత్తం రూ. 150 కోట్లు . లక్ష రూపాయాల లోపు డిపాజిట్ చేసుకొన్న వారికి ఆర్‌బిఐ వెంటనే డిపాజిటర్స్ క్రెడిట్ గ్యారంటీ ఇన్స్యూరెన్స్ స్కీమ్ క్రింద డబ్బు చెల్లించే అవకాశం ఉంది. అంతేకాకుండా డిపాజిటర్స్ అందరినీ రక్షించడం కోసం ఒక రివైవల్ ప్యాకేజ్ తయారుచేసి ఆర్‌బిఐ కి పంపించడం జరిగింది. దాని వల్ల కూడ విచారణలో కొంత ఆలస్యం జరిగింది. అంతేకాకుండా పూర్తి సమాచారం మాకు రావలసి ఉన్నందున ఒక స్పెషల్ ఆడిట్ కూడ వేయడం జరిగింది. దాని వల్ల కూడ కొంత ఆలస్యం జరిగింది. అంతేకాకుండా మల్టీ స్టేట్ కోఆపరేటివ్ యాక్ట్‌ను స్టేట్ కోఆపరేటివ్ యాక్ట్ క్రింద మార్చాలని అనుకోవడం వల్ల కూడ చట్టంలో మార్పులు తీసుకొని వచ్చేందుకు కూడ కొంత ఆలస్యం జరిగింది. అదే విధంగా మన గవర్నమెంట్, ఆర్‌బిఐ తర్జనభర్జనలు పడింది. డిపాజిట్లల్లోని 80 శాతాన్ని గవర్నమెంట్ సెక్యూరిటీ క్రింద జమ చేయాలని ఆంక్షలు పెట్టడం జరిగింది. దాని గురించి ముఖ్యమంత్రిగారు ఆర్‌బిఐ గవర్నర్‌తో మాట్లాడటం జరిగింది. మొన్ననే ఆర్‌బిఐ అధికారులు వచ్చి అన్ని విషయాలు చర్చించి వెళ్లారు. 40 శాతం వరకు డిపాజిట్లను గవర్నమెంట్ సెక్యూరిటీ కింద పెట్టాలని, మూడు, అయిదు సంవత్సరాల కాలపరిమితితో లక్ష రూపాయల పైన డిపాజిట్ చేసుకొన్న వారికి 50 శాతం వరకు తిరిగి చెల్లించాలని, అదే విధంగా లక్ష రూపాయాల లోపు డిపాజిట్లు కల్గిన వారికి 50 శాతం వరకు తిరిగి చెల్లించాలని చెప్పి ఒక రివైవల్ ప్యాకేజ్ తయారుచేసి రిజర్వు బ్యాంకు పంపడం జరిగింది. 1998 సంవత్సరానికి ముందే ఈ విషయంపై విచారణ జరిగిందని రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పారు. అది మా దృష్టికి వచ్చింది. దాని మీద సమగ్ర విచారణ జరిపి అన్ని విషయాలు పరిశీలిస్తాం .

ఆల్‌రెడీ ఒక ఎంక్వయిరీ ఆఫీసర్‌ను వేయడం జరిగింది. అంతేకాకుండా వాసవి బ్యాంకు గురించి కూడ నాగేందర్‌గారు చెప్పారు. దాని మీద 51 ఎంక్వయిరీ జరుగుతున్నది. ఎంక్వయిరీ రిపోర్టు వచ్చిన తరువాత తగిన యాక్షన్ తీసుకొంటాం .

(అంతరాయం )

వాసవి బ్యాంకు విషయమై ఎంక్వయిరీ ఆర్డర్ వేసి ఒక నెల అయింది. నరసింహమూర్తి కమిటీ ఇచ్చిన నివేదికను అధ్యయనం చేయడానికి ఒక మానిటరింగ్ కమిటీ వేశాం . కె.ఎస్.ఆర్. మూర్తి రిపోర్టు అనుసరించి డ్రాఫ్ట్ బిల్లు తయారుచేస్తున్నాం . కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల నిర్వహణ గురించి ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకొని రావాలనే ఆలోచనలో ఉన్నామని కూడ తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. హరిబాబుగారు డ్యూయల్ కంట్రోల్ గురించి చెప్పారు. అది చాల ముఖ్యమైన విషయం . అర్బన్ బ్యాంకుల నిర్వహణపై అటు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇటు రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్స్ పెత్తనం అంటే రెండు రకాల పెత్తనం కొనసాగడం వల్ల కూడ ఇబ్బందులు వస్తున్నాయి. ఆర్‌బిఐ వాళ్లు అకౌంట్స్ చూస్తే, రిజిస్ట్రార్ వారు ఎంక్వయిరీ రిపోర్టులు చూస్తారు. ఈ విధానం గురించి నేషనల్ పాలసీ కింద కూడ చర్చించి, డ్యూయల్ కంట్రోల్ లేకుండా చేయమని కేంద్రాన్ని కోరడం జరిగింది.
ఉ.9.10

డా.వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా '' చార్మినార్ మునక, సర్కారు కానుక '' అనే విషయాన్ని మంత్రిగారు ఒప్పుకుంటున్నారా? అంటే మూడు సంవత్సరాల క్రితమే మంత్రిగారు ప్రత్యేకంగా ఉత్తర్వులు ఇచ్చి జరుగుతున్న ఎంక్వయిరీని క్యాన్సిల్ చేయడం వల్లనే దీనికి సంబంధించి లోతుపాతుల్లోకి పోవడానికి అవకాశం రాలేదు. దాని వల్ల ఇంకా ఎక్కువ ఇర్రెగుల్యారిటీస్ జరిగాయి. దాని వల్ల వందల కోట్ల రూపాయాల డిపాజిట్లు ఈనాడు కోల్పోవడానికి కారణం అయింది. ఈవేళ మంత్రిగారు దీనికి సంబంధించి ఎంక్వయిరీ జరుగుతున్నదని చెప్పారు. అంటే ఈ రోజున ''ఆంధ్ర జ్యోతి ''లో వచ్చింది దాదాపు కరక్టే అని మంత్రిగారు ఒప్పుకున్నారు. అయితే మంత్రిగారు ఏమి చర్య తీసుకొంటారు? ఒకవేళ అప్పటి మంత్రికి అధికారులు ఏదైన రికమెండ్ చేసి ఉంటే,ఆ అధికారుల మీద తీసుకున్న చర్య ఏమిటో మంత్రిగారు స్పెసిఫిక్‌గా చెప్పాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట): అధ్యక్షా, వాసవి కోఆపరేటివ్ బ్యాంకుకు సంబంధించి ఆ బ్యాంక్ ఛైర్మన్‌ను రూమ్‌లో బంధించి, తిట్టి, కొట్టి బలవంతంగా రిజైన్ చేయించిన విషయం మీ దృష్టికి వచ్చిందా? దాని మీద ఏమి యాక్షన్ తీసుకున్నారు? ఛైర్మన్ ఎందుకు రిజైన్ చేయవలసి వచ్చింది ? ఈ విషయమై ఎంక్వయిరీకి ఆర్డర్ వేశారా, లేకపోతే ఇప్పటికైనా ఎంక్వయిరీ వేయడానికి సిద్ధంగా ఉన్నారా?

SRI ASADUDDIN OWAISI(Charminar): Madam Speaker, I would like to know from the Hon'ble Minister that how many properties were attached by the CID so far? It is stated that an amount of Rs.42.78 crores was collected. We would like to know as to the amount still to be recovered from the so called borrowers. From the last three months, it has been stated by the Government that the bank is going to revive. We would like to know as to whether the RBI has submitted its report and also as to whether the Government is going to revive the bank. It is a well known fact that for the revival of the bank, the Government has to give more than Rs.100 crores. We would like to know the stand of the Government in this regard. Madam Speaker, so many branches are working. Why does not the Government close down those branches?

శ్రీ చిక్కాల రామచంద్రరావు : అధ్యక్షా, ఎంక్వయిరీ వేశామని నేను చెప్పలేదు. మీరు చెప్పిన దానిని చెప్పాను. టోటల్ బ్యాంక్స్ గురించి ఒక జనరల్ ఎంక్వయిరీ రిపోర్టు ఉంది. దానిని పరిశీలించి అన్ని చర్యలు తీసుకొంటాము. 1998 కు ముందు మంత్రిగారు ఎండార్స్ చేశారని వారు చెప్పారు. వాటిన్నింటిని వెరిఫై చేసి పరిశీలిస్తాను. ఒవైసీగారు, ఇంద్రసేనారెడ్డిగారు

చెప్పారు. బ్యాంకు ఆస్థుల విషయానికి వస్తే, 1741 ఆర్బిట్రేషన్ కేసులున్నాయి. వీటి వాల్యూ రూ. 293 కోట్లు . అందులో అవార్డు అయిన కేసులు 1309, వీటి వాల్యూ రూ. 65 కోట్లు. ఇ.పి. క్రింద 881 కేసులు ఉన్నాయి. వీటి వాల్యూ 51 కోట్ల రూ.లు . ఇప్పటి వరకు దాదాపు రూ. 40.78 కోట్లు వసూలు అయింది. ఓవైసీగారు చెప్పినట్లుగా, ఒక 64 కోట్ల రూపాయలకు కొల్లేటరల్ సెక్యురిటీ లేని మాట వాస్తవమే. ఓవర్ వాల్యూయేషన్ చేసిన వారిని, ఆడిటర్స్‌ను సస్పెండ్ చేయడమయింది. ఎం .డి.ని డిస్మిస్ చేయడం అయింది. వారి మీద క్రిమినల్ చర్యలు తీసుకొంటున్నాం .

శ్రీ డి. నాగేందర్ : నేను చాల స్పెసిఫిక్‌గా మంత్రిగారికి చెప్పాను. ఈ రోజున చార్మినార్ బ్యాంక్ వంటి కోఆపరేటివ్ బ్యాంకుల్లో డబ్బును డిపాజిట్ చేసుకొన్న అనేక మంది పేద ప్రజలు ఈ రోజున వీధిన పడ్డారు. అదే విధంగా వాసవి కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్, డైరక్టర్లు ఫేక్ డాక్యుమెంట్లు పెట్టి 30 కోట్ల రూపాయాలు డ్రా చేసుకొన్నారని చెప్పాను. Whether the Government is aware of the fact that fake documents have been submitted and an amount of Rs.40 crores was taken as a loan. దీని గురించి మంత్రిగారు స్పెసిఫిక్‌గా చెప్పాలి. నేను చెప్పింది కరెక్టు కాకపోతే నేను నా ఎం .ఎల్.ఏ పదవికి రాజీనామ చేయడానికి కూడ సిద్ధంగా ఉన్నాను. మీకు తెలియకపోతే తెలియదని చెప్పండి కాని సభను తప్పు దోవ పట్టించవద్దని మనవి.

డా. కె. లక్ష్మణ్ : అధ్యక్షా, చార్మినార్, భోలక్‌పూర్ బ్రాంచిలో డిపాజిట్ చేసుకున్న డిపాజిటర్లు కొంత మంది తమకు తిరిగి డబ్బు చెల్లించమని సంవత్సరం కిందట రిప్రజెంటేషన్ పెట్టుకుంటే, దానికి ఇంతవరకు రిప్లయ్ రాలేదు, డబ్బులు చెల్లించలేదు. దాని మీద మంత్రిగారు ఏమైన చర్య తీసుకొంటారా? అదే విధంగా చార్మినార్ బ్యాంక్‌ను రివైవ్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా లేదా కూడ మంత్రిగారు స్పెసిఫిక్‌గా చెప్పాలి.

శ్రీ చిక్కాల రామచంద్రరావు : నాగేందర్‌గారు చెప్పిన వాసవి బ్యాంక్ విషయమ్పై 51 ఎంక్వయిరీ వేశాం . రిపోర్టు వచ్చాక సకల చర్యలు తీసుకొంటాం . లక్ష్మణ్‌గారు అడిగారు రివైవల్ గురించి. ఆల్‌రెడీ రివైవల్ ప్యాకేజ్‌ను ఆర్‌బిఐ కు మొన్న 19వ తేదీన పంపించాం . డిపాజిట్‌దార్లందరికీ న్యాయం జరిగేలా సకల చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

SRI ASADUDDIN OWAISI: More than a year has passed. The Government is not at all thinking about the revival of this Bank in spite of numerous representations. We are receiving thousands of representations day in and day out. We would like to know the stand of the Government in this regard. They are sleeping over the matter for more than one year. Some people got only Rs.1,000/-. How do they survive? Because the Government has no real intention to revive this Bank we are registering our protest.

డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి : అమ్మా, చార్మినార్ బ్యాంక్‌కు సంబంధించి 1998 వ సంవత్సరంలోనే ఇర్రెగ్యులారిటీస్ విషయం గవర్నమెంట్ దృష్టికి వచ్చినప్పటికీ, గవర్నమెంట్ సరైన చర్యలు తీసుకోకపోవడం వల్లనే దాదాపు 300 కోట్ల రూపాయాల డిపాజిట్లు అన్యాయంగా దోపిడీకి గురైన విషయాన్ని అన్యాపదేశంగా అయినా మంత్రిగారు ఒప్పుకున్నారు. కాబట్టి ఈ ఇర్రెగ్యులారిటీస్ పట్ల ప్రభుత్వం యొక్క నెగ్లిజన్స్‌కు నిరస నగా మేము ప్రొటెస్టు చేస్తున్నాం .

అదే విధంగా వాసవి బ్యాంకుకు సంబంధించి 30 కోట్ల రూపాయలు ఎంబెజల్‌మెంట్ జరిగింది. ఛైర్మన్‌ను బలవంతంగా రాజీనామ చేయించే కార్యక్రమం జరిగింది. నాగేందర్‌గారు దానిని చాల క్లియర్‌గా సభ దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ విషయమ్పై,

నాగేందర్‌గారు రాజీనామ చేస్తానని చెప్పి సభ ముందు చెప్పినా కూడ ప్రభుత్వం ఏ కొంచెం కూడ ప్రాపర్‌గా స్పందించకుండా మేము ఏదో 51 ఎంక్వయిరీ వేశామని చెప్పి తప్పించుకొనే ప్రయత్నానికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ ప్రొటెస్టు చేస్తున్నది.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, బ్యాంకుల నిర్వహణలో డ్యూయల్ కంట్రోలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం అనుసరించే కొన్ని తప్పుడు విధానాల వల్ల కృషి బ్యాంక్, చార్మినార్ బ్యాంక్, వాసవి బ్యాంక్, ఇంకా ఎన్నో బ్యాంకులు రేపు ఇదే దారిలో నడవబోతున్నాయి. ప్రభుత్వం అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానాలకు నిరసనగా మేము ప్రొటెస్టు చేస్తున్నాం .

ఉ. 9.20

## ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీల భర్తీ

ప్రశ్న నెం .53( 5905 ఎల్)

శ్రీ అసదుద్దీన్ ఒవైసి, శ్రీ సయ్యద్ సజ్జాద్ (కార్వాన్) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలలో ఖాళీగా వున్న సుమారు 1,550 టీచర్ పదవులను భర్తీ చేయవలసివున్న విషయం వాస్తవమేనా?

ఆ) డైట్ కళాశాలల సంఖ్య తక్కువగా వుండడం వల్ల శిక్షణ పొందిన అభ్యర్థులు లేకపోవడం చేత పదవులు భర్తీ కాకుండా వుండిపోయిన విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి( శ్రీ ఎం. వెంకటేశ్వరరావు) :**

అ) 2002, డియస్‌సిలో ఉర్దూ మీడియంకు చెందిన వివిధ కేటగిరీలలో టీచర్ ఖాళీలను ప్రకటించడమయింది. సదరు ఖాళీలను భర్తీ చేసే ప్రక్రియ కొనసాగుతున్నది.

ఆ,ఇ) 9 డైట్‌లలో ఉర్దూ మీడియంలో ఒక్కొక్క డైట్‌లో 40 మందిని తీసుకునే సామర్థ్యంతో సమాంతర సెక్షన్లు వున్నాయి. మరొక 4 డైట్‌లలో యన్‌సిటిఇ ఆదేశాల ప్రకారం ఒక్కొక్క డైట్‌లో 40 మందిని చేర్చుకునే సామర్థ్యంతో ఉర్దూ మీడియం సమాంతర సెక్షన్లను 2003–04లో ప్రారంభించడమవుతుంది. ఆవిధంగా 2003–04 విద్యాసంవత్సరం నుండి ఉర్దూ మీడియంలో 520 సీట్లు వుంటాయి. అందుచేత ఉర్దూ మీడియంలో శిక్షణ పొందిన అభ్యర్థుల కొరత వున్నదనే ప్రశ్నకు తావులేదు.

SRI ASADUDDIN OWAISI: In many districts, recruitment under DIET has been stopped for various reasons. Stay has been granted by the High Court of A.P. in regard to Hyderabad district. 19 SGT posts are still to be filled up. We would like to know as to the steps taken by the Government to fill up all these posts especially in Nalgonda and Hyderabad districts. But as far as Nalgonda is concerned, there is no stay granted. We would like to know as to what is stopping the concerned D.E.O. from filling the SGT posts in Nalgonda. Also whether it is right that the concerned D.E.Os. of various districts are not notifying the actual number of vacancies at the district level. It has been brought to the notice of the Hon'ble Minister many a time. Number of representations have been given. We would request them to at least notify actual number of vacancies in the coming DSC.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు తెలియజేసినట్లుగా 1550 టీచర్ పోస్ట్‌లు కాకుండా 1650 పోస్టులను నోటిఫై చేయడం జరిగింది. దానితో రిజర్వేషన్‌ను డిరిజర్వేషన్ చేయకముందు 460 టీచర్ పోస్టులను భర్తీ చేయడం జరిగింది. డిరిజర్వేషన్ చేసిన తరువాత మరొక 470 పోస్టులను చేయడం జరిగింది. వారు హైదరాబాదు విషయం చెప్పారు. అదేవిధంగా నల్గొండ విషయం కూడా చెప్పారు. నల్గొండలో 29 పోస్టులను నోటిఫై చేయగా ఒసిలు లేని కారణంగా అక్కడ డిరిజర్వేషన్ చేసినప్పటికీ క్యాండిడేట్స్ ఎవైలబుల్‌గా లేరు. అందువల్ల నల్గొండలో చేయలేకపోయినాము. వారు అన్ని జిల్లాలలో వున్న వేకెన్సీలను లెక్కలోకి తీసుకోలేదని చెబుతున్నారు. శాంక్షన్ పోస్టులు ఏవయితే వున్నాయో, వాటన్నింటిని నోటిఫై చేయడం జరిగింది. వాటి రిక్రూట్‌మెంట్ కొరకు పూర్తి స్థాయిలో ప్రాసెస్ జరుగుతోంది. ఏదిఏమయినప్పటికీ మేజర్‌గా హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో లోకల్ క్యాండిడేట్స్ ఎవైలబుల్‌గా లేక మేజర్ సంఖ్య కనబడుతోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో లోకల్ నాన్ లోకల్ యిస్యూ, రిజర్వేషన్ యిస్యూ వున్న విషయం గౌరవసభ్యులకు తెలుసు. వీటన్నింటిని పరిరక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. కొన్ని టెక్నికల్ యిబ్బందులు వున్నాయి. వేకెన్సీలు మిగిలిపోయి, అన్‌నోటీఫ్డ్‌గా ఎక్కడా లేవు. అటువంటివి ఏవయినా వుంటే సభ్యులు సూచన చేసినా ఫరవాలేదు. మేము కూడా డిపార్ట్‌మెంట్ నుండి తెప్పించుకొని పరిశీలన చేయడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: I am just giving you the figures. Let the Hon'ble Minister tell us as to whether he agrees with it or not. In the year 1996, how many posts are filled up and how many are vacant. In the year 1997-1998, 2000-2001, 2001-2002 how many vacancies are there how many posts are carried over from all these years. Madam Speaker, through G.O.Ms.No.400 dated 5-12-1997, the Government has created 10,647 Head Master posts under Operation Black Board, throughout Andhra Pradesh. We would like to know as to how many posts are allotted to Urdu medium schools in every district. And also the reasons as to why not even a single post is allotted to Nalgonda district. We would like to know the reasons as to why urdu medium schools are neglected in the allotment of these new posts. I request the Hon'ble Minister to answer on these points. Moreover in the year 2001-2002, 72 primary schools were upgraded as upper primary schools. Normally, when schools are upgraded, posts should be created. We would like to know the reasons as to why posts have not been created and also as the reasons as to why the posts are not filled up so far.

SRI YOUNIS SULTAN(Khammam): The Hon'ble Minister has mentioned about 1654 posts in the State. Madam Speaker, in most of the districts, the DEOs have given wrong figures and I have brought the same to the notice of the Government many a time. For instance, in my district, there are 15 vacancies and the DEO has notified only 7. For so many other reasons, the DEO was dismissed by the Collector. We would like to know as to how the Government comes forward and recties the mistakes. Madam Speaker, not only in my district but in most of the districts, minimum staff pattern is also not being followed in my district. We would like to know about the steps to be taken by the Government in this regard.

డా. డి. శివరాం(కందుకూర్) : మేడమ్ స్పీకర్, నా నియోజకవర్గంలో మైనారిటీ ముస్లింలు ఎక్కువగా వున్న గ్రామాలు నాలుగైదు వున్నాయి కందుకూరు కూడా కలుపుకొని. అక్కడ ఉర్దూ టీచర్ పోస్ట్స్ శాంక్షన్ అయినాయి. డియస్‌సిలో ఎలిజిబుల్ క్యాండిడేట్స్ సెలెక్ట్ కానందున వేకెన్సీస్ వున్నాయి. విద్యావాలంటీర్స్‌గా వారిని నియమించడానికే ఐదారు నెలలు ఆలశ్యం అవుతోంది. ప్రతి సంవత్సరం పరిస్థితి యిదేవిధంగా వుంది. నాలుగు గ్రామాల్లో యిదే పరిస్థితి వుంది. అంతే కాకుండా ఒక ఉర్దూ మీడియం స్కూల్ కూడా వుంది. అక్కడ ఉర్దూ టీచర్ లేనందున విద్యార్థులకు సమస్య అవుతోంది. వీలైనంత త్వరగా ఆ పోస్టులను ఫిలప్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. నల్గొండ జిల్లాకు సంబంధించి పరీక్షలో 18 మందికి ఓపెన్ కేటగిరిలో మార్క్స్ వచ్చినా, బిసి(బి)లకే యివ్వాలని, మరలా డియస్‌సి పెట్టి టెస్ట్ కండక్ట్ చేస్తే తప్ప ఫిలప్ చేయలేమని అధికారులు అంటున్నారు. బిసి(బి)కి ఒకటి కన్వర్ట్ చేసి యిచ్చారు. ఉర్దూ మీడియం పాఠశాలలకు సంబంధించి , ఉర్దూ పోస్ట్‌లు యివ్వవలసిందిగా అధికారులను స్వయంగా కలిసి రిప్రజెంటేషన్ యిచ్చాను. స్కూల్ మొత్తం మూతపడే పరిస్థితి వుంది. అక్కడ డిఇవో గారికి పూర్తి స్వరాజ్యం యిచ్చారు. ఆయన మంత్రిగారు చెప్పినా, కమిషనర్ చెప్పినా పట్టించుకోలేదు. ''చేస్తున్నాము'' అని మంత్రిగారు అనడం ఎంతవరకు కరెక్ట్? నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. నేను పూర్తి వివరాలతో రిప్రజెంటేషన్ యిచ్చాను. ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారు?

శ్రీమతి యన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, ఎలిమెంటరీ స్థాయిలో ఉర్దూ నేర్చుకోవాలనుకునే వారికి ఉర్దూ టీచర్స్ కావాలనే అవసరాన్ని గుర్తించి ప్రభుత్వం ఎంతకాలంలో తర్ఫీదు కలిగిన ఉపాధ్యాయులను అందజేస్తుంది? ఎంతమంది విద్యార్థులు వుండాలనేది ఏదయినా నిబంధన వుందా? అక్కడ ఉర్దూ భాష మాత్రమే నేర్పుతారా, లేక ఇతర సబ్జెక్ట్స్ కూడా ఉర్దూలో నేర్పుతారా? అంతే కాకుండా ఉర్దూ స్కూల్స్‌కు గ్రాంట్ యిన్ ఎయిడ్ యివ్వడం లేదు. ఎప్పటిలోపల మంజూరు చేస్తారు?

ఉ.9.30

శ్రీమతి ఎ . శారదాంబ(కళ్యాణదుర్గ్): అధ్యక్షా, మా నియోజకవర్గంలో మైనారిటీస్ ఎక్కువ మంది వున్నారు. వారికొరకు యింతవరకు ప్రాథమిక పాఠశాల మాత్రమే రన్ అవుతోంది. దాన్ని అప్పర్ ప్రైమరీ స్కూల్‌గా మార్చవలసిందిగా వారు అడుగుతున్నారు. కళ్యాణదుర్గం లోని ప్రాథమిక పాఠశాలను అప్పర్ ప్రైమరీ పాఠశాలగా చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు ఒవైసి గారు చెప్పినట్లు ప్రతి రిక్రూట్‌మెంట్ యియర్‌లో వేకెన్సీస్ నోటిఫై చేయడం జరుగుతుంది. శాంక్షన్డ్ వేకెన్సీలను నోటిఫై చేయడం జరుగుతుంది. క్యాండిడేట్స్ ఎవైలబుల్‌గా వుంటే వేకెన్సీస్ ఫిలప్ చేయడం జరుగుతుంది. వారు చెప్పినట్లుగా 1994 నుండి కూడా రిక్రూట్ చేస్తూ వున్నాము. అప్పుడు 65 మందిని ,1996లో 368 మందిని, 1997లో 1189 మందిని , 1998లో 129 మందిని ,2000 సంవత్సరంలో 962 మందిని ,2001లో 1394 మంది ఉర్దూ టీచర్స్‌ను నింపడం జరిగింది. ఇందాకే చెప్పినట్లుగా 650 మందిని కాకుండా 930 మందిని రిక్రూట్ చేయడం జరిగింది. నల్గొండ విషయంలో పెద్దలు నర్సింహయ్య గారు చెప్పినట్లుగా అక్కడ వేకెన్సీస్ ఒసిలో నోటిఫై చేయలేదు కాబట్టి అక్కడ అప్లికేషన్స్ రాలేదు. అట్లాగే మిగతా చోట్ల అన్‌ట్రెయిన్డ్ కొంతమంది వచ్చి , తాము బిసిలమని, తమకే యివ్వాలని, కన్వర్ట్ చేయకూడదని కోర్టుకు వెళ్లిన సందర్భంలో ట్రిబ్యునల్ డైరెక్షన్ ప్రకారం ఏమీ చేయలేక, యివ్వలేకపోతున్నాము. ఎక్కడ అవకాశం వున్నా ఎవైలబిలిటీ బట్టి రిక్రూట్ చేయడం జరిగింది. మూడు నాలుగు జిల్లాలలో, మిగతా చోట్ల , ట్రిబ్యునల్‌కు, కోర్టుకు వెళ్లిన చోట్ల ఆపడం జరిగింది. గతంలో 311 మాత్రమే ఉర్దూ పాఠశాలలు వుండేవి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వివిధ స్కీమ్స్ ద్వారా , రోష్నీ ద్వారా 919 పాఠశాలలను ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా 472 ఉర్దూ మీడియం స్కూల్స్‌ను కూడా రన్ చేయడం జరుగుతోంది. దాదాపు 8500 మంది టీచర్స్ వున్నారు. మిగతావారిని రిక్రూట్ చేస్తున్నాము. ఈరోజు 1:41 రేషియో ఉర్దూ మీడియంలో పాటిస్తున్నాము. ఆ రేషియోలో ఉర్దూ మీడియంలో వేకెన్సీస్ వున్న విషయం తెలియజేస్తున్నాను. ఉర్దూ మీడియం స్కూల్స్ కావాలని అక్కడక్కడ అడుగుతున్న సందర్భంలో ,వేరే ప్రోగ్రామ్స్ క్రింద తీసుకొని

డిస్ట్రిక్ట్స్‌లో చేస్తున్నాము. డైట్స్‌లో నాలుగు పార్లల్‌గా ఓపెన్ చేశాము. 40 స్ట్రెంగ్త్ వుంటే చాలదు. 13 కాలేజెస్ కాకుండా మరొక 10 పెంచండంటే డిపార్ట్‌మెంట్‌కు వ్రాశాము. 650కి స్ట్రెంగ్త్ పెరిగే అవకాశం వుందని తెలియజేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: (Showing the Document) Madam Speaker, this is a Document which has been given to the Minorities Welfare Committee wherein the Education Department has accepted that in the year 1998 number of vacancies that were unfilled is 210. In the year 2000, 59 S.G.T posts were unfilled. In the year 2001, 795 vacancies were unfilled. We would like to know as to whether the Document is right or what the Hon'ble Minister says is right.

Madam Speaker, through G.O.Ms.No.400 dated 5-12-1997, the Government has created 10,647 posts under Operation Black Board programme throughout Andhra Pradesh. We would like to know as to how many posts are allotted to urdu medium schools in every district. And also the reasons as to why not even a single post is allotted to Nalgonda district. We would like to know the reasons as to why urdu medium schools are neglected in the allotment of these new posts. I request the Hon'ble Minister to answer on these points. We would like to know the reasons as to why this injustice is being done to urdu medium schools.

Another point is that with regard to upgradation of schools. In the upgradation of schools also, 5,482 Telugu medium schools were upgraded. 4,352 primary schools were upgraded to upper primary schools. 1,130 upper primary schools were upgraded to high schools. Whereas only 83 Urdu medium schools were upgraded. We would like to know the reasons as to why this injustice is being done to Urdu medium schools. If they really want to give Urdu language the second language status, the figures should also match. Unfortunately, that is not being done. I would request the Hon'ble Minister to give specific reply on this. Moreover, the DEOs are not at all notifying the actual number of vacancies.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు: గౌరవసభ్యులు చెప్పిన ఫిగర్స్ , నా దగ్గర వున్న ఫిగర్స్ పరిశీలన చేయడం జరుగుతుంది. ఇందాక వారు చెప్పినట్లు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ ఉర్దూ మీడియం పాఠశాలల సంఖ్య పెంచిన విషయం తెలియజేస్తున్నాను. వారు వాటికి సంబంధించిన విషయాలు కొన్ని చెప్పారు. ఎక్కడ అవకాశం వున్నా యిచ్చాము. నోటిఫై చేసిన పోస్టుల విషయం స్పష్టంగా చెప్పాము. ఏరియా యిన్సెంటివ్ ప్రోగ్రామ్ క్రింద యిచ్చిన స్పెషల్ ప్యాకేజ్ రు. 38 కోట్లతో ఒక ప్యాకేజ్ తయారు చేశాము. టెంటెటివ్‌గా కేంద్రం కూడా అప్రూవ్ చేసింది. వారు రు. 3 కోట్లు యిచ్చారు. హైదరాబాదుతోబాటు 6 జిల్లాలు, తొమ్మిది బ్లాకలు వున్నాయి. డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ద్వారా తీసుకురాదలచుకున్నాము. మదరసాలను 70 నుండి 80కి కన్వర్ట్ చేశాము. ఆ ప్రోగ్రామ్ కూడా వుంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మైనారిటీస్ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాము. హైదరాబాదులోను మిగతా చోట్ల ఎక్స్‌టెండ్ చేస్తున్నాము. ఎక్కడ అవకాశం వున్నా అందరినీ తీసుకురావాలనే కార్యక్రమం పెట్టుకున్నాము. వారు చెప్పినట్లు ఒకటి గుర్తించాము. ఉర్దూ మీడియం అనేవరకు 10వ తరగతి వరకు యిబ్బంది అవుతుంది. దాన్ని దృష్టిలో పెట్టుకొని ఉర్దూ నేర్చుకునే వారికి ఒక టీచర్‌ను యిచ్చే విషయం , రూరల్ ఏరియాస్‌లో యివ్వడానికి ఆలోచన చేస్తున్నాము. వారికి ల్యాంగ్వేజ్ నేర్చుకునే అవకాశం, సబ్జెక్ట్ నేర్చుకునే అవకాశం వుంటుందని, ఆ విధంగా ఆలోచిస్తున్నామని గౌరవసభ్యులకు , సభకు తమ ద్వారా తెలియజేస్తున్నాను.

మేడమ్ స్పీకర్: నౌ ఆన్‌వార్డ్స్ సింగిల్ సప్లిమెంటరీస్.

## అన్ అకౌంటెడ్ ఫర్ వాటర్ ప్రాజెక్టులో అవకతవకలు

ప్రశ్న నెం .54( 6243 )

సర్వశ్రీ ఎం . వి. మైసూరారెడ్డి(కమలాపురం), జె.సి. దివాకరరెడ్డి(తాడిపత్రి), కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు), టి. జీవన్‌రెడ్డి, యస్. చంద్రశేఖర్(పాలేర్), పి. రామచంద్రారెడ్డి(పీలేర్), బి. సారయ్య (వరంగల్)– గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) మెట్రో వాటర్ బోర్డ్‌లో అన్ ఎకౌంటెడ్ ఫర్ వాటర్ (యుయఫ్‌డబ్ల్యు) ప్రాజెక్టులో జరిగిన అవకతవకల గురించి నిఘా , అమలు శాఖ ఏదైనా విచారణను నిర్వహించిందా?
ఆ) ఈ విషయంలో నిఘా, అమలు శాఖ ఏదైనా నివేదికను సమర్పించిందా?
ఇ) అయితే ఆ వివరాలేమిటి? ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**మునిసిపల్ పరిపాలన శాఖా మంత్రి( శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి):**

అ) లేదండీ. నిఘా, అమలు శాఖ హెచ్‌యండబ్ల్యు ఎస్ఎస్‌బిలో అన్ ఎకౌంటెడ్ ఫర్ వాటర్ (యుయఫ్‌డబ్ల్యు) ప్రాజెక్టు రికార్డులను మాత్రమే తనిఖీ చేసింది.
ఆ) అవునండీ. మదింపు నివేదికను సమర్పించింది.
ఇ) వాటర్ మీటర్ల సేకరణలో గుర్తించదగిన అతిక్రమణలేవీ జరగనట్లు నిఘా, అమలు శాఖ తనిఖీ తర్వాత గమనించింది. ఐయస్‌వో వాటర్ మీటర్ల సేకరణలో ఏవేని సాంకేతిక లేదా ఆర్థికపరమైన అవకతవకలు జరిగినట్లు ఆ శాఖ గమనించలేదు. చేసిన సిఫారసులను భవిష్యత్తులో చేసే సేకరణలకోసం పరిశీలనలోనికి తీసుకోవడం జరుగుతున్నది.

డా. యం . వి. మైసూరారెడ్డి: మేడమ్ స్పీకర్, నాలుగవ ప్రశ్నకే సింగిల్ సప్లిమెంటరీస్ అంటే ఎలానమ్మా?

మేడమ్ స్పీకర్: పోస్ట్‌పోన్ చేయమంటారా?

డా. యం . వి. మైసూరారెడ్డి: ఎవరి ప్రశ్న వారికి యింపార్టెంట్‌గా వుంటుంది. నాలుగవ ప్రశ్నకే సింగిల్ సప్లిమెంటరీ అంటే ఎలా?

మేడమ్ స్పీకర్: పోస్ట్‌పోన్ చేయమంటారా? ఈ సెషన్‌లోనే మరొక రోజు పోస్ట్ చేస్తాను.

డా.యం . వి. మైసూరారెడ్డి: ఇంతవరకు పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్స్ అదే సెషన్‌లో ఎప్పుడూ రాలేదు. ఇప్పుడే అడుగుతున్నాను. మంత్రిగారి సమాధానం చూస్తే ఈ విషయాలను క్షుణంగా పరిశీలించినట్లు లేదు. అధికారులు కప్పదాటుగా వ్రాసిన సమాధానాన్ని వారు చదివి వినిపించారు. ఆయన ఒప్పుకోకుండానే ఒప్పుకుంటున్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ఎంక్వయిరీ చేయలేదట, తనిఖీ మాత్రం చేసిందట. ఎంక్వయిరీకి, తనిఖీకి తేడా ఏమిటో నాకు అర్థం కావడం లేదు. మంత్రిగారు చెప్పినట్లు మెట్రో వాటర్ బోర్డ్ వారు అన్‌కౌంటెడ్ వాటర్ ప్రాజెక్ట్ పేరుతో లెక్కకు రాకుండా పోయే నీటిని గుర్తించడం కోసం రు. 14 కోట్లతో నీటి మీటర్లను కొనుగోలు చేశారు. ఆ మీటర్స్ కొనుగోలులో అవకతవకలు జరిగాయని , అధికారులు బాధ్యులని వాటర్ బోర్డుకు అదనంగా ఆదాయం ఏమీ రాలేదని, కొన్ని మీటర్లు 8 నెలలుగా రు. 201 చొప్పున వినియోగదార్లకు అంటగట్టారని,ఇవన్నీ సింగిల్ టెండర్ ద్వారా అంగీకరించారని, ఇటువంటి ఆరోపణల మీద విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖకు అప్పగించారు. మీ

సమాధానం ప్రకారం తనిఖీ చేశారనుకోండి. వారు యిచ్చిన సిఫార్స్‌లో ఏమి చెప్పారు? సిఫార్స్ ఏమీ చేయలేదని చెప్పారు. మంత్రిగారిని సిఫార్స్ చేశారా , లేదా అని అడుగుతున్నాను.

ఉ.9.40

నిబంధనలను తుంగలో తొక్కిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, టెస్ట్ రిపోర్ట్‌లో తప్పుడు సమాచారాన్ని అందజేసిన మీటర్స్ సరఫరా సంస్థలపై ఫిర్యాదులు చేయాలని, మెట్రో వాటర్ బోర్డ్ నేరుగా మీటర్లను కొనుగోలు చేస్తున్నటువంటి మీటర్ సరఫరా సంస్థలు సరఫరా చేయడంపై అడ్డుకట్ట వేయాలని, బిగించిన మీటర్లకు కూడా మెయిన్టెనెన్స్ ఛార్జీల చెల్లింపు వ్యవహారంపై సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని, ఇది వాస్తవమైతే అందుకు బాధ్యులైన అధికారుల నుంచి మొత్తం వసూలు చేయాలని, మీటర్ల రేట్లపై తప్పు దోవ పట్టిస్తున్న సంస్థలపై చర్యలు చేపట్టాలని, రికమండేషన్స్ ఇచ్చారు.

మీరు తనిఖీ చేసారని అంటున్నారు. ఆ తనిఖీలో బయటపడ్డ విషయాలకు సంబంధించి రికమండేషన్స్ ఇచ్చారు. అవినీతి, అక్రమాలకు బాధ్యులైన అధికారులపై ఏమి చర్య తీసుకున్నారు. మీకు సమర్పించిన సిఫార్సులపై ఎటువంటి చర్యలు తీసుకున్నారు ? వాటిని సభ ముందుంచండి. ఇది మొత్తం 13, 14 కోట్ల రూపాయలకు సంబంధించిన సమస్య. అంత పెద్ద మొత్తాన్ని మీరు ఖర్చు చేసిన తరువాత, అన్‌అకౌంటెడ్ వాటర్‌పై ఎంత ఆదాయం పెరిగింది బోర్డుకు ? ఈ సిఫార్సులపై మీరు ఏమి చర్య తీసుకున్నారు.

అసలు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ఎందుకుంది ? వారికి శాలరీస్ ఇస్తే సరిపోయిందా ? ప్రశ్న వేసినపుడు క్షుణ్ణంగా పరిశీలించి సమాధానం చెప్పాలి కాని, అధికారులు తమ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కప్పదాటు సమాధానం మీకు ఇస్తే, ఆ సమాధానాన్ని మీరు మా ముందర పెడితే ఎట్లా ?

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, మైసూరా రెడ్డి గారు చెప్పినట్లుగా ఇందులో దాచేది ఏమీ లేదు. నా దగ్గర విజిలెన్స్ రిపోర్ట్ వుంది. ఇందులో ఎటువంటి అవకతవకలు జరగలేదు. నేను రెండు చిన్న విషయాలను చెప్పి, వారికి ఇంకా కావాలంటే ఈ సభ ద్వారా విజిలెన్స్ రిపోర్ట్‌ను పంపిస్తాను.

విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ సెప్టెంబరు 2001లో హైదరాబాదు మెట్రో వాటర్ బోర్డ్ వారు 1999-2000, 2000-01, సంవత్సరాలలో వాటర్ మీటర్స్‌కు సంబంధించిన రికార్డ్స్ పరిశీలించారు. అలాగే తిరిగి జూన్ 2002 లోపల ఆ డిపార్ట్‌మెంట్ వారు మరికొన్ని వివరాలు తెలుసుకున్నారు. ఆగస్టు 2002 లో వారి రిపోర్ట్‌ను ప్రభుత్వానికి సమర్పించారు. అందులో ఈ మీటర్ల కొనుగోళ్లకు సంబంధించి చెప్పుకోదగ్గ ఉల్లంఘన జరగలేదని విజిలెన్స్ వారు పేర్కొనడం జరిగింది. అయితే వారు కొన్ని సూచలను మాత్రం చేసారు.

ఆ సూచనలపై కూడా మెట్రో వాటర్ బోర్డ్ వారు తీసుకున్న చర్యల గురించి ఒకసారి సభ దృష్టికి తీసుకువస్తాను.

భవిష్యత్తులో మీటర్లు కొనుగోలు చేసినపుడు కొనుగోలు చేయు విభాగం మరియు మెయిన్టెనెన్స్ విభాగానికి మధ్య సమన్వయం వుండేటట్లు చేయాలి. దానిపై గైకొన్న చ ర్య ఏమిటంటే, భవిష్యత్తులో మీటర్లు మెయిన్టెనెన్స్ విభాగం వారిచే బిగించబడతాయి. హైడ్రాలిక్ టెస్టింగ్‌కు సంబంధించి ఎస్.ఇ.ఎస్. లిమిటెడ్ వారిచే వివరాలు తెప్పించుకోవాలి. మీటర్ల తనిఖీ బయట వారికి అప్పగించడం చేత డిపార్ట్‌మెంట్‌లోని ఇంజనీరింగ్ విభాగం వారికి అనుభవం లభించడం లేదు కాబట్టి ఈ డిపార్ట్‌మెంట్‌లోని ఇంజనీర్లను ఇందులో భాగస్వాములను చేయడం మంచిది.

అదే విధంగా సాధారణంగా ఐ.ఎస్.ఒ.మీటర్లను తనిఖీ చేయవలసిన అవసరం వుండదు. అయినప్పటికీ కేరళలోని ఇ.సి.ఆర్.ఐ. సంస్థ వారిచే తనిఖీ చేయించడానికి నిర్ణయించడం జరిగింది. ఈసారి అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో పెట్టుకుని, ఐ.ఎస్.ఒ. ముద్ర వుండాలా లేదా అనేది నిర్ణయం తీసుకోవాలి. భవిష్యత్తులో ఈ సిఫార్సులను పాటించడం జరుగుతుంది. ఇంక నీటి ఘన పరిమాణానికి సంబంధించి ...............

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, ఆయన ఏమి చెబుతున్నారో మాకు అర్థం కావడం లేదు. చదవడానికి కూడా ఒక పద్ధతి వుంటుంది. ఆ రిపోర్ట్‌లోని స్పిరిట్‌ను చెప్పమని మేము అడిగాము. వారు ఊకదంపుడుగా చెప్పుకుపోతున్నారు.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, నా దగ్గర రిపోర్ట్ వుంది. ఎటువంటి అవకతవకలు, అవినీతి, అక్రమాలూ ఇందులో ఏమీ జరగ లేదు. అటువంటివి ఏమైనా జరిగి వుంటే తప్పకుండా అటువంటి అధికారులపై చర్యలు తీసుకుంటాము. విజిలెన్స్ వారి రిపోర్ట్ నా దగ్గర వుంది. ఇంతకంటే సాక్ష్యం మనకేమి కావాలి ? మీకు కావాలంటే ఈ రిపోర్ట్ కాపీ తప్పకుండా పంపిస్తాను. విజిలెన్స్ వారి రిపోర్ట్‌లో 7 సూచనలను చేసారు. వాటిని మేము తప్పకుండా పాటిస్తాము.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : ఆ రిపోర్ట్‌ను మాకు పంపించి మీరు ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పండి.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి : చదివితే వద్దని అంటారు, రిపోర్ట్ పంపించమంటారు.

మేడమ్ స్పీకర్ : మీరు ఆ రిపోర్ట్‌ను పంపించండి.

## నెమ్మదిగా వెళ్లే వాహనాల రాకపోకలపై పరిమితి

ప్రశ్న నెం.55(6809)

సర్వశ్రీ కె.విశ్వనాధం(ఉంగుటూరు), కె.హరిబాబు, ఎన్.ఇంద్రసేనారెడ్డి – గౌరవనీయులైన హోం శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) రాకపోకల రద్దీని తగ్గించడానికి హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాలలోని ప్రధాన రోడ్లపై నెమ్మదిగా వెళ్లే వాహనాలను నియంత్రించాలని ప్రభుత్వం ఏదేని నిర్ణయం తీసుకున్నదా ?

ఆ) అయితే, వాటి వివరాలేమిటి ?

**హోం శాఖా మంత్రి ( శ్రీ టి.దేవేందర్ గౌడ్ )ః**

అ) అవునండి. రాకపోకలు సజావుగా జరిగేందుకు ఉదయం 8 గంటల నుండి 12.30 గంటల వరకు, సాయంత్రం 3.30 గంటల నుండి రాత్రి 9.30 గంటల వరకు నెమ్మదిగా వెళ్లే సైకిలు రిక్షాలు, పవర్ టెల్లర్లు, ట్రాక్టర్లు, తోపుడు బళ్లు, ఎడ్లబళ్లు, మొదలైన వాటిని నియంత్రించాలని పోలీసు శాఖ నిర్ణయం తీసుకున్నది.

ఆ) దిల్‌సుఖ్‌నగర్ రాజీవ్‌గాంధీ విగ్రహం నుండి మూసారాంబాగ్, మహబూబ్ మాన్షన్, నల్గొండ క్రాస్‌రోడ్స్, లైజార్ క్రాస్‌రోడ్స్, చాదర్‌ఘాట్ రోటరీ, సాలార్‌జంగ్ రోటరీ, సాలార్‌జంగ్ మ్యూజియం ద్వారా నయాపూల్ వరకు అబిడ్స్ జనరల్ పోస్టాఫీసు నుండి బ్యాంక్ స్ట్రీట్, కోఠీరోడ్డు, ఇసామియా బజార్ ద్వారా చాదర్‌ఘాట్ క్రాస్ రోడ్స్ వరకూ, తార్నాక జంక్షన్ నుండి ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్, విద్యానగర్, ఫీవర్ ఆసుపత్రి, బర్కత్‌పురా, టూరిస్ట్ హోటల్, కాచిగూడా పోలీసు స్టేషన్, నింబోలి అడ్డ, చాదర్‌ఘాట్ క్రాస్ రోడ్స్, రంగ్‌మహల్, అఫ్‌జల్‌గంజ్ ద్వారా అఫ్‌జల్ గంజ్ బస్టాండ్ వరకు, అంబర్‌పేట క్రాస్‌రోడ్స్ నుండి అంబర్‌పేట 6వ నెం.క్రాస్ రోడ్స్, గోల్నాక, నింబోలి అడ్డ ద్వారా నింబోలి అడ్డ వరకు నియంత్రించడమైంది.

డా. కె.హరిబాబు ః అధ్యక్షా, జంటనగరాలలో పెరుగుతున్న వాహనాల రద్దీని తట్టుకోవడానికి వీలుగా రాకపోకలను సజావుగా నిర్వహించడానికి, నెమ్మదిగా నడిచే సైకిలు రిక్షాలు, పవర్ టిల్లర్లు, ట్రాక్టర్లు, తోపుడు బళ్లు, ఎడ్లబళ్లు, మైదలైన వాటిని నియంత్రించడనికి నిర్ణయం తీసుకున్నామని మంత్రిగారు చెప్పారు. ఈ విషయంలో రెండు సమస్యలను దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

ఒకటి, నిర్ణీత సమయాన్ని నిర్ణయించిన దృష్ట్యా, ఈ సైకిలు రిక్షాలు, పవర్ టిల్లర్లు, ట్రాక్టర్లు, తోపుడు బళ్లు, ఎడ్లబళ్లు, నడుపుకునే వారికి పోలీసుల నుంచి వేధింపు చర్యలు రాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వుంది. సమయానికి అటూ, ఇటూ కొంచం తేడా వుందనే ఉద్దేశ్యంతో పోలీసులు వారిని వేధింపులకు గురి చేసే అవకాశం వుంది.

ఇక రెండోది, సైకిలు రిక్షాలు, పవర్ టిల్లర్లు, ట్రాక్టర్లు, తోపుడు బళ్లు, ఎడ్లబళ్లు, నడుపుకుంటూ చేసే వ్యాపారాలు, వ్యాపారంలో ప్రధానమైన భాగస్వామ్యం కలిగిన యాక్టివిటీ కలిగినవి. సైకిలు రిక్షాలు, పవర్ టిల్లర్లు, ట్రాక్టర్లు, తోపుడు బళ్లు, ఎడ్లబళ్లు, మొదలైన వాటిమీద ఆధారపడిన వారు పేద కుటుంబాల వారు, స్వయం పోషకత్వంతో జీవనాన్ని సాగిస్తున్న విషయం కూడా మనకు తెలుసు.

ఒకవేళ ఈ పరిస్థితి ద్వారా ఈ వృత్తి నుంచి మేము బయటకు పోయి వేరే వృత్తులు చేసుకుంటామని ముందుకు వచ్చిన వారికి ప్రభుత్వం తరపున ఏమైనా ప్రత్యామ్నాయ ఉపాధిని కలిగించే రిహాబిలిటేషన్ ప్యాకేజ్‌ను ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా వుందా అనేది తెలుపాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ ః అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు తెలియజేసినట్లుగా మేము టోటల్‌గా వాటిని బ్యాన్ చేయలేదు. పీక్ పీరియడ్‌లో ఉదయం 8.30 గంటల నుంచి 12.30 గంటల మధ్యలో ట్రాఫిక్ ఎక్కువగా వుంటుంది. అదే విధంగా సాయంకాలం 3.30 నుంచి 9.30 వరకూ కూడా ట్రాఫిక్ ఎక్కువగా వుంటుందనే ఉద్దేశ్యంతో కేవలం కొన్ని రూట్స్‌లో మాత్రమే బ్యాన్ చేయడం జరిగింది. అదే విధంగా వీరిని ఎవరూ హరాస్ చేయకుండా కూడా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇంక రిహాబిలిటేషన్ కార్యక్రమం పోలీసు శాఖలో లేకపోయినప్పటికీ మిగిలిన గవర్నమెంట్ ఏజన్సీలలో వున్నాయి కనుక ఆ విధంగా వారికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు తగిన చర్యలను తీసుకోవడం జరుగుతుంది.

## ఆంధ్రప్రదేశ్ ఫస్ట్ రిఫరల్ హల్త్ సిస్టమ్స్ ప్రాజెక్టు క్రింద వెచ్చించిన మొత్తాలు

ప్రశ్న నెం. 56( 7021)

సర్వశ్రీ జి.నగేష్(బోథ్), కాగిత వెంకటరావు(మల్లేశ్వరం), శ్రీమతి ఎస్.హైమావతీదేవి(శృంగవరపుకోట), డి.నరేంద్రకుమార్(పొన్నూరు) – గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖామంత్రిగారు దయచెసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా ః

అ) గిరిజనులకు ఉద్దేశించిన ఆంధ్రప్రదేశ్ ఫస్ట్ రెఫరల్ హెల్త్ సిస్టమ్ ప్రాజక్ట్ (ప్రపంచ బ్యాంక్ సహాయ ప్రాజక్ట్) ద్వారా 1995 నుండి 2002 వరకు ఆసుపత్రి భవనాలు, మందులు, సంచార యూనిట్లపై ఖర్చు చేసిన మొత్తం ఎంత ?

ఆ) అయితే, వాటి వివరాలేమిటి ?

**వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా. కోడెల శివప్రసాదరావు )ః**

(అ,ఆ) గిరిజనులకు ఉద్దేశించిన ఆంధ్రప్రదేశ్ ఫస్ట్ రెఫరల్ హెల్త్ సిస్టమ్ ప్రాజక్ట్ (ప్రపంచ బ్యాంక్ సహాయ ప్రాజక్ట్) ద్వారా ఆసుపత్రి భవనాలు, మందులపై రు.2413.78 లక్షలను ఖర్చు చేయడం జరిగింది. వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

(రు. లక్షలలో)

| | | | |
|---|---|---|---|
| 1. | భవనాలు | ..... | 2129.48 |
| 2. | మందులు, కన్‌జ్యూమబుల్స్ | ... | 158.40 |
| 3. | పరికరాలు | .... | 125.90 |

ఉ.9.50

శ్రీ జి.నగేష్ :– అధ్యక్షా, గిరిజన ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిమిత్తం రూ.21.29లక్షలు ఖర్చు చేసినట్లు మంత్రి గారు చెప్పారు. చాలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పక్కా భవనాల్లోనే ఉన్నాయి. 1999వ సంవత్సరంలో ప్రత్యేకంగా గిరిజనుల ఆరోగ్య విధానాన్ని అధ్యయనం చేసి, మారుమూల గిరిజన ప్రాంతలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను

ఏర్పాటు చేయడం జరిగింది. అయితే, 1999లో ప్రారంభించబడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పక్కా భవనాలు నేటి వరకు లేవు. మా జిల్లాలో గుదిగూడ, పిట్టకొంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రయివేటు భవనాల్లో పనిచేస్తున్నాయి. ఈ గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తప్పకుండా డాక్టర్లు ఉండాలని, ఇద్దరేసి డాక్టర్లను నియమించడం వల్ల, కొన్ని రోజులు అవి బాగానే పనిచేశాయి. వీటిలో పనిచేసే డాక్టర్లు మూడు నుండి ఐదు సంవత్సరాలు తప్పకుండా పనిచేయాలనే నిబంధన పెట్టడం జరిగింది.

మేడమ్ స్పీకర్ :- ప్రశ్న అడగండి.

శ్రీజి. నగేష్ :- ప్రశ్నే అడుగుతాను. కాంట్రాక్ట్ బేసిస్‌పై నియమించడం వల్ల వారు కొద్ది రోజులు పనిచేసి వెనక్కి రావడం జరుగుతోంది. దాదాపు ఇరవై రెండున్నర కోట్ల రూపాయలతో భవనాలను ఏర్పాటు చేసినా, అక్కడ కాంట్రాక్ట్ బేసిస్‌పై డాక్టర్లను నియమిచడం వల్ల వారు రెగ్యులర్‌గా రాకపోవడం వల్ల అవి ఖాళీలుగానే ఉంటున్నాయి. మారుమూల ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్ల పోస్టులను తొందంగా భర్తీ చేయాలని కోరుతున్నాను.

సామాజిక ఆరోగ్య కార్యకర్తలులను గిరిజన ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. వారికి చెల్లించాల్సిన వేతనాలను నాలుగైదు నెలల నుండి చెల్లించడం లేదు. వీటిని చెల్లించాలని కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు :-అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ ఫస్ట్ రెఫరల్ ఆసుపత్రుల గురించి అడిగారు. పాతపట్నం, పార్వతీపురప, అరకు, పాడేరు, రంపచోడవరం, ఉట్నూరు, మహాదేవపూర్, ఏటూరినాగారం, కొత్తగూడెం, భద్రాచలం లలో పక్కా భవనాలు కట్టిన తరువాత బెడ్ స్ట్రెంథ్‌ని కూడా పెంచడం జరిగింది. అంతకు ముందు 314 బెడ్స్ ఉంటే వాటిని 660కి పెంచడం జరిగింది. వీటి తోబాటు ఇక్విప్‌మెంట్, మందులు, ఇతర ఫెసిలిటీలను ఇవ్వడం జరిగింది. ప్రతి ట్రైబల్ మండలంలో పి.హెచ్.సి. ని ఏర్పాటు చేయడం జరిగింది. లేని చోట్ల కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. మండలం పెద్దదైతే more than one PHC ని ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఒక్కో డాక్టర్ 5 సంవత్సరాలు గిరిజన ప్రాంతంలో పనిచేసిన తరువాత ప్లెయిన్ ఏరియాకి మార్చడం జరుగుతోంది. సివిల్ సర్జన్స్, సి.ఎస్.ఆర్.ఎమ్.ఓ. లవేకెన్సీలు ఉన్న మాట వాస్తవమే. సివిల్ అసిస్టెంట్ సర్జన్‌వి ఉన్నాయి వాటి భర్తీ చేస్తున్నాము. గౌరవ సభ్యులుగానీ, కలెక్టర్ గానీ, ఆ ప్రాంతంలో ఉండే డాక్టర్లు ఇంట్రస్ట్ చూపిస్తే వెంటనే అప్పాయింట్‌మెంట్ ఇవ్వడం జరుగుతుంది. ఎప్పటికప్పుడు వేకెన్సీలను భర్తీ చేస్తాము.

## ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖలలో అక్రమ పదోన్నతులు

ప్రశ్న నెం.57(5905-టి)

శ్రీ డి. నాగేందర్ - గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా :

అ ) ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్యం, మునిసిపలు ఇంజనీరింగు శాఖలలో ప్రస్తుత నియామావళికి విరుద్ధంగా మిక్కిలి జూనియర్ ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చిన మాట వాస్తవమేనా ?

ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి ?

**శ్రీ బి.వి.మోహనరెడ్డి :**

అ) లేదండి.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. నాగేందర్ :- ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్యం, మునిసిపలు ఇంజనీరింగు శాఖల్లో ప్రస్తుత నియమావళికి విరుద్ధంగా మిక్కిలి జూనియరు ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చిన మాట వాస్తవమేనా ?అంటే లేదండి అన్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలో ఉన్న పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో సుమారు 730 మందికి ఇర్రెగ్యులర్‌గా ప్రమోషన్స్ ఇచ్చారు. కోట్లాది రూపాయలు అక్కడ ఉన్న అధికార్లు తిన్నారని ముఖ్యమంత్రి గారి దృష్టికి వెళ్లినప్పుడు, ఆయన యింక్వయిరీ ఆర్డర్ చేసిన మాట వాస్తవం కాదా. ఇ.ఎన్.సి. గారు ఇచ్చిన 720 మంది లిస్ట్‌ని మీకు పంపిస్తున్నాను. అడ్డగోలుగా ప్రమోషన్స్ అదనపు బాధ్యతలు అప్పగించారని 'ఈనాడు' పేపర్‌లో పెద్దఎత్తున వచ్చింది. సీనియారిటీని ఓవర్‌లుక్ చేసి, కొంత మంది వెస్టెడ్ ఇంట్రస్ట్ పర్సన్స్ కలిసి కోట్లాది రూపాయలు తిని, అర్హులకు కాకుండా, హైకోర్టు, ట్రిబునల్, తదితర కోర్టులు ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా అధికారులు ప్రమోషన్స్ ఇచ్చారు. ఆశ్చర్యకరమైన విషయమేమంటే, వారు 731 మందితో ఒక లిస్ట్ ప్రిపేర్ చేశారు. దీంట్లో సిహెచ్. చౌదరి బాబు, ఎ.ఇ. గా పనిచేశారు. ఆయన డిపార్ట్‌మెంట్‌లో ప్రమోషన్స్ రావడం లేదని, వేదింపులు ఎక్కువయ్యాయని వాలెంటరీగా రిజైన్ చేశారు. ఆయన పేరు కూడా ప్రమోషన్స్ లిస్ట్‌లో ఉంది. ఎవరైతే డిపార్ట్‌మెంట్‌లో లేరో, అతని పేరు ప్రమోషన్ లిస్ట్‌లో ఉంది. The name of Sri Ch.Chowdari, who left the Department, is shown in the integrated list at Sl.No.571. రిజైన్ చేసిన వారి పేరు లిస్ట్‌లో ఉన్నప్పటికీ, మంత్రి గారు ఇర్రెగ్యులారిటీలు జరగలేదంటే ఇంతకంటే దురదృష్టకరమైన విషయమేమి ఉంది. ఇది ముఖ్యమైన అంశం. కాబట్టి ఈ ప్రశ్నను మీరు పోస్ట్‌పోన్ చేయండి.

మేడమ్ స్పీకర్ :- అక్కరలేదు. మీరు ప్రశ్న అడిగారు కదా.

శ్రీ డి.నాగేందర్ :- అధ్యక్షా, కె.ఇ.కృష్ణమూర్తి, ఎం.పి. గారు ఇర్రెగ్యులారిటీస్ జరిగినట్లు ముఖ్యమంత్రి గార్కి లేఖ వ్రాయడం జరిగింది. రాజమండ్రిలో పనిచేసే ఎలక్ట్రికల్ సిబ్బందిని, సివిల్ వర్క్స్ దాంట్లో వేశారు. How is it possible? సివిల్ విభాగంలో పనిచేసే వారిని ఎలక్ట్రికల్ విభాగంలోనూ, ఎలక్ట్రికల్‌లో పనిచేసే వారిని సివిల్ విభాగంలో వేశారు. Is it possible for an electrical or a mechanical man to do civil work? అవగాహన లేకుండా ఇంత పెద్ద ఇర్రెగ్యులారిటీస్ జరుగుతున్నాయి. ఇర్రెగ్యులర్‌గా ప్రమోషన్స్ ఇస్తుంటే, మీకూ దీంట్లో భాగం ఉందేమోనని అనుమానించాల్సి వస్తోంది. Engineer-in-Chief himself has never been promoted. డిపార్ట్‌మెంట్ వైజ్‌గా ఆయనకు ఎప్పుడూ ప్రమోషన్ రాలేదు. ఆయన డిపార్ట్‌మెంట్‌లో జాయిన్ అయినప్పటి నుండి, కోర్టు ద్వారానే చేస్తుంటే ప్రభుత్వం తప్పు పట్టింది. ఇతను ఎప్పుడూ కోర్టుల చుట్టూనే తరుగుతున్నారు. కోర్టుల ద్వారా నే ప్రభుత్వం పై వత్తిడి తెస్తున్నారు. అతని అర్హతలకు మించి పనులు చేస్తున్నారని చెప్పడం జరిగింది. ఇటువంటి అధికార్లను షీల్డ్ చేయకండి. అధికారిపై ఏ ఏ చర్యలు తీసుకొంటారు.

శ్రీ బి.వి.మోహనరెడ్డి :- అధ్యక్షా, నాగేందర్ గారు చెప్పినట్లు, అవకతవకలు చేయడం గాని, చేసి ఉంటే షీల్డ్ చేయడం అన్న అంశాలకు తావేలేదు. వీటి విషయల్లో పూర్వాపరాలు క్షుణ్ణంగా తెలుసుకోవాలి. గతంలో ఏమి జరిగిందో తెలుసుకొంటే మీకు అవగాహన వస్తుంది. మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖలో రూల్స్‌కి విరుద్ధంగా ప్రమోషన్స్‌ని ఇవ్వలేదు. ఎ.ఇ.ల సీనియారిటీ లిస్ట్‌ని జి.ఓ.ఎమ్.ఎస్. నెం.77 ఎమ్.ఏ. శాఖ 4.3.90న జారీ అయింది. ఎ.ఇ.లకు మాత్రమే సీనియారిటి లిస్ట్ తయారు చేశాము. డి.ఇ.ల సీనియారిటీ లిస్ట్ తయారు కాలేదు. 1975 నుండి ఈ సంవత్సరం వరకు అధాక్ బేసిస్ పైన ప్రమోషన్స్ ఇచ్చారు. సీనియారిటీ చూసుకొంటూ మాత్రమే ప్రమోషన్స్ ఇచ్చారు. 2002 సంవత్సరానికి 59 మంది ఇ.ఇ.లకు ప్రమోషన్స్ ఇవ్వాలని సీనియారిటీ లిస్ట్

తయారు చేస్తే, డి.పి.సి. ముందు పెడితే  కొంత మంది కోర్టుకి వెళ్లడం జరిగింది.  దాని వల్ల సీనియారిటి లిస్ట్‌ని నిలిపివేయడం జరిగింది.

ఉ.10.00

ఇంతవరకు  తీసుకున్న వారిని  ఎడ్‌హాక్ బేసిస్ మిద తీసుకోవడం జరిగింది  తప్ప ఎవరికీ కూడా సీనియారిటీ కన్ఫర్ చేయలేదు.  మరి ఇటువంటి పరిస్థితులలో హైకోర్ట్  ఒక డెసిషన్ ఇచ్చింది.  1975 నుంచి దీనిని క్షుణ్ణంగా  పరిశీలించి సీనియారిటీ ఫిక్స్ చేయాలని  ఒక డైరెక్షన్ ఇవ్వడం జరిగింది.  కోర్టులో ఉండటం వల్ల ఈ విధంగా జరుగుతున్నది.  అదే విధంగా  ఈ మధ్యకాలంలో పనిభారాన్ని దృష్టిలో పెట్టుకుని మెట్రో వాటర్ బోర్డ్  వాళ్లు , పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ వారు  ఇంజనీర్స్ లేకపోవడంతో  పరిపాలనా సౌలభ్యం కోసం పోస్టు కావాలని చెప్పడంతో టెంపొరరీ బేస్  మీద  , ఓన్ పే మీద ఇ ఉన్నప్పటికీ డి జీతంతో , అదే రేటు మీద ఓన్ పేరు మద ప్రమోషన్స్ ఇవ్వడం జరిగంది.

( అతరాయం )

నాగేందర్ గారూ నేను చెప్పేది వినండి.  తర్వాత మీరు మాట్లాడండి.    టెంపొరరీ బేస్ మీద తీసుకోవడం జరిగింది.    దానికి ఇంకా సీనియారిటీ లిస్ట్ తయారు కాలేదు.   అలాగే ఇక్కడ వున్న అసోసియేషన్  వారు హైకోర్టు ఇచ్చిన డైరెక్షన్ మేరకు  ముగ్గురు సభ్యులతో ఒక స్ర్కీనింగ్ కమిటీని తయారు చేయడం జరిగింది.    అందులో ఇంజనీర్ ఇన్ చీఫ్, డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్, సెక్రెటేరియట్ ఎమ్ఎడి డిపార్ట్‌మెంట్ డెప్యూటీ సెక్రటరీ సభ్యులుగా వుంటారు.      1975 నుంచి క్షుణ్ణంగా పరిశీలించి సీనియారిటీ లిస్ట్ తయారు చేయబడుతుంది.    తర్వాత దానిని డిపిసికి పెట్టడం జరుగుతుంది.   దాని వల్ల ఎవరికీ కూడా సీనియారిటీలో భంగం వాటిల్లదు. ఇంత వరకూ టెంపొరరీగా  ఉన్నారు తప్ప సీనియారిటీ లిస్ట్   ఫిక్స్ చేయలేదు.    స్ర్కీనింగ్ కమిటీ తయారు చేసిన లిస్ట్ డిపిసికి పంపిన తర్వాత, అది మీట్ అయిన తర్వాత కరెక్ట్‌గా సీనియారిటీ లిస్ట్  వస్తుంది.  ఎవరికీ అన్యాయం జరగదు.      అడ్హాక్ బేస్ మీద ఎవరికి అయినా అన్యాయం జరిగితే దానిని మా నోటీసుకు తీసుకు వచ్చినట్లైతే తప్పకుండా చర్యలు తీసుకుంటాము. కమిటీ  తయారు చేసిన  సీనియారిటీ లిస్ట్‌లో  అధికారులకు  అభ్యంతరాలున్నట్లైతే  తమకు తెలియజేయవలసిందిగా  నోటీసు ఇవ్వడం  జరిగింది. కమిటీ తయారు చేసిన లిస్ట్ మూడు రోజుల క్రితం వచ్చింది.   త్వరలో డిపిసి మీట్ అవుతుంది.  మేము చాలా ట్రాన్సెపెరెన్సీగా చేస్తున్నామని  సభ్యులకు తెలియజేస్తున్నాను.     ఎక్కడా కూడా సీనియారిటీ లిస్ట్‌కు వ్యతిరేకంగా  జరగదని తెలియజేస్తున్నాను.  అలా ఎక్కడైనా జరిగినట్లైతే  మా దృష్టికి తెచ్చినట్లైతే తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తంమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్ :- మేడమ్ స్పీకర్, మంత్రి గారు ఇంత ఇర్రెస్పాన్సిబుల్‌గా  సమాధానం చెబుతారని నేను అనుకోలేదు.  నా వద్ద ప్రొసీడింగ్స్ కాపీలు వున్నాయి.  వాటిని తమకు పంపుతాను.   ప్రొసీడింగ్స్ నెం .   5499, తేదీ. 4.9.2002.   తెలుగు దేశం పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు కె.ఇ.కృష్ణ మూర్తి  , గౌరవ ముఖ్య మంత్రి గారికి ఒక లెటర్ రాయడం జరిగింది.  దానిని తమకు పంపిస్తాము.    ఖమ్మం జిల్లాలో ఈ సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం జోన్ -6, జోన్ -7 లలో ప్రమోషన్స్ ఇవ్వాలి.  వాటన్నింటినీ ఓవర్‌లుక్ చే శారా లేదా?   మంత్రి గారు ఈ విధంగా వేగ్‌గా చెబుతారనే నేను 4 పేజీలు గల ఒక రిప్రజెంటేషన్ తీసుకు రావడం జరిగింది. దానిని తమకు పంపిస్తాను.  మేము జరిగిన అవకతవకలను ప్రూవ్ చేస్తాము.  మంత్రి గారు ఒక హౌస్ కమిటీ వేయాల్సిందిగా కోరుతున్నాను.  I will send it later on, Madam.  We are demanding constitution of a House Committee. ( గౌ. సభాపతికి కాపీని పంపించారు. )

శ్రీ బి.వి.మోహన రెడ్డి :– ఈ సమస్య ఈనాటిది కాదు. 1970 నుంచి వున్నది. కె.ఇ. కృష్ణ మూర్తి గారు రాసినా మరెవరు రాసినా అవకతవకలు జరిగినట్లైతే తప్పకుండా చర్యలు తీసుకుంటాము. స్క్రీనింగ్ కమిటీ ఈ విషయాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. హౌస్ కమిటీ అవసరం లేదు. కమిటీకి అప్పీలు చేయడం జరిగింది. మరియు మేము అధికారులకు ఏమైనా అభ్యంతరాలుంటే తెలుపుకోవడానికి అవకాశం ఇస్తూ ఒక నోటీసు పంపడం జరిగింది. త్వరలో కమిటీ ద్వారా సీనియారిటీ లిస్ట్ ప్రిపేర్ చేయడం జరుగుంతుంది, అది డిపిసికి పంపడం జరుగుతుంది. వారు త్వరలో మీట్ అవుతుంది. తప్పకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

( అంతరాయం )

శ్రీ డి. నాగేందర్ :– మేడమ్ స్పీకర్, తమరి ద్వారా మంత్రి గారిని మేము ఇక్కడ ఇర్రెగ్యులారిటీస్ గురించి, ప్రమోషన్స్ గురించి అడగడం జరిగింది. టోటల్‌గా ఇందులో ఇంజనీర్ ఇన్ చీఫ్ గారి ఇన్వాల్వ్‌మెంట్ వుంది. I just don't want to mention his name. క్యాటగారికల్‌గా మేము చెబుతున్నాము. మరి వారి మీద ఎంక్వైరీ వేస్తారా? మా వద్ద గల లెటర్‌ను మీకు పంపిస్తున్నాము. మీ పొరపాటు వుంది కాబట్టే ఈ విషయమై హౌస్ కమిటీని వేయడానికి మీరు ఒప్పుకోవడం లేదు. ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయి ఎంక్వయిరీ వేయవలసిందిగా ముఖ్య మంత్రి గారు చెప్పినటప్పటికీ తమరు స్పందించడం లేదు. Why are you trying to shield that officer?

## హోమియోపతి ఆసుపత్రుల ఆధునికీకరణ

ప్రశ్న నెం . 58(6067)

శ్రీ కొండబాల కోటేశ్వర రావు(మధిర), శ్రీమతి సాయి కల్పన(గిద్దలూరు) – గౌరవ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలోని హోమియోపతి ఆంసుపత్రులన్నింటిని ఇధునీకరించడానికి ప్రభుత్వం చర్యలను తీసుకున్న విషయం వాస్తవమా?
ఆ) సదరు ఆసుపత్రులను విస్తృత పరచడానికి ఈ కార్యాచరణ ప్రణాళికను కూడా రూపొందించిన విషయం వాస్తవమేనా?
ఇ) అయితే, దానిని ఎపుడు అమలు పరుస్తారు?

**డా. కోడెల శివ ప్రసాద్ రావు :**

అ) అవునండీ.
ఆ) అవునండీ .
ఇ) దశల వారిగా దానిని అమలు పరచేందుకు చర్యను తీసుకోవడమవుతున్నది.

శ్రీ కొండబాల కోటేశ్వర రావు :– అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో ఆసుపత్రులన్నింటినీ ఆధునికీకరించడం జరుగుతుందని, అందుకొరకు ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగింది. ఆసుపత్రులను విస్తరించడం జరుగుతుందని తెలియజేశారు. వాస్తవంగా హాస్పటల్స్ చాలా తక్కువగా వున్నాయి. అలాగే కావలసిన మేరకి కాలేజీలు కూడా లేవు. తక్కువ

ఖర్చుతో మంచి వైద్యాన్ని అందించే పద్ధతి ఇది కాబట్టి దీనిని ఆధునికీకరించడం, ఎక్కువ అటెన్షన్ పే చేయవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను. అందుచేత ఇంకా కొత్త కాలేజీలను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని , ఆసుపత్రులలో వున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను, వస్తువులు తక్కువగా వున్నాయి. భవనాంలు కూడా చాలా తక్కువగా వున్నాయి. వాటిని పెంచవలసిన అవసరం వుంది నా నియోజక వర్గం మధురలో కొత్తగా ఒక హాస్పటల్‌ను మంజూరు చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

డా. కోడెల శివ ప్రసాద రావు ః- అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో హోమియోపతి హాస్పటల్స్ 295 పడకలు గలవి మొత్తం 6 హాస్పటల్స్ ఉన్నాయి అలాగే 155 సీట్లు కలిగిన హోమియోపతి అండర్ గ్రాడ్యుయేట్ కాలేజీలు 4 ఉన్నాయి. అలాగే 18 పోస్టు గ్రాడ్యుయేట్ సీట్లు కలిగిన హోమియోపతి కాలేజీలు ఉన్నాయి. మొత్తం ఈ హాస్పటల్స్‌కు రూ. 12.50 కోట్ల ప్రణాళిక రూపొందించడం జరిగింది. రాష్ట్రానికి నిధులు లభ్యం కాగానే వాటిని అప్ గ్రేడ్ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మన ప్రభుత్వ విధానం ప్రకారం ప్రైయివేట్ ఎంటర్‌ప్రెన్యూర్స్, ఉత్సాహంతో ముందుకు వచ్చినట్లైతే కొత్త కాలేజీలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

## ఉపాధ్యాయుల అసోసియేషన్‌కు గుర్తింపు

ప్రశ్న నెం .59(5907-G)

S/SRI N.INDRASENA REDDY, M.A.VEMA(Nagaram), K.SATYANARAYANA(sangareddy), K.HARIBABU, M.DHARMA RAO(Nandigama), K.LAXMAN AND K.SRINIVASA RAO(Vijayawada - East) - Will the Hon'ble Chief Minister be pleased to state:

a) Whether it is a fact that thousands of Teachers in the State have formed an organisation called State Teachers Association and urged the Governmennt to accord recognition to the same;
b) If so, whether the Government have accorded recognition to the said Association and
c) If not, the time by which it will be recognised.

**MINISTER FOR REVENUE (SRI P.ASHOK GAJAPATHI RAJU), (DEPUTISING THE CHIEF MINISTER:**

a) No, Sir.
b) No, Sir.
c) Does not arise.

శ్రీ ఎన్. ఇంద్ర సేనా రెడ్డి ః- మేడమ్ స్పీకర్, ముఖ్యమంత్రి గారు ఆన్సర్ చేయవలసిందిగా మాకు రాసిచ్చిన దానిలో ఉంది. అది కొట్టేసి రాసిచ్చినట్లుగా వుంది. అందువల్ల స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. ప్రశ్న మేము అడిగింది , ఇక్కడ వచ్చింది వేరుగా వుంది. రాష్ట్రంలో వేలాది మంది టీచర్స్ ఉన్నటువంటి ఉపాధ్యాయ సంఘం వఅనే సంస్థను ఏర్పాటు చేసి దానికి గుర్తింపు ఇవ్వవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం వాస్తవమా అని అన్నారు. ఇక్కడ టీచర్స్ అసోసియేషన్ అన్నారు.
ఉ.10.10

ఇక్కడ టీచర్సు అసోసియేషన్ అన్నారు. టీచర్సు అసోసియేషన్ పేరు మీద అప్లికేషన్ పెట్టలేదు. ఉపాధ్యాయ సంఘం మీద అప్లికేషన్ పెట్టారు. అందుకొరకు జవాబు లేదు, లేదు, అని వచ్చింది.

మేడమ్ స్పీకర్: పోస్టుపోను చేయమంటారా?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్ష, పోస్టుపోను చేయండి, వచ్చే వారం వచ్చేటట్లు చూడండి.

MADAM SPEAKER : The question is postponed at the request of the Member.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, క్వొశ్చన్ తప్పు వుంది అందుకొరకు క్వొశ్చన్ సరిచేసి మళ్లీ పోస్టు చేయండి.

శ్రీ పి. అశోకగజపతిరాజు: అధ్యక్షా, ఉపాధ్యాయ సంఘం అప్లయి చేసిన మాట వాస్తవం .

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, చెప్పమనండి, తరువాత మళ్లీ అడుగుతా,

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Madam Speaker, I am prepared to reply the question. We have asked for certain details and they are expected to reach us within a few days. As far as that information was made available to us, we will examine the same as per the rules.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, బేసిక్‌గా క్వొశ్చన్ ప్రాపర్‌గా పోకపోవడం వల్ల వాళ్లు క్వొశ్చన్‌కు ప్రెపేర్ అయిరాలేదు. అందుకొరకు పోస్టుపోను చేయండి.

మేడమ్ స్పీకర్: పోస్టుపోన్డు.

## విద్యుత్ సబ్-స్టేషన్ల నిర్మాణం

ప్రశ్న నెం .60(5904-జె. )

సర్వశ్రీ జె.జయపాల్‌యాదవ్(కల్వకుర్తి), వై. ఎల్లారెడ్డి(మక్తల్), ఎన్.స్వామిదాస్(తిరువూరు), కె.దయాకరరెడ్డి(అమరచింత) - గౌరవనీయులైన ఇంధనం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) రాష్ట్రంలో డి.ఫ్.ఐ.డి. ద్వారా మంజూరైన విద్యుత్ సబ్ స్టేషన్‌ల నిర్మాణాన్ని, కొత్త లైన్లు వేయడాన్ని ఎప్పటికి పూర్తి చేస్తారు?
ఆ) వాటిని 2002, జూన్‌కు ముందుగా పూర్తి చేయాలనే ఒప్పందం ఏదైనా వున్నదా?
ఇ) కనీసం 2002, డిసెంబరు నాటికి వాటిని పూర్తి చేసి, రైతులకు విద్యుత్‌ను సరఫరా చేయడం జరుగుతుందా?

**ఇంధనం శాఖ మంత్రి ( శ్రీ కె.సుబ్బారాయుడు):**

అ) డి.ఎఫ్.ఐ.డి. ద్వారా మంజూరయి ఎ.పి.ఇ.ఇ.సి క్రింద చేపట్టిన సబ్ స్టేషన్ల నిర్మాణం, కొత్త లైన్లు వేసే పని చురుకుగా జరుగుతున్నది. 2003, మార్చి 31వ తేదీ నాటికి పూర్తవుతుందని తెలియపర్చడమయింది.
ఆ) 2002, జూన్ నాటికి పనిని పూర్తిచేయాలనే ఒప్పందం ఏదీ లేదు.
ఇ) అన్ని సబ్ స్టేషన్లను, లైన్లు వేయడాన్ని పూర్తిచేసి, 31-3-2003 నాటికి రైతులకు విద్యుత్ సరఫరా లభ్యంచేయాలని కార్యక్రమాలు రూపొందించడమయింది.

శ్రీ జి. జయపాల్‌యాదవ్:అధ్యక్షా, డిపార్టుమెంటు ఫర్ నేషనల్ డివలప్‌మెంటు ద్వారా మన రాష్ట్రానికి ఈ విద్యుత్ సబ్ స్టేషన్ల గురించి నిధులు రావడం జరిగింది. అందులో ఎన్ని జిల్లాలో చేపట్టడం జరిగింది. ఏఏ జిలాలల్లో ఎంత డబ్బులు కేటాయించడం జరిగింది. అందులో 33/11 కెవి సబ్ స్టేషన్సు ఎన్ని, 132/33 కెవి సబ్ స్టేషన్లు ఎన్ని, ఈ నిధులు గత సంవత్సరమే రాష్ట్రానికి రావడం జరిగింది. యుద్ధప్రాతిపదికన ఈ నిర్మాణాలు చేపట్టి రాష్ట్ర రైతాంగానికి సక్రమంగా విద్యుత్ సరఫరా చేయవలసిన అవసరం వుంది. గత సంవత్సరమే పూర్తి చేయకుండా ఈసంవత్సరం మార్చి నాటికి పూర్తి చేస్తామని మంత్రిగారు చెబుతున్నారు. మార్చి చివరి వరకు సబ్ స్టేషన్లు పూర్తి చేసినట్లయితే రైతాంగానికి క్వాలిటి కరెంటు అందచేసి పంటలు పండించడానికి ఇంకా ఆదాయం పొందడానికి అవకాశం వుంటుంది. కాబట్టి ఎక్కడెక్కడ ప్రారంభించారు, ఎక్కడెక్కడ పూర్తి చేశారు, ఎంతవరకు పనులు ప్రగతిలో ఉన్నాయి. ఆర్.ఇ.సి. క్రింద 132/33 కెవి, 220 కెవి, 400 కెవి, సబ్ స్టేషన్లు ఈ రాష్ట్రంలో ఎక్కడెక్కడ చేపట్టారు? మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న 400 కెవి సబ్ స్టేషన్లు ఎప్పుడు ప్రారంభ చేస్తారు? మరికల్లులో 132/33 కెవి సబ్ స్టేషన్‌కు హోం మంత్రిగారు శంఖు స్థాపన చేయడం జరిగింది. 6 నెలలు గడిచిపోయింది, ఇంకా పనులలో ప్రగతి లేదు. అమరచింత, కొసిగి, కల్వకుర్తి, అచ్చంపేట , వనపర్తి, పెద్దమండాడిలలో ఈ 220, 132/33 కెవి సబ్ స్టేషన్లు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేస్తారు?

శ్రీ కె.సుబ్బారాయుడు: అధ్యక్షా, డి.ఎఫ్.ఐ.డి. ప్రోగ్రాము ద్వారా 286 కోట్ల 67 లక్షల రూపాయలు నిధులు మంజూరు కావడం జరిగింది. ముఖ్యంగా ఈ పథకం ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలో దీనిని ఇంప్లిమెంటు చేస్తున్నాము. అదే విధంగా కడా పథకంలో రంగారెడ్డి జిల్లా, సికింద్రాబాదు, హైద్రాబాద్‌లలో 106 సబ్ స్టేషన్లు అనుసంధానం చేస్తూ ఎర్రగడ్డలో ఇన్‌క్లూడ్ చేస్తున్న విషయాన్ని తెలియచేస్తున్నాను. మనకు వచ్చిన 286 కోట్ల 67 లక్షల రూపాయలే కాకుండా ట్యాక్సెస్, డ్యూటీస్ పే చేయడానికి 36 కోట్ల, 40 లక్షల రూపాయలు పవర్ ఫైనాన్సు కార్పొరేషన్ నిధులతో టైఅప్ చేసుకోవడం జరిగింది. పూర్తి కాల పరిమితి అయినా ఇంకా పనులు పూర్తి కాలేదని గౌరవ సభ్యులు తెలియపర్చారు, అది వాస్తవం కాదు. ఫస్టు ఫేజ్ వచ్చి 1996 నుంచి 2001 మార్చి నాటికి పూర్తి చేయాలి.. అదే స్థాయిలో ఫస్టు ఫేజ్ ప్రోగ్రాము పూర్తి చేయడం జరిగింది. సెకండ్ ఫేజ్ ప్రోగ్రామ్ వచ్చి 2000 నుంచి 2003 జూన్ నాటికి పూర్తి చేయాడానికి ఒర్జినల్‌గా టైము ఉన్నది. రైతాంగానికి ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని 2003, మార్చి నాటికి పూర్తి చేయడానికి ఆ విధంగా ప్రొగ్రాము చేయడం జరిగింది. అదే విధంగా ఫస్టు ఫేజ్ 70 కోట్ల రూపాయలు సెంకడ్ ఫేజ్ 233 కోట్ల రూపాయలు మనం ఇన్‌వెస్టు చేస్తున్న విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. 132 కెవి సబ్ స్టేషన్లు 6 శాంక్షన్ చేయడం జరిగింది. ఖమ్మం జిల్లాలో 4, మహబూబ్‌నగర్ జిల్లాలో 2 సబ్ స్టేషన్లు అని మీద్వారా తెలియచేస్తున్నాను. 33/11 కెవి సబ్ స్టేషన్లు శాంక్షన్ చేసింది కోరడం జరిగింది. ఖమ్మం

జిల్లాలో 12, మహబూబ్‌నగర్ జిల్లాలో 24, నల్గొండ జిల్లాలో 25 శాంక్షన్ చేయడం జరిగింది. ఈ వర్క్సు అన్ని 2003, మార్చి 31కి నాటికి పూర్తి చేస్తాము. వచ్చే ఆర్థిక సంవత్సరంలో 7, 400 కెవి సబ్‌స్టేషన్లు, చేపట్టడం జరుగుతుంది. అందులో డిచ్‌పల్లిలో ఒకటి, గజ్వేల్‌లో ఒకటి, వరంగల్‌లో ఒకటి, మహబూబ్‌నగర్ జిల్లాలో ఒకటి, చిత్తూరులో ఒకటి, నెల్లూరు జిల్లాలో ఒకటి, వేమగిరిలో ఒకటి శాంక్షన్ చేయడం జరిగింది. అదే విధంగా 220 కెవి, 8, 132 కెవి, 54, 33/11కెవి సబ్ స్టేషన్లు 156, వచ్చే ఆర్థిక సంవత్సరంలో చేస్తున్నాము. ఈ ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో 33/11 కెవి సబ్‌స్టేషన్లు మొత్తం 31 శాంక్షన్ చేశాము. కల్వకుర్తి నియోజక వర్గంలో వ్యవసాయానికి సంబంధించి 60 కోట్ల రూపాయాలు ఖరీదు చేసే పవర్‌ను సరఫరా చేస్తున్నాము. అందులో ఇచ్చేటటువంటి డిమాండు కేవలం 6కోట్ల రూపాయలు అనే విషయాన్ని తెలియచేస్తున్నాను. ఈ ఆర్థిక సంవత్సరంలో ఒక్క కల్వకుర్తి నియోజకవర్గంలో 19 కోట్ల రూపాయలు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డివలప్‌మెంటుకు ఇన్‌వెస్టు చేయడం జరిగింది. ఆ నియోజకవర్గంలో 17 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. అయితే రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఆ ప్రాంతంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయాలనే సదుద్దేశ్యంతో రైతులు కట్టలేదనే విధానం కాకుండా రైతుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని డెవలప్‌మెటు కార్యక్రమం బాగా ఎక్కువగా చేస్తున్నామని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

ఉ.10.20

## బీడీ కార్మికులకు వేతనాల సవరణ

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .60-ఎ(7613-సి )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి - గౌరవనీయులైన కార్మిక, ఉపాధికల్పనాశాఖామంత్రిగారూ దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) బీడీ కార్మికుల వేతన ఒప్పందపు నిబంధనలు 31-3-2000 తేదీతో ముగిసిన విషయం వాస్తవమేనా?
ఆ) 33 నెలలు గడిచినప్పటికీ 1-4-2000 తేదీనుండి అమలుచేయాల్సి ఉన్న కొత్త వేతన ఒప్పందాన్ని ఇంకా కుదుర్చుకోని విషయం వాస్తవమేనా?
ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**కార్మిక, ఉపాధికల్పనాశాఖామంత్రి (శ్రీ పి. బాబూమోహన్):**

అ) అవునండీ.
ఆ) అవునండీ.

ఇ) 31-3-2000 తేదీతో ఒప్పంద కాలపరిమితి ముగిసిన తర్వాత ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకుని నిజామాబాద్‌లోని 37 ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులు, బీడీ తయారీదార్లు, పొగాకు వర్తకులసంఘంతో త్రైపాక్షిక చర్చలు జరిపింది. ఈ విషయంపై వివిధ స్థాయిల్లో అనేక సమావేశాలను నిర్వహించడమయినది. 20-3-1999 తేదీగల కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ, ఫ్యాక్టరీలశాఖ ఎం.ఎస్.నెం.13 జి.ఓ.లో బీడీ కార్మికుల వేతనాలను సవరించిన తర్వాత ప్రభుత్వం సంప్రదింపుల వేతన ఒప్పందాన్ని ప్రోత్సహిస్తున్నది. బీడీ కార్మికుల కనీస వేతనాల తదుపరి సవరణను 31-3-2004 నుండి చేయాల్సి ఉన్నది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు క్రొత్త మంత్రిగారు. 31-3-2004 నుండి అమలుచేయాల్సి ఉంటుందని ఒక పదం వాడారు. 31-3-2004 నాడు తిరిగి సమావేశం కావాలని వారు నిర్ణయం చేశారు. న్యూ వేజ్ అగ్రిమెంట్ ఇంప్లిమెంటేషన్‌లోకి రావాలని 33 నెలల క్రింద అగ్రిమెంట్ అయినది. 33 నెలలనుండి వారు అగ్రిమెంట్ అమలుచేయటంలేదు. అనేకసార్లు ఫ్యాక్టరీస్‌వారితో మీటింగ్స్ పెట్టారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఏ రకమైన రిజల్ట్స్ రాలేదు. 31-3-2004 నాడు తిరిగి మీటింగ్ పెడతామని సమాధానం చెప్పారు. ఇన్ని రోజులనుండి ఎందుకు చేయలేదు? బీడీ కార్మికులపట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారు. ప్రభుత్వానికి వారిపై ఏమైనా అజమాయిషీ ఉందా, లేదా? లేకపోయినట్లయితే లేబర్ డిపార్ట్‌మెంట్ ఎందుకు? మనం ఒక కమిటి వేశాము. వేజ్ అగ్రిమెంట్ చేశాము. వేజ్ అగ్రిమెంట్ ఇంప్లిమెంట్ చేయించవలసిన పూచీ గవర్నమెంట్ మీద ఉన్నది. గవర్నమెంట్ ఏమి చేస్తోంది? వెయ్యి బీడీలు కట్టినవారికి కనీసం రూ.50 ఇవ్వాలని ఉంది. 1660 సిరీస్‌లో 1300 పాయింట్‌లకు పైన ఒక్కొక్క పాయింట్‌కు మూడు పైసలు చొప్పున కరువు భత్యం ఇవ్వాలని ఉన్నది. ఈ సంవత్సరం విపరీతమైన కరువు ఉన్నది. దానిని ఎందుకు ఇంప్లిమెంట్ చేయటంలేదు?

వారికి గుర్తింపు కార్డులు, నియామకపత్రాలు ఇవ్వటంలేదు. దానివల్ల పి.ఎఫ్., గ్రాట్యుటీ రావటంలేదు. అవి ఇప్పించవలసిన పూచీ, బాధ్యత లేబర్ డిపార్ట్‌మెంట్‌పైన ఉన్నది. ఈ పని చేయలేకపోతే అది ఎందుకు? గవర్నమెంట్ తరపున వారికి ఇళ్లపట్టాలు, పక్కా గృహాలు ఇవ్వాలని మనం అనుకున్నాము. అవేమైనా ప్రభుత్వం ఇచ్చిందా? దీపం పథకం క్రింద గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చి ఆదుకునే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా?

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు జవాబులో ఒకవైపు బీడీ కార్మికుల వేతన ఒప్పందం 31-3-2000 తేదీనాటికి ముగిసిపోయిందని, 1-4-2000 నుండి క్రొత్త వేతన ఒప్పందం అమలుచేయాలని చెప్పారు. ఇంకొకవైపు గత మూడు సంవత్సరాలనుండి చర్చలు జరుపుతూ వేతన ఒప్పందాన్ని కుదుర్చుకోకుండా కొత్త వేతన ఒప్పందం 31-3-04 సంవత్సరం అమలుచేయాల్సి ఉన్నదన్నారు. ఇవి రెండూ సెల్ఫ్‌కాంట్రడిక్టరి. మంత్రిగారి జవాబు ప్రకారం 31-3-2000 సంవత్సరంతో గత వేతన ఒప్పందం పూర్తయితే 1-4-2000 నుండి కొత్త వేతన ఒప్పందం అమలుచేయాలి. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి కొత్త వేతన ఒప్పందం కుదుర్చుకోవలసిన అవసరం యాజమాన్యానికి ఉన్నది. దీనిని ఉద్దేశ్యపూర్వకంగానే దాటవేస్తున్నారు. కార్మికశాఖ యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావలసినదిపోయి యాజమాన్యం ఒత్తిడికి తలొగ్గుతోంది. రాష్ట్రంలో బీడీ కార్మికులయొక్క పరిస్థితి ఇంత దీనావస్థలో ఉందంటే ఒకవైపు వారు చేసిన పనికి సరిపడా కూలి దొరకకపోగా మరొకవైపు వారు చేయటానికి కావలసిన పనులు కూడా యాజమాన్యం కల్పించటంలేదు. ఇది రాష్ట్రంలోని లక్షలాదిమంది బీడీ కార్మికులకు సంబంధించిన సమస్యని మీకు తెలుసు. రాష్ట్రంలోని వ్యవసాయ కూలీలకు పనులు దొరకటంలేదు. వ్యవసాయకూలీలందరూ ప్రత్యామ్నాయంగా బీడీ పరిశ్రమవైపు మరలిపోతున్నారు. ఆ పరిస్థితుల్లో కనీసం బీడీ పరిశ్రమనైనా పటిష్టపరచి బీడీ కార్మికులకు తగిన వేతనాన్ని కల్పించవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. కార్మికశాఖామాత్యుల వారికి సరైన అవగాహన ఉందో, లేదో నాకు తెలియదు. గత సమావేశాల సందర్భంగా సుద్దాల దేవయ్యగారు కార్మికశాఖామంత్రిగా ఉన్నప్పుడు ఏవిధంగానైనా బీడీ కార్మికులకు పనులు కల్పించేవిధంగా ఆలోచన చేస్తామని, కొత్త వేతన ఒప్పందాన్ని తొందరలో అమలుచేస్తామని చెప్పారు. కనీసం

ఈ సమావేశాలు ముగిసేలోపైనా అఖిలపక్ష సమావేశం ఒకటి ఏర్పాటుచేసి బీడీ కార్మికులకు కనీస వేతనం లభించేవిధంగా, పనులు కల్పించేవిధంగా తగు చర్యలు చేపట్టాలి.

శ్రీ నోముల నర్సింహయ్య: మంత్రిగారిని తమరిద్వారా కోరేదేమంటే తెలంగాణా జిల్లాల్లోని ఆరు లక్షలమంది మహిళలు, దళితులకు సంబంధించిన సమస్య ఇది. నిబంధనల ప్రకారం ఒప్పుకోవలసిన దానికి వారు ఒప్పుకోనందున వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నదా? వారికి గుర్తింపుకార్డులు ఇవ్వటంలేదు, మస్టర్ రోల్స్ మెయింటైన్ చేయటంలేదు. వారిపై చట్టపరంగా కేసు పెట్టటానికి అవకాశం ఉన్నది. మీరు తలచుకుంటే వారు చర్చలకు వస్తారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించటంలేదు. ''తోక కుక్కను ఆడించాలా? కుక్క తోకను ఆడించాలా?'' మీరు చెబితే ఎవరు వినరు? బీడీ కార్మికులు ముప్పూటలా ఆకలితో ఉంటున్నారు. ప్రభుత్వం ఆలస్యం చేస్తోంది. దయచేసి పరిశీలించాలి.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి(బాలకొండ): అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు మినిష్టర్‌గారి సమాధానంలో కాంట్రడిక్షన్ ఉంది. ఈ ప్రశ్న చాలా ఇంపార్టెంట్. రాష్ట్రంలో, ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతంలో నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో లక్షలాదిమంది కార్మికులు ఉన్నారు. కాబట్టి ఈ వేజ్ అగ్రిమెంట్ ఇవ్వాలి. మీరు త్వరలో ఫ్లోర్ లీడర్స్‌తో సమావేశం ఏర్పాటుచేసి ఈ సమస్య పరిష్కారానికి ఏదైనా ఆలోచన చేస్తారా? గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక సందర్భాల్లో ప్రకటనలు చేశారు. మిని సిగరెట్స్‌ను నిషేధించైనా సరే బీడీ కార్మికులను ఆదుకుంటామని చెప్పారు. దానిపై ఏమి చర్యలు తీసుకున్నారు? బీడీ కార్మికులకు మెడికల్ ఫెసిలిటీస్, మొబైల్ మెడికల్ వ్యాన్స్ సౌలభ్యం కల్పించాలి. కేంద్రప్రభుత్వం బీడీ కార్మికుల గృహనిర్మాణ కార్యక్రమం కొరకు కేటాయించిన క్వోటాను ఈ రాష్ట్రంలో ఇవ్వటంలేదు. కారణం ఏమిటి?

శ్రీ ఎమ్. ధర్మారావు: అధ్యక్షా, గత సంవత్సరం జరిగిన శాసనసభా సమావేశాల సందర్భంగా ఆనాటి గౌరవ మంత్రివర్యులు సుద్దాల దేవయ్యగారు ఈ సమస్య మీద సమావేశం ఏర్పాటుచేశారు. ఆ సమావేశం తరువాత కూడా నిర్దిష్టంగా ఏ రకమైన చర్యలు చేపట్టటంలేదు. ఫ్యాక్టరీస్, ఇండస్ట్రీస్ అన్నీ బీడీ కార్మికులను ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నాయి. వేజెస్ పాయింట్‌లో, హెల్త్ పాయింట్‌లో ఎక్స్‌ప్లాయిటేషన్ జరుగుతోంది. వారు తీవ్రమైన అనారోగ్యానికి గురవుతున్నారు. ఇ.ఎస్.ఐ. హాస్పటల్‌లో సరైన ట్రీట్‌మెంట్ లేదు. 1996 నుండి ఈనాటివరకు కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన ఇళ్లలో ఒక్కదానిని కూడా రాష్ట్రం మంజూరుచేయలేదు. రూ.9 కోట్లు కేంద్రం ద్వారా మంజూరు అయితే ఆ డబ్బు మొత్తంగా హౌసింగ్ కార్పొరేషన్ వద్ద ఉన్నాయి తప్ప ఈరోజువరకు ఒక్క ఇంటికి కూడా శాంక్షన్ లేదు. 1996నుండి ఈరోజువరకు ఢిల్లీలో అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. అనేక పర్యాయాలు కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని దానికి సంబంధించిన సమాచారం అడిగితే అందించలేని దుర్భర పరిస్థితిలో లేబర్ డిపార్ట్‌మెంట్ ఉంది. హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నది. వీటన్నింటినీ ప్రక్షాళన చేసి ఒకే గొడుగు క్రిందకు తీసుకురావటానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.

ఉ.10.30

ఈ బీడీ కార్మికుల గృహ నిర్మాణానికి సంబంధించి కాని, వారి కనీస వేతనాలకు సంబంధించి కాని తలెత్తిన సమస్యలను పరిష్కరించడానికిగాను కొంత సమాచారం అవసరమై వాటిని పంపించమని కేంద్రప్రభుత్వం ఆయా డిపార్టుమెంట్లకు పలు పర్యాయాలు అడిగినప్పటికీ గత 5-6 సంవత్సరాల నుంచే నిర్లక్ష్యం వహించి ఆ సమాచారాన్ని అందించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం వుంది. అందువల్ల ఈ బీడీ కార్మికుల సమస్యలకు సంబంధించి ఈ రెండు డిపార్టుమెంట్లను ప్రక్షాళం చేయవలసిన అవసరముంది. అందుకు గాను ఆ రెండింటిని ఒకే గొడుగు క్రిందికి తీసుకువస్తేనే వారికి న్యాయం జరుగుతుంది.

శ్రీ పి. బాబూ మోహన్ : అధ్యక్షా, బీడీకార్మికుల వేతనాలకు సంబంధించి లాస్టు రివిజన్ 1999లో జరిగింది.మళ్లీ ఐదేళ్లకు నెక్స్టు రివిజన్ 2004లో జరుగుతుంది. దీని కోసం లేబర్ కమీషనర్ యాజమాన్యాలతోనూ ట్రేడ్ యూనియన్సుతోను అనేక పర్యాయాలు మీటింగు జరపడం జరిగింది. మార్చి నెల మొదటి వారంలో జరిగే మీటింగులో దీనికి తుది రూపం ఇవ్వడం జరుగుతుంది. గౌరవ సభ్యులు ఇంద్రసేనా రెడ్డిగారు జీవన్ రెడ్డి గారు, సురేష్ రెడ్డి గారు నరసింహయ్య గారు ధర్మారావు గారు తదితరులు వారికి ఐడెంటిటీ కార్డ్సు లేవని, పి.ఎఫ్ లేవని చెప్పారు. కాని మన దగ్గర బీడీ కార్మికులు నాలుగు లక్షల అరవై నాలుగు వేలకు పైగా వున్నారు. మూడు లక్షల తొంభై ఆరు వేల నాలుగు వందల పదహారు మందికి ఐడెండిటీ కార్డ్సు ఇవ్వడం జరిగింది. వారికి పి.ఎఫ్. రిజిష్టర్సు అన్నీ కూడా maintain చేయడం జరుగుతున్నది. సక్రమ పద్ధతుల్లో చెకింగ్సు కూడా జరుగుతున్నవి. ఇంద్రసేనా రెడ్డి గారు అడిగినట్లు 1999లో కార్మిక నాయకులతోనూ, యాజమాన్యాలతోనూ, పొగాకు మర్చెంట్స్‌తోనూ కుదిరిన ఒప్పందం మేరకు కనీస వేతనాల చట్టం క్రింద వేతనాలను సవరిస్తూ ఒక జీ.వో ఇష్యూ చేయడం జరిగింది. సవరించిన వేతనాల ప్రకారం వెయ్యి బీడీలకు పట్టణ ప్రాంతాలలో రూ. 36/-ల చొప్పున, గ్రామ ప్రాంతాలలో రూ. 35.50ల చొప్పున బేసిక్ వేతనం గా నిర్ణయించడం జరిగింది. దీనికి VDA కూడా ప్రవేశపెట్టడం జరిగింది. ఈ VDA అనేది consumer price index points ప్రకారం వుంటుంది. ఈ points ప్రకారం వెయ్యి బీడీలకు మొదటి సంవత్సరంలో రూ. 3.80 పైసలుగాను, రెండవ సంవత్సరంలో రు. 1.50పైసలు, మూడవ సంవత్సరంలో 1.70పైసలు, నాల్గవ సంవత్సరంలో 1.60 పైసలచొప్పున చెల్లించడానికి నిర్ణయించడం జరిగింది. అయిదవ సంవత్సరానికి ఆ మొత్తాన్ని పెంచవలసి వుంది. దాని కోసం చర్చలు జరుగుతున్నాయి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు చెబుతున్న దానిని నేను డిస్ప్యూట్ చేయడం లేదు. అవన్నీ అగ్రిమెంట్స్ ప్రకారం నిర్ణయించబడతాయి. అయితే నేను చెప్పేదేమంటే ఆ ప్రకారం నిర్ణయించిన విధంగా ఫ్యాక్టరీ యాజమాన్యం వాళ్లు ఇవ్వడం లేదు. ఫ్యాక్టరీల యాజమాన్యం వారితో ఇవన్నీ ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. అలా ఇవ్వని ఫ్యాక్టరీ యాజమాన్యాల మీద ఏమి చర్య తీసుకుంటారు? వారి లైసెన్సు రద్దు చేస్తారా?

శ్రీ పి. బాబూ మోహన్ : అలా చెల్లించని యాజమాన్యాలను వదిలే ప్రసక్తే లేదు. తప్పనిసరిగా చర్య తీసుకొని కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తాము. 1999లో జరిగిన రివిజన్ తరువాత మళ్లీ 5 సంవత్సరాలకు అంటే 2004వ సంవత్సరంలో రివిజన్ చేయవలసి వుంది. అయిదవ సంవత్సరంలో వారికి VDA రూ. 2.40పైసలకు పెరగవలసి వుంది. దాని కోసం యాజమాన్యాలతోనూ, కార్మికులతోనూ, ట్రేడ్ యూనియన్స్‌తోనూ చర్చలు జరిగాయి. వచ్చే నెల మొదటి వారంలో జరిగే సమావేశంలో తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. అప్పుడు గౌ.సభ్యుల సలహాలను కూడా పరిగణనలోకి తీసుకొని నిర్ణయించడం జరుగుతుంది.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, మన రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, మెదక్, మహబూబ్‌నగర్ ఈ 6 జిల్లాలలో ఈ బీడీ పరిశ్రమ ప్రజలకు ముఖ్య జీవనాధారంగా వుంది. wage agreement ప్రకారం 33నెలల నుంచి ఈ బీద కార్మికులకు ఇవ్వవలసిన వేతనాలుసక్రమంగా ఇవ్వడంలేదంటున్నారు. వారికి సంబంధించిన సమస్యలన్నింటినీ వచ్చే నెల మొదటి వారంలో జరిగే సమావేశంలో పరిష్కరిస్తే మంచిదే. ఒకవేళ అప్పటికి కూడా పరిష్కారం కుదరకపోయినట్లయితే ఆ తదుపరి వారంలో ఫ్లోర్ లీడర్స్‌తోనైనా లేకపోతే ఆయా జిల్లాలకు సంబంధించిన ఎం . ఎల్.ఏలతోనైనా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి దానికి ఒక సొల్యూషన్ కనుగొనే ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఒక స్మాల్ కన్‌ఫ్యూజన్ ఉంది. 2000 సంవత్సరం నుండి సవరించబడిన వేతనాలు అమలు చేయడానికి కాను 1999లో అగ్రిమెంట్ చేసుకున్నారు. ఆ అగ్రిమెంటు ప్రకారం అవి 1.4.2000 నుండి అమలులోకి రావాలి. 1999తరువాత ఐదేళ్లు పూర్తవుతున్నది కాబట్టి మళ్లీ 2004లో ఇంకొక అగ్రిమెంట్ చేసుకోబోతున్నామంటున్నారు.

అసలు 1.4.2000 నుండి అమలు చేయవలసిన పాత అగ్రిమెంటునే ఫ్యాక్టరీ యాజమాన్యాలు 33 నెలలు దాటిపోయినా ఇంతవరకు ఇంప్లిమెంటు చేయలేదు. మళ్లీ కొత్త అగ్రిమెంటు అంటున్నారు మంత్రిగారు. పాత అగ్రిమెంటునే ఇంతవరకు ఇంప్లిమెంటు చేయలేదు కాబట్టి ముందుగా దానిని అమలు చేయడానికిఏమి చర్యలు తీసుకుంటారో చెప్పండి.

శ్రీ పి.బాబుమోహన్ః అధ్యక్షా, 1999లో కుదిరిన ఒప్పందం మేరకు బీడీ కార్మికులకు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయడం కోసం జీవో ఇస్యూ చేయడం జరిగింది. ఆ జీవో ప్రకారమే ఈనాటికీ వారికి కనీసవేతనాలు చెల్లించడం జరుగుతున్నది. అదేవిధంగా VDA కూడా ఎప్పటికప్పుడు పెరిగిన పాయింట్ల ప్రకారం చెల్లించడం జరుగుతున్నది. కార్మిక సంఘాలు అడిగేది కనీస వేతనాలు పెంచమని కాదు...అలాగే కనీస వేతనాలు అమలుపరచడం లేదని కూడా వారు ఆరోపించడం లేదు. VDA ప్రస్తుతమున్న దానిని పెంచమంటున్నారు. జనరల్‌గా వేతనాలు....

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, ఒకసారి క్వశ్చన్, దానికి సంబంధించిన ఆన్సర్ గమనించినట్లయితే.......
ఉ. 10.40

"Whether it is a fact that the terms of the wage agreement for Beedi Workers has ended with 31-3-2000?" అని అడిగితే ''యస్'' అన్నారు. 'Whether it is a fact that the new wage agreement which has to be implemented from 1-4-2000 has not been entered into even after a lapse lof 33 months? " అంటే ''యస్ '' అన్నారు. ''యస్'' అని అన్నారు. 33 నెలలు గడిచిపోయినా కూడా ఎగ్రిమెంట్‌ను ఇంప్లిమెంట్ చేయలేదు, ఎప్పుడు చేస్తారని అడిగితే మీటింగ్ పెట్టామంటున్నారు. రావలసింది తరువాత సంగతి, ముందు సమాధానం చెప్పించండి మేడమ్.....

శ్రీ పి. బాబూమోహన్ ః అధ్యక్షా, వారు ఓవర్ అండ్ ఎబౌ మినిమం వేజెస్ అడుగుతున్నదాని గురించి ఫస్ట్ వీక్‌లో చర్చలు జరుగుతాయి. కమిషనర్‌గారు పర్సనల్‌గా దానిని డీల్ చేస్తున్నారు. నేను కూడా వారితో సంప్రదించడం జరిగింది. మార్చి మొదటి వారంలో తుది నిర్ణయం తీసుకొంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః వారు ఇచ్చిన ఆన్సర్‌కు కూడా స్టికాన్ కాకుంటే ఏం చేయాలి స్పీకర్‌గారూ? వారు ఇచ్చిన ఆన్సరే కదా? వారు చెప్పిందే ఇంప్లిమెంట్ చేయాలని అడుగుతున్నాం కదా?

శ్రీ పి. బాబూ మోహన్ ః మొదటి వారంలో యాజమాన్యాలను, ట్రేడ్ యూనియన్ల వారిని కూడా పిలిపిస్తున్నాం. వీరి సలహా కూడా తీసుకొని తప్పనిసరిగా చర్య తీసుకొంటాం ....

మేడమ్ స్పీకర్ ః ఆల్ ఫ్లోర్ లీడర్స్‌ను పిలిపించండి....

శ్రీ పి. బాబూ మోహన్ ః అందరికీ కాకుండా ఆరు జిల్లాలకు సంబంధించిన శాసన సభ్యులను, ఫ్లోర్ లీడర్స్‌ను పిలుస్తాము.....

## చిన్న దేవాలయాలను దేవాదాయ శాఖ పరిధినుండి తొలగించుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం . 60-బి (7613-ఎల్)

శ్రీ దాడి వీరభద్ర రావు(అనకాపల్లి) – గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) చిన్న దేవాలయాలను దేవాదాయ శాఖ పరిధిలో నుంచి తొలగించుటకు ప్రభుత్వం ప్రతిపాదించిన మాట వాస్తవమేనా?

ఆ) అయినచో దానికి మార్గదర్శక సూత్రములు ఏవి?

**దేవాదాయ శాఖా మంత్రి (శ్రీ డి. శివరామరాజు) :**

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి (ఆళగడ్డ): అధ్యక్షా, చిన్న దేవాలయాలు అని అంటున్నారు . ఎంత ఆదాయం కలిగిన దేవాలయాలను చిన్న దేవాలయాలుగా పరిగణిస్తున్నారు? రాష్ట్రంలో ఎన్ని చిన్న దేవాలయాలు ఉన్నాయి? దేవాలయాలను ఆదాయాన్ని బట్టి ఎ, బి, సి గ్రేడులుగా విభజించారు కదా? వాటినుంచి చిన్న దేవాలయాల ఖర్చు నిమిత్తం ఎంత డబ్బు తీసుకొంటున్నారో తెలియజేయాలి. చాలా గ్రామాలలో అనేక దేవాలయాలు ఎలాంటి ఆధారం లేకుండా పాడుపడిపోయాయి. కాబట్టి వాటిమీద దృష్టిని కేంద్రీకరించి ప్రభుత్వ పరిధిలోకి తీసుకువచ్చి వాటిమీద ఎక్కువ నిధులు ఖర్చుపెట్టి బాగు చేయాలని కోరుతున్నాను. ఈరోజున చాలా చోట్ల దేవాలయ భూములు అన్యాక్రాంతం అయిపోయి కనీసం దీపారాధన కూడా చేయని దేవాలయాలు చాలా గ్రామాలలో ఉన్నాయి. అలాంటి భూముల మీద మీరు దృష్టిని కేంద్రీకరించి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఖచ్చితంగా పబ్లిక్ ఆక్షన్ పెట్టి దేవాలయాల ఆదాయం పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర): అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానం సత్యదూరంగా ఉంది. "Whether it it a fact that the Government propose to delete small temples from the purview of the Endowment Department"

అని అడిగితే "No" అని సమాధానం చెప్పారు. ఇది సత్యదూరం . ఎందుకంటే ఆరు నెలల క్రితం నా నియోజకవర్గంలోని బాలతిమ్మనపల్లి అనే గ్రామంలో వున్న దేవస్థానం చాలా చిన్న దేవస్థానం . అక్కడ ఎలాంటి ఆదాయం లేదని చెప్పి ఆ దేవస్థానాన్ని ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ పరిధిలోనుంచి తొలగించారు. ఇది వాస్థవం కాదా? ఇక చిన్న దేవాలయాలను వారి పరిధినుంచి తొలగించాలని నిర్ణయం తీసుకొన్నారు, ఇది తప్పు. దేవాలయాలలో ధూప, దీప, నైవేద్యాలు లేకుంటే, పూజలు సక్రమంగా జరగకుంటే అది సమాజానికి, రాష్ట్రానికి కూడా అరిష్టం . అందువల్ల ఇన్‌కం లేని చిన్న దేవాలయాలు ఏవైతే ఉన్నాయో వాటిని పెద్ద దేవాలయాలకు అనుసంధానం చేయండి, అడాప్ట్ చేసుకొనేట్టు చేయండి. తిరుపతి, శ్రీశైలం, యాదగిరిగుట్ట వంటి పెద్ద దేవాలయాలకు చిన్న దేవాలయాలను అనుసంధానంగా చేసినట్లయితే కనీసం ధూప, దీప, నైవేద్యాలకు ఇబ్బంది ఉండదు, పూజారులకు కాస్తో కూస్తో జీతాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఆ ఆలోచన ఉందా, లేదా? ఇక మరొక విషయం ఏమిటంటే దేవస్థానాలకు సంబంధించిన ల్యాండ్స్ చాలా అమ్మారు. ఆ భూములు అమ్మడం ద్వారా వచ్చిన డబ్బుపై వచ్చే ఇంట్రెస్ట్‌తో దేవాలయాలను మెయింటెయిన్ చేయాలనేది అసలు ఉద్దేశం . కాని వాస్తవానికి అలా జరగడం లేదనేది వాస్తవం . ఇకనైనా దేవాలయాల భూముల అమ్మకం ద్వారా వచ్చిన డబ్బు డైవర్ట్ కాకుండా ఆ డబ్బుపై వచ్చే వడ్డీతో దేవాలయాలను మెయింటెయిన్ చేయడానికి చర్యలు తీసుకొంటారా?

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమమండ్రి): అధ్యక్షా, రాష్ట్రంలో దేవాదాయ శాఖ పరిధిలోకి రాని చిన్న చిన్న దేవాలయాలు ఉన్న మాట యాథార్థమేనా? కేవలం దాతల ఉదారతతో పూజారులకు జీతాలు చెల్లించి, ధూప,దీప, నైవేద్యాలు పెడుతున్న ఆ దేవాలయాలను కూడా దేవాదాయ శాఖ పరిధిలోకి తేవాలని ప్రయత్నం జరుగుతున్న విషయం యధార్థమేనా? ఇప్పటికే దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న అనేక దేవాలయల నిర్వహణ అక్కడి ఇ.ఓ. ల వల్ల లోపభూయిష్టంగా ఉన్న పరిస్థితులలో దాతల ఉదారతతో నడుస్తున్న చిన్న దేవాలయాలను తీసుకోకుండా ఉంటారా? రాజమండ్రి నగరంలో వైశ్య సేవా సదన్ అధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేకంగా ఒక సంస్కృత కళాశాల నడుస్తున్నది. దానిని దేవాదాయ శాఖ పరిధిలోకి తేవాలని చెప్పడం వల్ల దాతలు ఇచ్చే సహాయాన్ని నిలిపివేసారు. దానిని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకురాకుండా చూడండని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : అధ్యక్షా, దాదాపు 24 వేల దేవస్థానాలలో ఉండేటటువంటి అర్చకుల దయనీయమైన పరిస్థితి గురించి మీద్వారా సభ దృష్టి కి తీసుకురాదలచుకొన్నాను. ఆగమ శాస్త్రం నేర్చుకొని, వేద మంత్రాలు చదివేవారు ఈ మాదిరిగా బాధలు పడడం ఎంతవరకు సమంజసమని మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. అదేవిధంగా 25 వేల రూపాయిత ఆదాయం ఉండే 6-డి టెంపుల్స్‌ను అర్చకులపరం చేయబోతున్నారా, అర్చకుల నిర్వహణ కోసం వాటిని ఉంచబోతున్నారా అని మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగున్నాను. ఆనాడు అన్నమాచార్యులు పాపపుణ్యాల గురించి భక్తితో పాడుకొన్నారు, కాని ఈరోజు మంత్రిగారు తీసుకొంటున్న చర్యలవల్ల అర్చకులు బాధతో పాడుకొనే పరిస్థితి ఏర్పడింది. దేవాలయాలలో 10 వేల మంది అర్చకులు ఉంటే 5 వేల మందికి మాత్రం పే స్కేలు ఇస్తున్నట్టు తెలిసింది, అది ఎంతవరకు వాస్తవం అని అడుగుతున్నాను. అదేవిధంగా 34 వేల దేవాలయాలలో 32 వేల దేవాలయాలు ఆర్థికంగా క్షీణించిన మాట కూడా వాస్తవమేనా అని అడుగుతున్నాను.

ఉ. 10.50

శ్రీమతి హైమవతీ దేవి, శోభ: రాష్ట్రంలో గల చిన్న దేవాలయాలకు ఇ.వొలను ఇచ్చారు. తక్కువ ఆదాయం వచ్చే దేవాలయాలలో ఆదాయం బట్టి కాకుండా, వారి గ్రేడ్స్‌ను బట్టి శాలరీస్ ఇస్తున్నారు. మా నియోజక వర్గంలోని పుణ్యగిరి దేవాలయంలోను, ఇంకా ఇతర చోట్ల ఇ.వొలను ఇస్తున్నారు. పుణ్యగిరి దేవాలయానికి సంబంధించి వచ్చే ఆదాయం రు. 1 లక్ష వరకూ ఉంది. ఇ.వొ జీతం రు. 10 వేలు నెలకు ఉంటుంది. అంటే ఇ.వొ జీతానికే ఆ ఆదాయం పోతుంది. కనుక రెండు, మూడు దేవాలయాలకు సంబంధించి ఒక ఇ.వొను ఇచ్చే ప్రతిపాదన చేస్తారా?

శ్రీ డి. శివరామరాజు: మేడమ్, రాష్ట్రంలో 33,577 ఇన్‌స్టిట్యూషన్స్ ఉన్నాయి. వాటిలో 185 మఠాలు, ధర్మాదాయ సంస్థలు 2, ఇవి కాక 6-ఎకు సంబంధించినవి 172 టెంపుల్స్ ఉన్నాయి. 172 టెంపుల్స్ రు. 5 లక్షలకు పైబడి ఆదాయం వచ్చేవి.6-బి క్యాటగిరీకి సంబంధించినవి 1250 టెంపుల్స్ ఉన్నాయి. ఇవి రు. 50 వేల నుంచీ రు. 5 లక్షల లోపు ఆదాయం వచ్చేవి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: మేడమ్ ఇది రిలెవెంటా?

శ్రీ డి. శివరామ రాజు: సమాధానం చెప్పాలా, వద్దా, ఏంటంది?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: మంత్రిగారూ కోపం వద్దండీ. దేవాదాయ మంత్రిగారికి కోపం రాకూడదు.

శ్రీ డి. శివరామ రాజుః అందరికీ సమాధానం చెప్పాలి కదా? చెబుతున్నాను. వివేకానంద రెడ్డిగారిది మూడవ స్థానం. 1, 2 స్థానాల తరువాత మూడవ స్థానం వస్తుంది. ఇది అందరి సభ్యులకు కావలసింది. అందరి కోఆపరేషన్ కావాలి. పవిత్రమైన ఈ శాఖ అపవిత్రం అయిపోతోందనే దానితో నేను కూడా ఒప్పుకుంటాను. మనందరం కలిసి దీనిని సరిచెయ్యాలి. దేవుడి పెళ్లికి అందరూ పెద్దలే అనే రకంగా పోయింది. 31,968 దేవాలయాలకు సంబంధించినది. 'సి' క్యాటగిరీకి సంబంధించి, ఆదాయం తక్కువ గల దేవాలయాలు అంటే రు. 5 వేలకు తక్కువ ఉన్న దేవాలయాలు 27,888 ఉన్నాయి. అట్లాగే రు. 25 వేల లోపు గలవి రు. 2,267 ఉన్నాయి. రు. 25 వేల నుంచి రు. 50 వేల వరకూ ఉన్నవి 1814 దేవాలయాలున్నాయి. రు. 50 వేల నమంచి రు. 1 లక్ష వరకూ ఆదాయం ఉన్నవి 1264 ఉన్నాయి. రు. 1 లక్ష దాటినవి 344 దేవాలయాలున్నాయి. రకరకాలైన ప్రశ్నలకు వరుసగా సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేస్తాము. ప్రభుత్వం నుండి తీసివేయడానికి వీలు లేదని సదుద్దేశంతో చెప్పారు. తీసివెయ్యము. రిజిస్టర్ చేసుకుంటే శ్రేయోనిధి కింద సహాయం చెయ్యడానికి వాటికి అర్హత వస్తుంది. ఎంతో కొంత సహాయం చెయ్యాలంటే ఆ పరిధిలోకి రావాలి. రు. 5 వేల వరకూ ఆదాయం గలవి 27,888 ఉన్నాయి. వివేకానంద రెడ్డిగారు చెప్పారు. ఈ సంఖ్యను ఇంకా కొంత పెంచి, లోకల్‌గా భక్తులు, అర్చకులను పోషించుకుంటే, ఇంకా ఏదయినా ధన సహాయం చెయ్యడానికి శ్రేయోనిధి నుంచి అవకాశం కల్పిస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నాము. ఆ ఆలోచన వల్ల అర్చకులకు ఏదో కొంత భృతి కనీసం రు. 3 వేల వరకూ ఇచ్చే ఆలోచన ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు దీనికి గాను ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తున్నారు. రు. 5 వేల లోపు ఆదాయం గల వాటి నుంచి కంట్రిబ్యూషన్ వసూలు చెయ్యడం లేదు. రు. 5 వేలు దాటి రు. 50 వేల వరకూ ఆదాయం గల దేవాలయాలకు అడ్మినిస్ట్రేషన్ కంట్రిబ్యూషన్ 12 శాతం వసూలు చేస్తాము. రు. 50 వేల నుండి పైన ఆదాయం గల వాటికి 15 శాతం ఫండ్‌ను వసూలు చేస్తాము. దానికి తోడు రు. 50 వేలు దాటిని వాటికి 3 శాతం సి.జి.ఎఫ్ వసూలు చేస్తాము. ఈ కలెక్షన్ రు. 5 వేలకు పైబడి, రు. 25వేల వరకూ ఇన్‌కం వచ్చే దేవాలయాలకు 12 శాతం కలెక్షన్‌ను తప్పించి, ఆ డబ్బు అక్కడ గల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఉండే వారికి, వేరే వారికి రిట్రెంచ్‌మెంట్ లేకుండా, వారిని ఇతర దేవాలయాలకు సర్ది, ఆ డబ్బును అక్కడే ఖర్చు చేసుకునేట్లుగా అర్చకుడు, ఫౌండర్ ట్రస్టీ ఎవరయినా ఉంటే, వారి ఆధీనంలోనే అంటే సాయిబాబా, అయ్యప్పగుడి పద్ధతిలో నడవడానికి కమీషనర్ ఆలోచించి ఒక ప్రతిపాదన పంపారు. అడ్మినిస్ట్రేషన్, సి.జి.ఎఫ్‌లో కూడా కట్ చేసి, 19 శాతం నుండి 15 శాతానికి, 15 శాతం ఇచ్చేది 12 శాతానికి తగ్గించి, రాష్ట్రం మొత్తం మీద కంట్రిబ్యూషన్ ఫండ్‌ను తగ్గించి, ఆ మూడు శాతాన్ని సి.జి.ఎఫ్‌కు కలిపి, సి.జి.ఎఫ్ ద్వారా ఎమౌంట్‌ని పెంచిచాలని ఉద్దేశం.శ్రేయోనిధికి ఎంతో మంది శాసన సభ్యులు కూడా లక్షలాది రూపాయలు రెనొవేషన్‌కి గాను ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు రు. 20 కోట్లు ...

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః విఆర్ఎస్ గురించి చెప్పండి.

శ్రీ డి. శివరామరాజుః అర్చకుల విషయంలో వారి కంటే మాకు ఎక్కువ బాధ ఉంది. గుడి తరువాత అర్చకులే. ఇ.వొ కాదు, కమీషనర్ కాదు, మంత్రి కాదు. గర్భగుడిలోకి వెళ్లడానికి అర్చకుడికే అర్హత ఉంటుంది. అటువంటి అర్చకుల కడుపు కాలుతోంది. అది తీరుస్తాము. తీర్చడానికి మీ అందరి సహకారం కావాలి. టెనెన్సీ యాక్ట్‌లో ఓపెన్‌గా పాట పెట్టి వచ్చే ఆదాయం ధూప దీప నైవేద్యాల కోసం, అర్చకులకు కొంత వేతనం పెంచి, రు. 3 వేల వరకూ పెంచాలనే ఆలోచన చేస్తున్నాము. అందరూ సహకరిస్తే, ఇది తప్పకుండా సఫలీకృతం అవుతుంది. దేవుడి ఆస్థి కాపాడడానికి సభ్యులందరి సహకారం కావాలని కోరుతున్నాను. ఎట్టి పరిస్థితిలోను అర్చకులను తీసివెయ్యము. నేను వాగ్దానం చేస్తున్నాను. సక్రమంగా జరిగే వాటి జోలికి పోము. అక్రమాలు జరుగుతుంటే తప్పకుండా ఎంక్వయిరీ చేసి న్యాయమయిన పరిస్థితి కల్పిస్తాము. ఇది పవిత్రమయినవ శాఖ. అపవిత్రత విధానాలు పోవాలంటే సభ్యులంతా సహకరించాలని కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ః క్వశ్చన్ అవర్ అయిపోయింది. జీరో అవర్.

మ. 11.00

## జీరో అవర్

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, అనాదిగా సాంప్రదాయ వస్త్రాల తయారీలో పేరెన్నిక గల వెంకటగిరి చేనేత కార్మికులు సమస్యల గురించి సభ దృష్టికి తెస్తున్నాను. నెల్లూరు జిల్లాలో సుమారు 25 వేల మగ్గాలున్నాయి. వాటిపై జీవనాధారం చేస్తున్న వారు ఉన్నారు. మంచి నైపుణ్యంతో చీరెలు నేసే వారు, మార్కెటింగ్ సౌకర్యం లేక, నేసిన వస్త్రాలకు, సరైన గిట్టుబాటు ధర రాక ఇబ్బందులు పడుతున్నారు. మాస్టర్ వీవర్స్ వద్ద సరిగ్గా అమ్ముడు పోక, కార్మికులకు సరైన పనిలేక ఇబ్బంది పడుతున్నారు. విదేశాలను సైతం ఆకర్షిస్తున్న పంజాబీ డ్రెస్ మెటీరియల్స్ విషయంలో సమున్నత స్థానం కోసం ప్రయత్నిస్తున్నారు. చేనేత కార్మికులకు స్టాండ్ మగ్గాలు అందుబాటులో లేక, ఆర్డర్‌కు తగిన స్టాక్ తయారు చెయ్యలేక, ఆర్థిక స్థోమత లేక, వర్షాలకు మగ్గాల గుంటలలో నీరు చేరి, పనికి ఆటంకం కలుగుతోంది. ప్రభుత్వపరంగా స్టాండ్ మగ్గాలు కొనుగోలు చేసుకోడానికి ఆర్థిక సహాయం కల్పించాలని మనవి చేస్తున్నాను. చెన్నయ్ చేనేత కార్మికులు ఈ మగ్గాలను ఉపయోగించి డిమాండ్‌కు తగిన సరుకు సరఫరా చేస్తున్నారు. కానీ వెంకటగిరిలో కేవలం ఇద్దరి వద్ద మాత్రమే ఈ మగ్గాలు ఉన్నాయి. మిగతా వారికి కూడా లోన్స్ ఏర్పాటు చెయ్యాలి. చేనేత పని వారికి చేనేత పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు గతంలో ఆదేశాలు చేసిన మీదట ఈ కార్యక్రమం మీద త్వరగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వెంకటగిరి చేనేత కార్మికులు నాలుగు సార్లు రాష్ట్రపతి అవార్డులు కూడా పొందారు. వారి నైపుణ్యతకు ఇది గీటురాయి. అటువంటి చేనేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని, వారికి అవసరమయిన ఫించను మంజూరు చేసి, కావలసిన సహాయం చేయ్యడానికి, మార్కెట్ సౌకర్యం కలుగచేసి, చేనేత పరిశ్రమకు తిరిగి ప్రాణం పొయ్యాలని గతంలో కూడా జీరో అవర్‌లో ప్రస్తావించాను. కానీ జీరో అవర్‌లోప్రస్తావించాను కనుక మంత్రిగారు జీరో పర్సంటే చర్య తీసుకున్నారు. నాకు ఎటువంటి సమాధానం రాలేదు. ఇప్పటికయినా మంత్రిగారు స్పందించి, అన్ని విధాలుగా సహాయ పడాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రమోహ న్ రెడ్డి: గౌరవ సభ్యురాలు చెప్పినవి పూర్తిగా నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి పంపుతాను.

(ఇంటరప్షన్స్)

నూటికి నూరు పాళ్లు చర్య తీసుకుంటాము.

پریم سنگھ راٹھوڑ۔ ادھیکش مہادیو حیدرآباد شہر 400 سال سے زیادہ اتھیاسک پرانا شہر ہے۔ ادھیکش مہادیو آج یہاں پر میونسپل کارپوریشن کو چار بار کلین اینڈ گرین کا ایوارڈ ملا ہے ادھیکش ہمادیو لیکن اس کے باوجود ایسا لگتا ہے اوپر سے چاندی کا ورق ہے اور اندر سے گندگی کا ڈھیر۔ جو واٹر ورکس کا ڈپارٹمنٹ ہے ادھیکشا وہ ٹائم کے اوپر ڈرینج نہیں ڈالتا ہے' پانی نہیں ملتا ہے اور میونسپل کارپوریشن کے پاس پیسے ہیں۔ پہلے جو ہے ادھیکش مہادیو آپ دھیان دے رہے ہیں جیسی بات ہے یہ ڈرینج ووستھا میونسپل کارپوریشن کے پاس تھی آج میونسپل کارپوریشن ہیلتھ اور ٹرینیشن بھی دیکھتا ہے' اسٹارم واٹر ڈرین بھی دیکھتا ہے۔ ادھیکشا اور یہ پبلک کا پیسہ ہے ادھیکشا دوسری طرف سڑکیں ڈالی جاتی ہیں ادھیکشا یہ سڑکیں پانی ہے پھر بھی ڈال دیتے ہیں پھر توڑنی پڑتی ہیں۔ پبلک کا پیسہ خراب ہوتا ہے اسٹارم واٹر ڈرینج میں مل جاتا ہے اور پانی کی لائن سے پانی خراب ہوجاتا ہے۔ مشکل سے ایک گھنٹہ پانی آتا ہے ادھیکش مہادیو اس میں آدھا گھنٹہ پولوشن کا پانی آتا ہے۔ پولوشن کے نام پر جگہ جگہ پر گڈھے کھودے جاتے ہیں ادھیکشا جس سے ہیلتھ خراب ہوتی ہے۔ میں آپ کے دورا آدرنی کھیا منتری سے نویدن کرتا ہوں حیدرآباد میٹرو واٹر اینڈ سیوریج بورڈ کو ایم۔سی۔ایچ کے اندر ملادیں کیوں کے ایم۔سی۔ایچ کے پاس پیسہ بھی ہے اور کریسل ریٹنگ بھی ہے اور کلین اور گرین حیدرآباد شہر ایسا رہے ان کے اُدیش ہے۔ ادھیکش مہادیو آپ دیکھئے شہر کے بڑے بڑے سڑکوں پر جاتے ہیں تو سب جو اچھا لگتا ہے' آپ کو میرے کو دوسرے پرانت سے ودیشی لوگوں کو لیکن پرانی بستی کے گلیوں کے اندر پوری پلاننگ نہیں ہے اور لوگوں کی زندگی خراب ہو رہی ہے۔ ایک بار اور میں کھیا منتری جی سے پرارتھنا کرتا ہوں کے حیدرآباد میٹرو اینڈ سیوریج بورڈ کو ایم۔سی۔ایچ کے اندر ملا دیں۔

---

శ్రీ బి.వి. మోహన్ రెడ్డిః తగిన చర్య తీసుకుంటాము.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, తమరి ద్వారా ప్రస్తావించే అంశం దళితులకు సంబంధించి ఉద్యోగాలలో రిజర్వేషన్‌కు సంబంధించినది. ఇప్పటికే 85వ రాజ్యాంగ సవరణ ప్రకారం దళితులకు ఎస్.సి, ఎస్.టి ఉద్యోగులకు ప్రత్యేకంగా ఉద్యోగాలలో రిజర్వేషన్ ఇవ్వాలనేది ఉంది. పత్రికలలో చూస్తున్నాము. అదనపు డైరెక్టర్లు, డెప్యూటీ డైరెక్టర్లు, డైరెక్టర్ల పోస్టులు మూడు లోపే ఉంటాయి ఏ శాఖలోనయినా సరే. అయిదు ఉంటేనే రిజర్వేషన్ అన్నట్లూ వచ్చింది. ఇవే కీ పోస్టులు. వడ్డించే పోస్టులు.. వడ్డించే వారు మనవారయితే కడ బంతిలో కూర్చున్నా ఇబ్బంది ఉండదు. ఇటువంటి వాటిలో దళితులకు రిజర్వేషన్ లేకుండా చేస్తే ఎట్లా న్యాయం అవుతుంది? వారి కాన్‌స్టిట్యూషనల్ రైట్‌ను వయొలేట్ చేస్తున్న పరిస్థితి ఉంది. ఇది జరగడానికి వీలు లేదు. జరిగితే అన్యాయం జరుగుతుంది. ఇప్పటికే 15 శాతం రిజర్వేషన్ ప్రకా౦ం ఎస్.సిలకు క్లాస్-4లో ఎల్.డి.సి, యు..డి.సిలలో ఉంది. మిగతా వాటిలో లేదు. ఎస్.టిలకు 6 శాతం ఉంది. క్లాస్-4లో తప్ప మిగతా వాటిలో లేదు. న్యాయస్థానాలకు పోతే న్యాయ దేవత పైన చూడనే చూడదా. ఈ పరిస్థితి ఉంది. 1976లోనే పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు ఒకలిస్ట్ తయారు చేశారు. డాక్టర్లకు సంబంధించి చేశారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు సంబంధించి ఎస్.సి, ఎస్.టి, బి.సిలను ఫిక్స్‌అప్ చేస్తే, 14ను వదిలి పెట్టి 1425 పోస్టును ఫిలప్ చేశారు. ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. రిజర్వేషన్ అమలు చేసే విషయంలో ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ఎంతో ఆందోళనతో ఉన్న క్రింది వారు పైకి వచ్చే పరిస్థితి లేదు. ప్రైవెటైజేషన్ మంత్రంతో పోతున్నారు. దళితుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయకుండా, దళితుల ఆక్రోశం చవి చూడకుండా, ఖచ్చితంగా అమలు చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించి ప్రమోషన్స్‌లో కూడా రిజర్వేషన్ ఇవ్వాలని జి.వొ ఇచ్చాము. అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో రోస్టర్ పాయింట్స్‌ను పాటిస్తూ, రిజర్వేషన్ పాటించే అన్ని ఇన్‌స్టిట్యూషన్స్‌లో కూడా ఖచ్చితంగా అమలు చేసే విధంగా, హిస్టారికల్ అండ్ రెవెల్యూషనరీ జి.వొను రాష్ట్ర ప్రభుత్వం ఇష్యూ చేసింది.

డా. డి. శివరాంః నేను ప్రస్తావించే విషయం సెంట్రల్ గవర్నమెంట్‌ది. రు. 9 వేల కోట్ల ఆదాయం ఇస్తున్న పొగాకు రైతుల సమస్య. దయచేసి ఆర్థిక మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. గత వారం రోజులుగా ఆక్షన్ ప్లాట్‌ఫార్మ్‌లు సుమారుగా 22 ప్లాట్‌ఫార్మ్ లు బంద్ చేశారు. పొగాకు రైతులకు సరైన గిట్టుబాటు ధర లభించనందు వల్ల 6 ప్లాట్‌ఫార్మ్‌లు గత 15 రోజుల నుంచీ బర్ అయినాయి. ఈ రోజు నుంచీ మిగతావి కూడా క్లోజ్ అవుతున్నాయి. గుత్త వ్యాపారులకు, దళారులకు వదిలేస్తే, ఎట్లా? సెంట్రల్ గవర్నమెంట్ వీరి నుండి రు. 9 వేల కోట్లు తీసుకుంటోంది. వారికి నిమ్మకు నీరెత్తనట్లు లేదు. కానీ రాష్ట్రప్రభుత్వం నేరుగా కాకపోయినా, రైతులు ఆంధ్రలో వారు కనుక వారి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి జాగ్రత్త తీసుకునే అవసరం ఉంది. ఈ విషయంలో చాలా కాలంగా కోరుతున్నాము. ఎఫ్..సి.ఐ ఓపెన్ పాలసీ పెట్టాలి. మిగతా అన్నిటిలో అమలు చేస్తున్నారు. పొగాకు రైతులకు వ్యతిరేకంగా కేంద్రప్రభుత్వం చేపడుతున్న దాని పట్ల చాలా కాలంగా చర్చ జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని సార్లు కేంద్రాన్ని సంప్రదించినా కూడా ఫలితం కనిపించలేదు.

ఉ 11.10

రైతులు అందరూ ధరల స్థిరీకరణ గురించి అడుగుతున్నారు. రైతులు కట్టిన డబ్బుతో కట్టమని అడుగుతున్నారు. అలాగే ఆంధ్ర, కర్నాటక రైతుల మధ్య స్వల్ప వివాదం వస్తే టుబాకో బోర్డు అధికారులకు, ఛైర్మన్ గారికి ఇ.డి గారు శకుని పాత్రను చేసి ఆంధ్ర రాష్ట్ర రైతులకు అన్యాయం జరిగే విధంగా చేయడం జరిగింది. దాని మీద ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సరైన యాక్షన్ తీసుకుని ఇంటర్‌ఫియర్ కాకపోతే ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న రమారమి 17 లక్షల మంది రైతులకు అన్యాయం జరుగుతుంది. దయచేసి మంత్రి గారు పూర్తి స్థాయి చర్య తీసుకోవాలి. ఆంధ్ర రాష్ట్రం పొగాకు రైతులను పూర్తి స్థాయిలో ఆదుకోకపోతే చాలా నష్టపోతారు. చాలా కష్టతరమైన పరిస్థితి ఉంది. దీని పైన పూర్తి స్థాయిలో స్పందించి చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఈ వారం పది రోజులలో ఏదో ఒక విషయం తేల్చకపోతే రైతులు చాలా ఆందోళనకు గురి అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే వారు చాలా ఆందోళన చెందుతున్నారు.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు:– మేడమ్ స్పీకర్ టుబాకో రైతులు మార్కెటింగ్‌లో జరుగుతున్న విషయాలను గౌరవ సభ్యులు ప్రస్తావించారు. దానికి సంబంధించి సమగ్రమైన సమాచారం తెప్పించుకుని టుబాకో బోర్డు అధికారులను పిలిపించి అవసరం అయినప్పుడు గౌరవ శాసన సభ్యులను సంప్రదించి పరిష్కారానికి తగు చర్యలు నెను వెంటనే తీసుకుంటామని సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి. జైపాల్ యాదవ్:– అధ్యక్షా, నేను మాట్లాడే అంశం రాష్ట్ర గొర్రె కాపరులకు సంబంధించినది. రాష్ట్రంలో కురుమా యాదవులు ఈ గొర్రెలకు సంబంధించిన వృత్తుల పైన ఆధార పడి సుమారు కోటి ముప్పై లక్షల మంది ఈరోజు జీవనం కొనసాగిస్తున్నారు. వారందరూ కూడా సాంఘికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా చాలా వెనుకబడి ఉన్నారు. వారి కొరకు గౌరవ ముఖ్యమంత్రి గారు 1999 లో ఐఎస్‌డిపి రు.86 కోట్ల నిధుల కొరకు జీఓ విడుదల చేయడం జరిగింది. 2003 నాటికి మూడు సంవత్సరాల కాలంలో రు.86 కోట్లు వారికి ఉపాధి కొరకు ఖర్చు చేయాలి. అందులో కేవలం రు.2.00 కోట్లు మాత్రం విడుదల అయ్యాయి. దాని వల్ల ఎలాంటి ఉపాధి పథకాలు కాని షీప్ యూనిట్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇవ్వనందున వారందరూ కూడా ఈరోజు గ్రామాలను వదిలి వలస పోతున్నారు. చాలా ప్రమాదాలకు గురయ్యి చనిపోతున్నారు. 559 జీ.ఓ గ్రేజింగ్ ల్యాండ్ కొరకు 5 ఎకరాలు ఇవ్వాలని ప్రభుత్వం జీఓ ఇచ్చినా ఏ మండలంలో కూడా జీఓ ఇంప్లిమెంట్ చేయలేదు. అదే విధంగా 1016 మండలాల్లో

చెట్లు కొట్టుకోవడానికి స్కీములో ఉన్నా జీఓ విడుదల చేయలేదు. సాగునీటి సంఘాలు అనుమతించడం లేదు. అదే విధంగా ఈ మధ్యలో పార్లమెంటులో ఎన్‌సిడిసి కి యాక్ట్ ఎమెండ్‌మెంట్ రావడం జరిగింది. షీప్ బ్రీడర్స్ కొరకు కేంద్ర ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు ఏ విధంగా నాబార్డ్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఉందో రు.100 కోట్లు ఇవ్వడానికి ఎమెండ్‌మెంట్ వచ్చింది. ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా షీప్ బ్రీడర్స్ కొరకు రు.100 కోట్లు తక్కువ వడ్డీతో రాష్ట్ర ప్రభుత్వానికి రావడానికి అవకాశం ఉంది. పశు సంవర్థక శాఖా మంత్రి గారు అందుకోసం ఆలోచించి వారికి పెద్ద సంఖ్యలో వీరికి సహాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ నిమ్మల కిష్టప్ప:- జైపాల్ యాదవ్ గారు చెప్పిన విషయం ఈ ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది.

## అర్జీల సమర్పణ

డా. కె. లక్ష్మణ్:- అధ్యక్షా, నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషనల్ సూపర్‌వైజర్స్ మరియు ఇన్‌స్ట్రక్టర్స్‌కు సర్వీస్ రెగ్యులరైజేషన్ గురించిన సమస్యకు సంబంధించి వారు పెట్టుకున్న పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ ఆర్. శ్రీనివాస్(మిర్యాలగుడా):- అధ్యక్షా, నాగార్జున సాగర్ ఎడమ కాలువ క్రింద ఉన్న చెరువులలో నీటిని నింపుట గురించి పెట్టుకున్న అర్జీని తమకు పంపుతున్నాను.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

డా. జి.చిన్నా రెడ్డి:- అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ పెన్షనర్లకు మూడు విడతలుగా డిఏని నిలిపి వేశారు. దానిని పునరుద్ధరించి సత్వరమే పే చేయాలని కోరుతూ పెట్టుకున్న అర్జీని తమకు పంపుతున్నాను.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

డా. జి. కుతూహలమ్మ(వేపంజేరి):- హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించినది. జూనియర్, డిగ్రీ కాలేజెస్‌లో వొకేషనల్ ల్యాబ్స్‌లో పని చేస్తున్న అటెండర్లకు జీతాలు ఇవ్వడం లేదు. వారు పెట్టుకున్న పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి:- అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలో రాళ్ల వర్షం పడి నష్టపోయిన రైతులకు కాంపెన్సేషన్ ఇవ్వాలని కోరుతూ పెట్టుకున్న పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

మేడమ్ స్పీకర్:- టీ విరామం కోసం 10 నిముషాల సేపు సభను వాయిదా వేస్తున్నాను.

(సభ ఉదయం 11.15 నిముషములకు టీ విరామం కోసం వాయిదా పడినది)

( సభ తిరిగి ఉ. 11. 30 ని. లకు సమావేశమైంది )
( గౌ . ఉప సభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు )

MR.DEPUTY SPEAKER: All papers are deemed to have been laid on the Table.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

1. A copy of the 32nd Annual Report and Accounts of Andhra Pradesh State Agro Industries Development Corporation Limited for the year 2000-2001, in compliance with Section 619(A) of the Companies Act, 1956.

## ప్రకటన
## కట్‌మోషన్స్ ప్రతిపాదించుట గురించి

MR.DEPUTY SPEAKER:I am to announce to the House that the Cut Motions to the Demands for Grants for Budget for 2003-2004 will be received upto 5.00 p.m. on Thursday, the 27th February, 2003.

## ప్రభుత్వ బిల్లు
## 2003, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమనిధి మరియు ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల గుమాస్తాల సంక్షేమనిధి (సవరణ) బిల్లు

DEPUTISING MINISTER FOR LAW AND COURTS(DR.N.JANARDHAN REDDY)): Sir, with your permission, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Advocates' Welfare Fund and the Andhra Pradesh Advocates' Clerks Welfare Fund (Amendment) Bill, 2003."

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Advocates' Welfare Fund and the Andhra Pradesh Advocates' Clerks Welfare Fund (Amendment) Bill, 2003."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

MR.DEPUTY SPEAKER: Now, let us take up the matter posted under Rule 304

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## రాష్ట్రంలో సార్వజనీన వ్యాధి నిరోధక కార్యక్రమము అమలు గురించి

డా జి ఉమ : స్పీకర్ సర్, యూనివర్సల్ ఇమునైజేషన్ ప్రోగ్రాం మీద మాట్లాడేందుకు నాకు అవకాశం కలిగించినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ, ఈనాడు జాతి అభివృద్ధికి, అభ్యుదయానికి ఆరోగ్యవంతమైన సమాజం ఎంతో అవసరం . దేశానికి, రాష్ట్రానికి ప్రగతి పరిణామాలు కలిగించడానికి ఆరోగ్యం ముఖ్యం . వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వారు హెల్త్ ఫర్ ఆల్, 2000 అని ఇచ్చింది . దేశంలో అత్యధిక శాతం పేదప్రజలు అంటువ్యాధుల బారిన పడడానికి కారణం, టీకాలు వేయించుకోకపోవడం, పౌష్టికాహారం తీసుకోకపోవడం, కలుషితమైన నీరు త్రాగడం వలన అనారోగ్యం పాలవుతున్నారు . రాష్ట్రప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా ఈ లక్ష్యానికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు పోతున్నాము . ప్రజల ప్రాధమిక ఆరోగ్య పరిరక్షణ, కుటుంబసంక్షేమం, మాతా శిశు సంక్షేమాన్ని పరిరక్షించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది . వెనుకబడిన వర్గాల ఆరోగ్యస్థితిగతులు మెరుగుపరచడానికి మారుమూల స్థాయిలో వైద్యసేవలు అందించడానికి కృతనిశ్చయంతో ముందుకు వెళుతున్నాము . అంటువ్యాధుల నిర్మూలన ద్వారా ఆరోగ్య పరిస్థితులు అభివృద్ధి చేయడానికి, ప్రస్తుత వ్యవస్థ పనితీరు మెరుగుపరచడానికి ఈ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది . గత 200 సంవత్సరాలలో ఇమ్యునైజేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చినా ఏ విధమైన పెద్ద మార్పులు లేకపోవడం, ఈనాడు మొట్టమొదటిసారిగా, 1970 నుండి స్మాల్‌పాక్స్ సమాజంలో లేని పరిస్థితి కలిగించుకున్నాము . టెక్నాలజీలో వస్తున్న మార్పులు వలన వ్యాక్సినేషన్ డబుల్ పంక్చర్ మెథడ్స్ ద్వారా ఆరోగ్య పరిస్థితులు ఎంతో మెరుగుపరచుకోగలుగుతున్నాము . 1974 లో ఎక్స్‌ప్యాండెడ్ ప్రోగ్రామ్ ఆఫ్ ఇమ్యునైజేషన్ ద్వారా పసిపిల్లలకు వస్తున్న టిబి గానీ, మీజిల్స్ గానీ, డిఫ్తీరియా, యుపి కాఫ్, టెటనస్, పోలియో బారి నుండి 5 సం . ల లోపు వయసున్న పిల్లలను మూడు వంతుల వారకు కాపాడుకునే పరిస్థితి మనం చూస్తున్నాము . 1970 నుండి 5 మిలియన్ల పిల్లలు ఈ వ్యాధిబారిన పడి మరణానికి గురైన పరిస్థితి ఈనాడు ఉంటే, ఈనాడు భారతదేశంలో ఇమ్యునైజేషన్ కార్యక్రమం పెద్దఎత్తున చేపట్టడం, యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం ద్వారా 1985 నుండి 85 శాతం శిశువులకు, నూటికి నూరు శాతం గర్భిణీ స్త్రీలకు టీకాలు ఇస్తున్నాము . ముఖ్యంగా దేశవ్యాప్తంగా 400 జిల్లాల్లో ఈ కార్యక్రమం చేస్తూ, 1992 నుండి 1998 వరకు ప్రొటెక్షన్ ఆఫ్ ఛైల్డ్ హెల్త్ ప్రోగ్రాం ప్రకటించాము . ఈనాడు రాష్ట్ర పరిస్థితి చూస్తే యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం పెద్దఎత్తున రాష్ట్రంలో చేపట్టి 6 వ్యాక్సిన్లను ఇవ్వడం జరుగుతున్నది . అన్నింటికంటే దేశంలో ఎక్కడలేని విధంగా హెపిటైటిస్ – బి వ్యాక్సిన్ రాష్ట్ర ప్రజానీకానికి అందించడానికి పెద్దఎత్తున మనం ముందుకు పోతున్నాము .

ఉ. 11.40

దానికి మన సహకారం మనం చేస్తున్నాము. పబ్లిక్ సెక్టార్‌లో 74 శాతం ఈ ఇమ్యునైజేషన్ జరిగింది. అలాగే ప్రైవేట్ సెక్టార్‌లో 23 శాతం జరిగింది. అయితే వీటి అన్నిటి కంటే ముఖ్యం 35 పడకల స్ట్రెంగ్త్ ఉన్న ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అలాగే 60 శాతం ఏదైతే ఈనాడు ప్రయివేట్ హెల్త్ కేర్ ఉన్నదో ఈ రంగంలో ఇమ్యూనైజేషన్ ప్రోగ్రామ్ మనము అందించగలుగుతున్నాము. ఈనాడు చూస్తే అట్టడుగున ఉన్నటువంటి వారికి, పేద ప్రజానీకానికి, ఈ సహకారాన్ని అందించాలంటే అటు రాష్ట్ర స్థాయిలో ఇటు జిల్లా స్థాయిలో అలాగే మనకు ఉన్నటువంటి పారా మెడికల్ స్టాఫ్ ANMs, Midwives వీరి ద్వారా ఆరోగ్య సేవలు అందించగలుగుతున్నాము. అన్నింటికన్నా ముఖ్యమైనది cold chain vaccine storage system. ఇవి మన రాష్ట్రంలో ఉన్నటువంటి ఆరోగ్య విధానాన్ని అవలంబిస్తూ దీనిని క్రింది స్థాయికి తీసుకెళ్తున్నాము. ఆరోగ్య కార్యకర్తలను అందరిని ఉపయోగించుకుంటూ మనం ముందుకు వెళ్తున్నాము. అయితే ఈనాడు మన రాష్ట్రంలో చూస్తే రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న పోలియో eradication programme మనం ఎంచుకున్న నాలుగు స్ట్రాటజీలను గమనిస్తే మొదటిది regular immunisation

programme కు వెళ్లడానికి నూటికి నూరు శాతం national immunisation days న మనం immunisation జరుపుతున్నాము. ఏదైతే ఈనాడు ఎక్యూట్ క్లాసిక్ పెరాలసిస్ మనం సర్వే చేస్తున్నాము. దాని ద్వారా 2000 సంవత్సరం నాటికి ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదంటే ఆరోగ్య రంగంలో మనం సాధించిన పెద్ద ఘన విజయంగా గుర్తుంచుకోవాలి. ఈ విషయం ఈనాడు national immunisation days ను మన రాష్ట్రంలో పాటిస్తున్నాము. ఇది 16 రౌండ్లు ఇప్పటికే మనం పూర్తి చేసుకొని ఈనాడు ఒక్క కేసు కూడా నమోదు చేసుకోని పరిస్థితి మన రాష్ట్రంలో వుంది.

హెపటైటిస్ - బి కి బిల్ అండ్ మిలిండా గేట్స్ ఫౌండేషన్ వారు మన రాష్ట్రంలో పెద్ద ఎత్తున చేపట్టిన కార్యక్రమం . దేశంలో ఎక్కడా కూడా లేదు. ఇది మన రాష్ట్రంలో మనం అవలంభిస్తున్న ఆరోగ్య విధానానికి అద్దం పట్టే విధంగా కనపడుతున్నది. ముఖ్యంగా ఈ రోజు పోలియో రహిత సమాజం ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ముందుకు వెళుతున్నాము. దానిని ఈ నాడు మనం క్రింది స్థాయిలో ఉన్న పేద ప్రజానీకానికి తీసుకు వెళ్లవలసిన బాధ్యత మనది. సామాజిక బాధ్యతగా తీసుకుని మనం ముందుకు వెళ్లాలి. ఈ నాడు చూస్తే మన రాష్ట్రంలో ఆరోగ్య రంగం కేవలం మానవ వనరుల అభివృద్ధికే కాక ఆరోగ్యాభివృద్ధి వైపు నడిపించే ఒక ప్రధాన యంత్రాంగం గ్రోత్ ఇంజిన్ గా అభివర్ణస్తు మనం ముందుకు వెళ్లాలి. అన్నిటికంటే ముఖ్యమైనది పుట్టిన ప్రతి బిడ్డను అంగవైకల్యం నుంచి కాపాడ వలసిన బాధ్యత మన అందరి పైన ఉంది. అటువంటి సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం, ఈ వైద్య రంగం చేస్తున్న కృషి ని ప్రత్యేకించి అభినందించాలి. అన్నిటికన్నా ముఖ్యంగా పల్స్ పోలియో కార్యక్రమం ఏదైతే ఉన్నదో బయోటెక్నాలజీలో తెస్తున్న మార్పులు . హెపటైటిస్ బి వ్యాక్సిన్ ఇస్తున్నాము. దీనిని సామాన్య ప్రజలకు పూర్తిగా ఉచితంగా ఇవ్వడానికి ఎన్.జీ.ఓస్ అసోసియేషన్ కాని బిల్‌గేట్స్ ఫౌండేషన్ ద్వారా వస్తున్న వాటిని 6 జిల్లాల్లో మనం పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం చేపడుతున్నాము. అన్నిటికన్నా మనకున్న మార్గదర్శకాలు ఇన్‌ఫ్యాంట్ అండ్ మోర్టాలిటీ రేటు 1000 లైవ్ బర్త్సుకు అంటే 65 శాతానికి తగ్గించాలనే ఆలోచన ఉంది. అలాగే మెటర్నల్ డెత్స్ ఏవైతే ఉన్నాయో 1000 లైవ్ బర్త్సుకి 1.54 శాతం ఉంటే ఈ నాడు మనం ఎంచుకున్న లక్ష్యం దీనిని 05 శాతానికి తగ్గించాలనే ఆలోచనా విధానంతో మనం ముందుకు వెళుతున్నాము.

అన్నిటికంటే మనం ఈనాడు ఇమీడియట్ ఆబ్జెక్టివ్ పెట్టుకున్నాము. లాంగ్ టర్మ్ ఆబ్జెక్టివ్స్ పెట్టుకుని ఈనాడు ముందుకు వెళుతూ, ముఖ్యంగా వాక్సిన్ ప్రివెంటబుల్ డిసీజెస్ ఏవైతే ఉన్నాయో వీటిని అన్నిటినీ నిర్మూలించడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమాలను అన్నిటినీ కూడా పెద్ద ఎత్తున ముఖ్యంగా స్లమ్ ఏరియాలోని వారందరికీ అందించే విధంగా చేస్తున్న కృషి ని నేను అభినందిస్తున్నాను. వీటి అన్నిటి ద్వారా మరణాల సంఖ్య తగ్గించుకోవచ్చు. వీటివల్ల పసిపిల్లలలో వస్తున్న ప్రొలాంగ్ సిక్‌నెస్‌ను మనం తగ్గించుకోవచ్చు. డిజెబిలిటీ కాని మార్బిడిటీ కాని ఏవైతే ఉన్నాయో అవి నిజంగా పసిపిల్లలలో రాకుండా కాపాడవలసిని బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఇటువంటి చర్యలు ఆరోగ్య విధానాలు అవలంభిస్తూ ముందుకు వెళ్తున్నటువంటి రాష్ట్రప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈనాడు తెస్తున్న జెనటిక్ ఇంజనీరింగ్ మాలుక్యులర్ బయోలజీలో కొత్త టెక్నాలజీస్ ద్వారా వస్తున్న వాక్సిన్ కాని సామాన్య మానవుడికి పేద ప్రజానీకానికి అందే విధంగా పెదఎత్తున చేపట్టాలని ఆకాంక్షిస్తూ వున్నాను. ఈరోజు ఇమ్యూనైజేషన్ ప్రోగ్రామ్ రాష్ట్రవ్యాప్తంగా మనం పెద్ద ఎత్తున చేపడుతూ పోలియో రహిత సమాజాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నాము. ప్రాంణాంతక వ్యాధులను నిర్మూలిస్తూ ముందుకు వెళ్లవలసిన బాధ్యత మన మీద వుంది. రాష్ట్రప్రభుత్వం వైద్య రంగంలో చేస్తున్న కృషి అవలంభిస్తున్న విధానాలు అభినందనీయం . ముఖ్యంగా ఆరోగ్య రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ధన్యవాదదాలు తెలియచేస్తున్నాను. ఈ విషయం పైన మాట్లాడడానికి నాకు చక్కటి అవకాశం కల్పించిన స్పీకరు గారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

''Healthy mind is needed for a healthy body and a healthy body is needed for a man to work in a proper way. That is what is our future in. ''

డా. కోడెల శివప్రసాద రావు:- అధ్యక్షా, ఈరోజు 304 నిబంధన క్రింద యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రామ్ గురించి చర్చించడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. డా. ఉమ గౌరవ శాసన సభ్యురాలు దీనిని గురించి కొన్ని వివరాలు చెప్పారు. Prevention is better than cure. సో, వ్యాధి వచ్చిన తరువాత వైద్యం చేయడం కంటే వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసకోవడం చాలా అవసరం . అందులో పబ్లిక్ హెల్త్‌లో పరిసరాల పరిశుభ్రత అదే విధంగా వాతావరణ కాలుష్యం నివారించడం ఆహారాన్ని జాగ్రత్తగా తీసుకోవడం ఇలాంటి విషయాలు గౌరవసభ్యులకు తెలుసు. అతి ముఖ్యమైన అంశం అది. To prevent a disease, immunisation is an important weapon. ముఖ్యమైన ఆయుధం . జబ్బులు రాకుండా, వ్యాదులు రాకుండా ఈ వాక్సిన్ తీసుకోవాలి. ఈ వాక్సినేషన్ total universal immunisation programme అంతా కూడా ముల్లును ముల్లుతో తీయాలనే ఆధారపడాలనే ఒక సిద్ధాంతం వుంది. ఏ క్రిములు వ్యాధి కారణాలు అవుతున్నాయో ఆ క్రిములను కొన్ని expermimental animals మీద ప్రయోగించి వ్యాధి వచ్చిన తరువాత ఆ కణాలను తీసి దాని ద్వారా వాక్సిన్ తయారు చేయడం జరుగుతున్నది. ప్రపంచంలో ఇది 200 సంవత్సరాల నుంచీ ప్రయోగ దశలో వుంది. కాని మంచి ఫలితాలు ఇవ్వలేదు. ఆరోజులలో వున్నటువంటి పరిస్థితులు ఏవైతే వున్నాయో వాటిలో ఈరోజు వున్న వాక్సిన్ పరిస్థితి కూడా ఒకటి. చాలా సంవత్సరాల క్రితం చాలా తీవ్రమైన వ్యాది small-pox. కొన్ని లక్షలమంది దీని వలన ప్రాణాలు పోగొట్టుకునేవారు. కొన్ని అనర్థాలు వచ్చి వేల మంది లక్షల మంది అందవికారంగా తయారయ్యేవారు. మసూచిని ఈ వాక్సిన్ ద్వారా కంట్రోలు చేయగలిగారు. small-pox ను totalగా eradicate చేయడానికి ఈ వాక్సిన్ వల్ల అవకాశం కలిగింది అని తెలియచేసుకుంటున్నాను. అనేక ప్రయోగాల తర్వాత శుద్ధి చేసిన వాక్సిన్‌ను చాలా రోజులు నిలువ చేుకొని ఆ వ్యాధి వచ్చినప్పుడు eradication కు ఈ వాక్సిన్‌ను ఉపయోగించుకొనేవారు. ఈ తీవ్రమైన వ్యాధిని నిర్మూలించిన ఉత్సాహంతో World Health Organisation ఒక మంచి పథకం తీసుకుంది.

ఉ 11 . 50

2/3 rds of vaccinations in our State are taking place through public sector. సమాజంలో వున్న ముఖ్యమైన వ్యాధులు, క్షయ, ఆటలమ్మ, కంఠవాపు, కోరింతదగ్గు, ధనుర్వాతం, పోలియో వంటి 6 వ్యాధులకు ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని విస్తరించడం, ప్రపంచ దేశాలలో కూడా ఈ వ్యాధులను నిర్మూలించండం ఒక పనిగా చేపట్టారు . ఈ వ్యాధులతో 5 సంవత్సరాల లోపు పిల్లలు సంవత్సరానికి 50 లక్షల మంది చనిపోతున్నారు . వ్యాక్సినేషన్ విజయవంతంగా చేస్తే మినిమం ఇందులో సగం చావులు ఆపవచ్చు అనే సిద్ధాంతం మీద ఈ వ్యాక్సినేషన్ తయారుచేశారు . వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఈ కార్యక్రమం తీసుకుని ప్రపంచదేశాలలో 1990 వరకు ఛాలెంజ్‌గా తీసుకుని వ్యాక్సినేషన్ అమలుచేస్తే, చిన్నపిల్లల మరణం రేటును అరికట్టడానికి అవకాశం ఉంటుందని చెప్పడం జరిగింది . దీనిలో భారతదేశంలో కూడా యూనివర్సల్ ఇమ్యునైజేషన్ కార్యక్రమం 1985 లో ప్రారంభించారు . ఇందులో 5 సం . ల లోపు పిల్లలు 85 శాతం, గర్భిణీ స్త్రీలకు 100 శాతం దీనిని అందించడం జరిగింది . ఇందులో వ్యాక్సినేషన్‌కు ఆంధ్రప్రదేశ్‌లో ఒక ప్రోగ్రాం తీసుకున్నాము . ఈ 6 వ్యాధులకు సంబంధించి మన రాష్ట్రంలో ప్రాధాన్యత ఏమిటంటే, పబ్లిక్ సెక్టారులో వ్యాక్సినేషన్ ఎక్కువగా తీసుకుంటున్నాము . ఇందులో మూడవ వంతు ప్రైవేటుసంస్థల, హాస్పిటల్స్ ద్వారా జరుగుతున్నది . హాస్పిటల్స్ గానీ పడకల సంఖ్య గానీ గ మనించినపుడు ముడింట రెండువంతులు పేషెంట్లు గాన, పడకలు గానీ ప్రైవేటు హాస్పిటల్స్‌లో వున్నాయి . ప్రభుత్వరంగంలో మూడవ వంతు మాత్రమే ఉన్నప్పటికీ ప్రభుత్వం కార్యక్రమంలో ఎక్కువ జోక్యం చేసుకుని ఎక్కువగా సేవలు అందించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను . పబ్లిక్ హెల్త్ సెక్టారులో ప్రభుత్వం మూడంచెల విధానం ద్వారా ఈ ఇమ్యునైజేషన్ ఇస్తున్నారు . మొదటిదశలో ప్రైమరీ హెల్త్ సెంటర్లు సబ్ సెంటర్ల ద్వారా ఈ కార్యక్రమం చేస్తున్నారు . రెండవదశలో ఏరియా హాస్పిటల్స్, ఎ పి వైద్య విధాన పరిషత్ క్రింద వున్న 170 హాస్పిటల్స్‌లో, మూడవదశలో జిల్లాస్థాయిలో టీచింగ్ హాస్పిటల్స్ ద్వారా కార్యక్రమం చేపడుతున్నాము . దీనిలో కంట్రోల్ మొత్తం రాష్ట్రస్థాయిలో కమీషనర్, ఫ్యామిలీ వెల్ఫేర్, జిల్లాస్థాయిలో డిఎం అండ్ హె‌చ్ వో,

పిహెచ్‌సి లెవెల్లో డాక్టర్లు గానీ, , గ్రామస్థాయిలో ఆగ్జిలరీ నర్సులు, మిడ్‌వైఫ్స్ ద్వారా కార్యక్రమం చేయడమే కాకుండా, వ్యాక్సినేషన్ చేయించుకున్నందువలన వచ్చే ఉపయోగాలు, చేయించుకోకపోతే కలిగే నష్టాలు , పిల్లలను కాపాడుకునే అంశాలు ప్రజలలో అవగాహన కలిగించి, చైతన్యవంతం చేయడం, రెగ్యులర్‌గా ప్రతి బుధవారం, శనివారం గ్రామస్థాయిలో ఈ వ్యాక్సినేషన్ చేయడం ప్రత్యేకమయిన విషయం . కాకపోతే వ్యాక్సినేషన్ సరైన ఫలితాలు ఇవ్వకపోవడానికి, ఇవ్వడానికి కారణం ఇది జాగ్రత్తగా స్టోర్ చేయడం, ట్రాన్స్‌పోర్ట్ చేయడం, మంచి పద్ధతిలో ఇమ్యునైజ్ చేయడం వలన ఉపయోగపడుతుంది . వ్యాక్సినేషన్ రాష్ట్రస్థాయిలో కొన్ని సెంటర్లలో ప్రొక్యూర్‌చేసి రీజనల్ స్థాయిలో 6 సెంటర్లను ఏర్పాటుచేసి ట్రాన్స్‌పోర్టు చేస్తున్నాము . జిల్లా స్థాయి నుండి ఆ సెంటర్లకు ట్రాన్స్‌పోర్ట్ చేసి, అక్కడ నుండి పిహెచ్‌సి లకు, సబ్ సెంటర్లకు, గ్రామస్థాయికి, వ్యాక్సినేషన్ క్వాలిటీ చెడకుండా ట్రాన్స్‌పోర్ట్ చేయడమే కాకుండా వ్యాక్సినేషన్ ఇచ్చే సిబ్బంది కూడా సరైన శిక్షణ పొంది తద్వారా మంచి ఫలితాలు పొందాలనే ఉద్దేశ్యంతో వారికి ట్రైనింగ్ ఇప్పించే ప్రయత్నం చేస్తున్నాము . ఒక వ్యాక్సినేషన్ షెడ్యూలు చూస్తే బిసిజి, పోలియో వ్యాక్సినేషన్ క్షయ, పోలియో రాకుండా కాపాడుతుంది . 6, 10, 15 మాసాలలో డిపిటి, మూడు డోసులు, పోలియో, మూడు డోసులు, హెపిటైటిస్– బి మూడు డోసులు డిప్తీరియా 9, మీజిల్స్‌కు సంబంధించి డోసు చిన్నపిల్లల్లో ఆటలమ్మ రాకుండా అరికట్టగలుగుతుంది . ఇవి కాకుండా డిపిటి, పోలియో బూస్టర్స్ గర్భిణీలకు ఇస్తాము . దీనితో పోలియో రాకుండా శాశ్వత పరిష్కారం వస్తుంది . 5, 10, 16 సం లలో, వ్యాక్సినేషన్ ఇస్తే డిప్తీరియా, టెటనస్ గానీ రాకుండా శాశ్వతంగా పరిష్కరిస్తాము కాబట్టి ఈ రకమైన షెడ్యూలు ఏర్పాటుచేశాము . ఈ విధంగా ప్రతి వ్యాక్సినేషన్‌కు సంబంధించిన వివరాలు అందరికి అవగాహన కలిగేవిధంగా చూడాలి . నాకున్న అనుభవం ప్రకారం, నేను ప్రాక్టీసు చేసేరోజుల్లో 5 సం . లలోపు పిల్లలు తీవ్రమైన జ్వరం వచ్చి రెండు రోజులలో పక్షవాతం వచ్చి మరణించడమో, కాళ్లు, చేతులు చచ్చుబడడమో, ఆ విధంగా కొన్ని వేల మందిని నష్టపోయిన కుటుంబాలను చూడడం జరిగింది . దీనిని నివారించడం కోసం పల్స్ పోలియో కార్యక్రమం తీసుకున్నాము . మన రాష్ట్రంలో రెగ్యులర్ పోలియో ఇమ్యునైజేషన్, నేషనల్ ఇమ్యునైజేషన్ బేసిస్ క్రింద తీసుకుని చేస్తున్నాము . నేషనల్ ఇమ్యునైజేషన్ బేసిస్ అంటే, సంవత్సరాకి రెండు పర్యాయాలు ఈ కార్యక్రమం తీసుకుని వ్యాక్సినేషన్ ఇవ్వడం వలన పూర్తిగా పోలియో ఎరాడికేట్ అవుతుంది . మన రాష్ట్రంలో ఇప్పటివరకు నేషనల్ ఇమ్యునైజేషన్ క్రింది 18 సార్లు ఇప్పటివరకు ఈ కార్యక్రమం చేశాము . మొదటిసారికి ఇప్పటికీ తేడా స్పష్టంగా ఉంది . ప్రజలలో ఏవేర్‌నెస్ పెరిగింది . మనం చేసిన ప్రచారం కూడా సత్ఫలితాలను ఇస్తున్నది . 1995 లో చేసిన క్యాంపులలో 56 లక్షల 52 వేల మంది దీనిని ఉపయోగించుకుంటే, ఇటీవల ఫిబ్రవరి 9వ తేదీన 1 కోటి 9 లక్షల మంది ఉపయోగించుకోవడం జరిగింది . ఈ 6 వ్యాధులను నివారించే వ్యాక్సినేషన్ మాత్రమే కాకుండా కొత్తగా హెపటెటిస్ బి 12 జిల్లాల్లో ప్రవేశపెట్టాము . ఈ సంవత్సరం హెపిటైటిస్ బి వ్యాక్సినేషన్ చేయవలసి ఉండగా కోర్టు లిటిగేషన్ వలన కొన్ని ఇబ్బందులు వచ్చాయి . ఈ విషయంలో ఫ్లోర్ లీడర్లందరి సహకారం కోరుతున్నాను . రేపు సమావేశం ఏర్పాటుచేశాము . అందులో వారి సలహాలను తీసుకుని, ఇందులో డిలే జరగకుండా కంటిన్యూగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అనుకుంటున్నాము . 10 సంవత్సరాల లోపు పిల్లలు జపాన్ ఎన్‌సెఫిలైటిస్ ( మెదడువాపు ) వ్యాధి బారిన పడి మరణం, లేక మానసికంగా అంగవైకల్యం కలుగుతున్న పరిస్థితిలో కొన్ని జిల్లాలో మెదడువాపుకు సంబంధించి ఎక్కువ కేసులు నమోదైన దానిని దృష్టిలో పెట్టుకుని ఆ జిల్లాలయిన కర్నూలు, అనంతపూర్, ప్రకాశం, వరంగల్, నల్గొండ, గుంటూరు, కడప, కృష్ణా, చిత్తూరు, మహబూబ్ నగర్, కరీంనగర్ వాటికి సంబంధించిన వ్యాక్సిన్‌ను ఇవ్వడం జరుగుతున్నది . మొట్టమొదటిసారిగా, మన రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుండి పోలియోకు సంబంధించి ఒక్కకేసుకూడా నమోదు కాలేదు అనేది మనం గర్వించదగిన విషయం . కొన్నివేల మంది బిడ్డలకు మరణం, అంగవైకల్యం రాకుండా కాపాడగలిగాము . Ours is Ithe first State in the country which is declared as Polio free State. Ours is the first State to include Hepatitis-B vaccine to save the lives of the children. Ours is the first State in the country to include Japanese Encephalitis to save the children from the dreadful disease of Japanese Encephalitis. సంతోషంగా ఉంది . మన రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఇంజెక్షన్లు, వ్యాక్సినేషన్, వీటిని చేయడానికి సేఫ్ మెథడ్స్ వాడాలి . మొదటి వ్యాక్సినేషన్ చేసినపుడు రియాక్షన్ రావడం, వేరే జబ్బులు

రావడం తో వాడిన సిరంజ్‌లు వాడడం, కొత్తగా జన్మించిన శిశువులకు ఇవి రాకుండా సిరంజిలు ఒకసారి వాడిని వాటిని డిస్పోజ్ చేయడంల ఒకసారి వాడినవి వాడకుండా జాగ్రత్తలు పడుతున్నాము .

ను.12.00

ఈ విధంగా యూనివర్సల్ ఇమ్యునైజేషన్ కాని, టోటల్ ఇమ్యునైజేషన్ కాని, 6 రొటీన్ వ్యాధులకు సంబంధించి కాకుండా జపనీస్ ఎన్‌సెఫలటిస్ కాని, హెపటైటిస్–బి వ్యాధికి కాని, ఇమ్యునైజేషన్ చేసి, బిడ్డలను కాపాడడానికి ప్రత్యేకమైన చర్యలను తీసుకుంటున్నాము. ఈ విధంగా ఈ కార్యక్రమం మంచి హెల్దీ సమాజం కోసం, ఇంత వరకూ చూస్తున్న ఫిజికల్లీ హాండికాప్డ్, మెంటల్లీ హాండికాప్డ్ పిల్లలను భవిష్యత్తులో చూడకుండా వారికి మంచి ప్రొటెక్షన్ ఇవ్వడానికి ఉపయోగపడుతుందని మీకు తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా ఇంకా ఏమైనా సూచనలు వుంటే, వాటిని ఇస్తే, వాటిని కూడా అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

•డా. జి.కుతూహలమ్మ : అధ్యక్షా, యూనివర్సల్ ఇమ్యునైజేషన్ అనే ప్రోగ్రామ్ గురించి సహచర శాసన సభ్యురాలు డా.ఉమ గారు విపులంగా చెప్పారు. సంబంధిత మంత్రిగారు కూడా ఇమ్యునైజేషన్‌లో వుండే 6 వ్యాధులను గురించి చెప్పారు. ఈ మధ్య కాలంలో 6 వ్యాధులలో ఒక పోలియో వ్యాధిని గురించి ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నారు. యూనివర్సల్ ఇమ్యునైజేషన్ 1985లో వచ్చింది, పల్స్ పోలియో 1995లో వచ్చింది. యూనివర్సల్ ఇమ్యునైజేషన్‌లో కాని, పల్స్ పోలియో ద్వారా కాని, ఈ రెండు విధాలుగా కూడా పోలియో వ్యాధిని నిర్మూలించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ***"చుక్కల మందుతో చక్కని బాల్యం"*** అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నారు, చాలా సంతోషం. ఏది ఏమైనా కాని, ఈ 6 వ్యాధులలో ఒకటైన బి.సి.జి. కి వ్యాక్సిన్‌ను శిశువు పుట్టిన రెండవ రోజు కాని, లేక అదే రోజు కాని వేయాలి. రాష్ట్రంలో బి.సి.జి. వ్యాధికి ఎంతో మంది పిల్లలు గురవుతున్నారు. ఆ వ్యాధి నిర్మూలనకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ? అది కూడా యూనివర్సల్ ఇమ్యునైజేషన్‌లో ఒక భాగం. దానిపైన శ్రద్ధ తీసుకున్నట్లుగా కనపడడం లేదు.

ఈ అంటు రోగాలు కలుషిత నీరు, ఆహారం వల్ల, పసిపిల్లల్లో రోగనిరోధక శక్తి తక్కువగా వుండడంవల్ల వచ్చే వ్యాధి. విషజ్వరాల రూపంలోనూ, అంగవైకల్యం రూపంలోనూ ఈ వ్యాధి బయట పడి, చిన్నారుల భవిష్యత్తును నాశనం చేస్తుంది. మరణం సంభవించకపోయినా, వారిని జీవచ్ఛవాలుగా చేసే పరిస్థితిని కలిగించే జబ్బు. ఆ పరిస్థితిని తప్పించాలంటే, కలిషితం కాని నీరు, ఆహారాన్ని వారికి అందించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది.

పోలియో కాని, దానితోపాటు మిగిలిన 5 వ్యాధులు కాని చిన్న పిల్లలకు పుట్టినప్పటి నుంచి 3 సంవత్సరాల లోపల ఎటాక్ అయ్యే పరిస్థితి ఎక్కువగా వుంది. అందువల్ల, చిన్న పిల్లలకు ఇచ్చే ఆహారం కాని, మంచినీరు కాని పరిశుభ్రంగా వుండే వాతావరణాన్ని పరిస్థితులను ప్రభుత్వం కల్పించాలి. గత 3 సంవత్సరాలుగా మన రాష్ట్రంలో ఒక్క పోలియో కేసు కూడా రిజిస్టర్ కాలేదని మంత్రిగారు చెప్పారు. చాలా సంతోషం. అయినా ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం 'ఫ్రీ ఫ్రం పోలియో' రాష్ట్రమని ప్రకటించలేదు.

కలుషితం కాని నీరు, ఆహారం అందించనిదే మనం ఆ రోగాలను అరికట్టలేము, ప్రభుత్వం వాటిని ఎటూ అందించలేదు కాబట్టి, మన రాష్ట్రాన్ని 'ఫ్రీ ఫ్రం పోలియో' రాష్ట్రమని ప్రకటించడానికి ప్రభుత్వం సాహసించడం లేదు. అందువల్ల కాలుష్య రహితమైన ఆహారాన్ని, నీటిని సరఫరా చేసినట్లయితే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అన్నిటిలో ఫస్ట్ అని చెప్పుకోడానికి అవకాశం

---

• An asterisk before the name indicates confirmation by the Member.

వుంటుంది. ఆ విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం 'ఫ్రీ ఫ్రం పోలియో' రాష్ట్రముని ప్రకటించడానికి అవసరమైన సదుపాయాలను ప్రభుత్వం కల్పించాలని నేను కోరుతున్నాను.

మసూచి, మలేరియా, టైఫాయిడ్, టెటనస్ వ్యాధులు ఇటీవలి కాలంలో లేవని చెబుతున్నారు. కాని, అనేక చోట్ల దోమ కాటు వల్ల విష జ్వరాలు చోటు చేసుకుని, టైఫాయిడ్, మలేరియా ప్రబలుతున్నాయి. అదే విధంగా ఈ మధ్య కాలంలో హైదరాబాదు నగరంలో ఫీవర్ హాస్పిటల్‌లో 'మీజిల్స్' వ్యాధికి సంబంధించిన కేసులు చాలా నమోదై, అక్కడ మందులు, బెడ్స్ లేకుండా పేషెంట్స్ ఇబ్బందులు పడుతున్నారు. మీజిల్స్‌కు నిర్దిష్టమైన మందు లేకపోవడంవల్ల దానిని అరికట్టలేకపోతున్నామని అన్నారు. అది చిన్న పిల్లలకు వస్తుంది. కనిపించకుండా చిన్న పిల్లల ప్రాణాలను హరిస్తుంది. అది రాకుండా అరికట్టాలని, అందుకు కావలసిన వ్యాక్సిన్‌ను తెప్పించే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను.

ఇంకొక విషయం ఏమిటంటే, ఈ 6 వ్యాధులే కాకుండా, చిన్న పిల్లల్లో 'జువెనైల్ డయాబిటిస్' అనే వ్యాధి వచ్చి, వారిలో అంధత్వాన్ని కలిగిస్తుంది. ఏ విధంగానైతే మనం దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని తీసుకున్నామో, అదే విధంగా ఈ వ్యాధి నివారణకు కూడా సరియైన చర్యలు చేపట్టాలి. మనం టి.బి., బి.సి.జి.లకు వ్యాక్సిన్‌లను వేస్తున్నాము. కల్తీ ఆహారం వల్ల, పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల పేదరికం వల్ల ఈ వ్యాధులకు సులభంగా లోనయ్యే అవకాశాలు వున్నాయి.

పేద వర్గాల వారు సర్వెంట్స్‌గా పనిచేస్తూ వుంటారు. వారివల్ల కూడా ఉన్నత వర్గాల వారికి ఈ వ్యాధులు సోకుతాయి. మంచి వాతావరణంలో మనం వున్నాము అనుకునే వారి పిల్లలకు కూడా ఈ వ్యాధి సోకే అవకాశం వుంది. ఇప్పుడిప్పుడే ఇంటింటికీ క్షయ వ్యాధి నివారణకు ఉచితంగా మందులు ఇస్తున్నామని అంటున్నారు. పేద వారికి మందులు ఇచ్చే ముందర, పేద వర్గాల వారిని గుర్తించి, వారికి మంచి ఆహారం ఇప్పించి, వారి ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచి, వారి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా వుండేటట్లు చూసి, మూడు పూట్లా అన్నం తినేందుకు వీలుగా వారికి ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేయించి, ఆ వ్యాధిని అరికట్టవలసిన అవసరం వుంది.

వారు ముందర గళ్ల పరీక్షలు చేయించుకోవాలి. ఆ పరీక్షలకు కూడా పేద వర్గాల వారు ఖర్చు పెట్టుకోవలసిన అవసరం వుంది. వారు ఖర్చు పెట్టుకోలేరు కాబట్టి వారికి మందులు ఉచితంగా ఇవ్వడమే కాకుండా, ఉచితంగా గళ్ల పరీక్ష చేసే అవకాశం కూడా ప్రభుత్వం కల్పించాలి.

యూనివర్సల్ ఇమ్యునైజేషన్‌లోని వ్యాధులకు ఇచ్చే వ్యాక్సిన్స్ కాని, మందులు కాని నకిలీవి వస్తున్నాయి. వాటివల్ల ఒక డోస్ మందు వేసుకుంటే తగ్గవలసింది రెండు మూడు డోసులు వేసుకుంటే కాని తగ్గని పరిస్థితులు కల్పించబడుతున్నాయి. నకిలీ మందులు ఎక్కువ అవుతూ వుండడంవల్ల మంచి ఫలితాలు రావడం లేదు. వాటిని కూడా ప్రభుత్వం అరికట్టాలి. 'కోల్డ్ చైన్ సిస్టమ్' పి.హెచ్.సి.లు, సబ్ సెంటర్లలో అమలు జరుగుతున్నది. అయితే అవి కేవలం వారంలో రెండు రోజులు – అంటే బుధ, శని వారాలలో మాత్రమే జరుగుతున్నాయి. ఆ విధంగా కాకుండా ఆల్టర్‌నేట్ రోజులలో జరిగేటట్లుగా, వారం మొత్తం మీద 3, 4 రోజులు జరిగేటట్లుగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇమ్యునైజేషన్ ఇవ్వడానికి గాని, వ్యాధి నిరోధక చికిత్సకు సంబంధించిన వ్యాక్సిన్‌ను ఇచ్చేటందుకు గాని, పారా మెడికల్ సిబ్బంది రూరల్ లెవెల్‌లో తక్కువగా వున్నారు. ఆ పోస్టులు వున్నప్పటికీ, అవి చాలావరకూ ఖాళీగా వున్నాయి. వాటిని భర్తీ చేయవలసిందిగా కోరుతున్నాను. వ్యాధి నిరోధక మందుల సప్లయ్ కూడా తక్కువగా వుందని మేము సబ్ సెంటర్స్ విజిట్‌కు వెళ్లినపుడు తెలుస్తోంది. అడ్వైజరీ కమిటీ మీటింగ్స్‌లో కూడా అది మా దృష్టికి వస్తోంది. 3 నెలలకు ఒకసారి అడ్వైజరీ కమిటీ

ద్వారా అత్యవసర మందులు కొనడానికి సుమారు రు.7 నుంచి 7,500 వరకూ ఇస్తున్నారు. అది ఏ మాత్రమూ చాలడం లేదు. అందువల్ల ఆ నిధులను ఇంకా పెంచాలని కోరుతున్నాను.
ను. 12.10

మందులన్ని అంటేట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. ప్రాణాలను తీసే వ్యాధులను ప్రారంభం లోనే గమనించాలి. ఊళ్లల్లో కరెంటు కొరత ఉన్నందువల్ల పొలాల్లోకి వెళ్లినప్పుడు పాములు కాటేస్తే , వారిని పి.హెచ్.సి.కి తీసుకువెళితే అక్కడ యాంటి వెనమ్ మందులు అందుబాటులో ఉండకపోవడం వల్ల, రోగి ప్రాణాలను రక్షించలేని నిస్సహాయ స్థితిలో డాక్టర్లు ఉంటున్నారు. కాబట్టి యాంటి వెనం మందులు లభ్యమయ్యేట్లు చర్యలు గైకొనాలని కోరుతున్నాను. కలుషిత నీరు, కలుషిత ఆహారం ప్రజారోగ్యం, పరిశుభ్రత వంటి వాటిపై శ్రద్ధ తీసుకోవాలి. ఇటీవల మంచి నీటి బాటిల్స్‌లో కూడా కలుషితమైన నీటిని సప్లయిచేస్తున్నారు. పేపర్స్‌లో కూడా వచ్చింది. బాటిల్ ఖరీదు రెండు రూపాయలైనా, పది నుండి పదిహేను రూపాయలను వసూలు చేస్తున్నారు. ఇటువంటి కలుషితమైన నీటిని అందించే వారిపై చర్యలు తీసుకోవాలి. ఈ విషయాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలియజేస్తున్నాను.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, ఇప్పుడే మంత్రి గారు 'హెపటైటిస్ బి' వ్యాక్సిన్ గురించి చెపుతూ, దీని విషయం కోర్టులో ఉందని చెప్పారు. దీని వివరాలు ఏమిటి? ఈ 'హెపటైటిస్ బి'ని 'Bill and Melinda Gates Foundation through Children's Vaccine Programme at PATH funded this' అన్నారు. "బిల్‌గేట్స్ ఫౌండేషన్ పాత్' వారు పంపించిన వ్యాక్సిన్ కస్టమ్ డ్యూటీ చెల్లించనందుకు గాను ఎయిర్‌పోర్టులో ఉందన్న మాట వాస్తవమేనా? ఇప్పటికైనా ఆ సొమ్ము చెల్లించి ఆ వ్యాక్సిన్‌ని విడుదల చేయిస్తారా?

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఇమ్యునైజేషన్‌కి సంబంధించి వ్యాక్సిన్ కానీ, మౌలిక సదుపాయాలు కాని లేక పి.హెచ్.సి. లు, వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల వారు ఇబ్బందులకు గురౌతున్నారు. నల్గొండ జిల్లాలోని నకిరేకల్ ప్రాంతములో ఉన్న వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో స్టోరేజీ ఫెసిలిటీలు కనీసం ఫ్రిడ్జ్ లేకపోవడం వల్ల ఇమ్యూనైజేషన్ మెడిసిన్స్ పాడైపోతున్నాయి. కాబట్టి ప్రభుత్వం స్పందించి కనీస సౌకర్యాలు కల్పించాలి. ప్యారా మెడికల్ సిబ్బంది ఒక మేల్ ఒక ఫీమేల్‌ని ఇస్తామని అంటున్నారు. అసలు ఎన్ని ఖాళీలు ఉన్నాయి. స్కూల్ టీచర్స్ దితరులను పెట్టడం వల్ల ఉండాల్సిన నైపుణ్యం లేకుండా పోతోంది. ఉన్న అన్ని ఖాళీలను భర్తీ చేయకపోవడం వల్ల ఇది జరగాల్సిన రీతిలో జరగడం లేదు. టి.బి. కోరింత దగ్గు రోగుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. వీటి నివారణ గురించి సహాయం చేయండని ప్రపంచ దేశాలను అడుగుతున్నాము. కానీ మనం చేయాల్సినది మాత్రం చేయడం లేదు. నివారణ చర్యలు తీసుకోవడం లేదు. మన రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యల విషయమై ఆలోచన చేయడం లేదు. ఆ విధంగా ఆలోచన చేస్తే బాగుంటుంది. ప్రజలు వలస వెళుతున్నారు. వీరికి చైతన్యం లేకపోవడం వల్ల, ఈ ప్రోగ్రామ్‌ని సక్రమంగా వారు వాడుకోలేకపోతున్నారు. దీనికి సంబంధించి మీరు మరేదైనా ఏర్పాట్లు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. మంచి జరిగితే మేము చేశామని, జరగకపోతే కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని చెప్పడం సబబుకాదు. బయటి దేశాల నుండి రావడం లేదని చెపితే సరిపోదు. మన రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ప్రణాళిక ఉండాలి. ఆ విధంగా మూవ్ అయితే కొంత వరకు కంట్రోల్ చేయవచ్చు. ఎస్టాబ్లిష్‌మెంట్‌కి సంబంధించినంతవరకు ఏమి చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి :- అధ్యక్షా, హెపటైటిస్ 'బి'ని యూనివర్సల్ ఇమ్యునైజేషన్‌లో ఇంక్లూడ్ చేశారని, దీన్ని రాష్ట్రంలో ఆరు జిల్లాల్లో మాత్రమే యింప్లిమెంట్ చేస్తున్నట్లు మంత్రిగారు చెప్పారు. రాష్ట్రంలోని మిగితా జిల్లాల్లో ఎప్పటిలోపు దీనిని యింప్లిమెంట్ చేస్తారు?

యూనివర్సల్ ఇమ్యునైజేషన్‌లో వాడే వ్యాక్సిన్స్ వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే ప్రమాదం ఉంది. పసి పిల్లలపై వాడుతాము కాబట్టి తగు జాగ్రత్తలు సుకోవాల్సిన అవసరం ఉంది. దేశ ప్రజలను కలవరపెడుతున్న హెచ్.ఐ.వి.ని నిర్మూలించడానికి, అదుపుచేయడానికి వ్యాక్సిన్స్ ఏమైనా కొన్నారా? కొనడానికి ప్రయత్నం చేస్తున్నారా? నకిలీ మందులు మార్కెట్‌లో విడుదలౌతున్నాయని అప్పుడప్పుడూ పేపర్‌లో చూస్తున్నాము. వీటి విషయంలో కఠినమైన చర్యలు మంత్రి గారు తీసుకొంటారా?

శ్రీ ఎమ్. దర్మారావు :- అధ్యక్షా, నేషనల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రామ్‌లో హెపటైటిస్ బి ని పెట్టామని చెప్పారు. హెపటైటిస్ బి గురించి మాకు అవేర్‌నెస్ లేదు. మేము దీన్ని కామెర్లు రాకుండా వేస్తారనే అనుకొనేవారం. మెడికల్ డిక్షనరీ ప్రకారం హెపటైటిస్ బి it is nothing but liver cancer అని తెలుసుకోవడం జరిగింది. దీంట్లో ఎ, బి, సి లు ఉన్నాయన్న మాట వాస్తవమేనా? హెపటైటిస్ బి వ్యాక్సిన్ ప్రోగ్రామ్ రాష్ట్రంలో 12 జిల్లాల్లో వర్తింప చేసినట్లు చెప్పారు. ఉదాహరణకు మా వరంగల్ జిల్లాలో ఎమ్.జే.ఎమ్. ఆసుపత్రిలో పనిచేసే ఆర్థోపెడిక్ చీఫ్ డా.సత్యనారాయణ మూర్తి గారు మంచి డాక్టర్‌గాను, కమిట్‌మెంట్‌తో, జనరాసిటీతో పనిచేసే డాక్టర్‌గా పేరు తెచ్చుకొన్నారు. ఆయన ఒక హెపటైటిస్ బి ఉన్న రోగికి సర్జరీ చేస్తుంటే, అతని బ్లడ్ దీంట్లో పడడం వల్ల ఈయనకు హెపటైటిస్ బి రావడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు, లోకల్ డాక్టర్లు జనరస్‌గా మానిటరీ సహాయం అందించి, ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇంగ్లాండ్‌కి పంపి సర్జరీ చేయించడం వల్ల ఆయనకు తగ్గి మన దేశానికి వచ్చి, మళ్లీ విధులను నిర్వర్తిస్తున్నారు. ఈయనకు రూ.95లక్షలు ఖర్చు అయింది. ఆయన బ్యాచిలర్ కావడం వల్ల తన జీతాన్ని ఆసుపత్రికే ఖర్చు చేసిన ఉత్తమమైన డాక్టర్ ఆయన. ఈ వ్యాధి ఎయిడ్స్ కంటే ప్రమాదకరమైంది. ఈ హెపటైటిస్ బి నిరోధక వ్యాక్సిన్ మూడు డోసుల్లో తీసుకోవాలంటే ఆరు వందల రూపాయలు పెద్ద వారికి, చిన్న పిల్లలకు మూడు వందల రూపాయలు అవుతుంది. సామాన్యమానవునికి ఏ రకంగానూ అందుబాటులో లేదు. హెపటైటిస్ బి కేసులు ఇప్పటికే చాలా నమోదౌతున్నాయి. నూటికి నూరు శాతం ప్రభుత్వం ఈ వ్యాక్సిన్ ప్రోగ్రామ్ చేపట్టడానికి సిద్ధంగా ఉంది. ప్రభుత్వ ఆసుపత్రులకే పరిమితం చేస్తారా, లేక ప్రయివేటు ఆసుపత్రుల్లో కూడా ఈ వ్యాక్సిన్‌ని అందుబాటులేకి తెస్తారా? శాంతా పీడియాట్రిక్స్ ని అన్ని పిహెచ్.సి.ల్లో పెట్టే అవకాశం ఉందా?

డా. కోడెల శివప్రసాదరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆరుగురు ఈ వ్యాక్సిన్ విషయమై వారి వారి అభిప్రాయాలు చెప్పారు. చాలా సంతోషం. రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుండి ఒక్క 'పోలియో' కేసు కూడా నమోదు కాలేదు. పోలియో ఫ్రీ స్టేట్‌గా డిక్లేర్ చేయడానికి, దేశం మొత్తం మీద పోలియో కేసులు నమోదు కారాదు. దురదృష్టవశాత్తు వేరే రాష్ట్రాల్లో 16,17 వందల కేసులు నమోదయ్యాయి. ప్రయాణం చెసే వారో పిలిగ్రిమ్ సెంటర్స్‌లో, మైగ్రేషన్ పాపులేషన్ వల్ల ఎక్కడైనా వస్తోందేమో అని జాగ్రత్తలు తీసుకొంటున్నారు. అందుకనే ఇంకా డిక్లేర్ చేయలేదు. దేశం మొత్తం మీద డిక్లేర్ చేయాల్సి ఉంది. ఈ ట్రాన్సిట్‌లో ఇంకా వస్తుందేమో అన్న భయంతో మన రాష్ట్రంలో కూడా ఫ్రీ గా ఈ పోలియో చుక్కలు వేస్తున్నారు.
మ. 12.20

త్రూ అవుట్ వేస్తేనే గానీ కంప్లీట్ ఇమ్యునైజేషన్ రాదని వస్తున్నది. డా. కుతూహలమ్మ గారు , 6 వ్యాధుల గురించి , బిసిజి గురించి చెప్పారు. దానిని మనం సక్రమంగా వేస్తున్నాము. ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ బిసిజి లేకపోవడంతో ,ప్రైయివేట్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో అక్కడక్కడ ఇవ్వడం జరుగుతున్నట్లు తెలుస్తున్నది. మనం 2001-02 సంవత్సరంలో బిసిజి వాక్సిన్ 17,0970 లక్షల మంది పిల్లలకు ఇవ్వడం జరిగింది. అంతేగాకుండా ఈ వాక్సిన్ ఇవ్వడం మూలంగా గత సంత్సరాలతో పోల్చినట్లైతే ఈ ఆరు వ్యాధులూ చాలా తగ్గాయి. ఇది విజయవంతమైన ఇమ్యూనైజేషన్ వల్ల సాధ్యమైందని కూడా తెలియజేస్తున్నాను. అంతే కాకుండా ఇది గర్భిణీ స్త్రీలతో ఇంటర్‌లింక్ కలిగి వుంది. గర్భిణీ స్త్రీలు కాన్పులకు హాస్పటల్స్‌కు వచ్చినట్లైతే పుట్టిన బిడ్డలకు వాక్సిన్ వేయడం వల్ల వ్యాధులు రాకుండా అరికట్టగలుగుతున్నాము. అలాగే గర్భిణి స్త్రీకి వాక్సిన్ ఇవ్వడం మూలంగా తల్లికి, లోపలి పిండానికి ఈ వ్యాధి రాకుండాపోయే అవకాశాలున్నాయి. అందరూ కూడా ఈ విషయంలో

అవగాహన కలిగి వుండాలని, అందరం కూడా అందుకు దోహదం చేయాలని తెలియజేస్తున్నాను. అదే విధంగా పౌష్టికాహార లోపం, విటమిన్స్ డెఫిషియన్సీ ద్వారా పిల్లలలో అంధత్వం వచ్చే అవకాశం వుంది. అందువల్ల విటమిన్ – ఎ డ్రాప్స్ మూడు మాట్లు 5 డోసులుగా ఇవ్వడం జరుపుతున్నాము. చిన్న పిల్లలలో అంధత్వ నివారణకై స్కూలు పిల్లలకు మనం ఇవ్వడం జరుగుతోంది. ఆ విధంగా కూడా మనం పిల్లలలో అంధత్వ నివారణకై చర్యలు తీసుకుంటున్నాము.

వాక్సిన్ అడల్ట్రేషన్ అన్న దాని గురించి మనం చెప్పలేము. ట్రాన్స్‌పోర్టేషన్, స్టోరేజ్‌లలో గానీ ఇంప్రాపర్ ఇమ్యునిజేషన్ మూలంగా అది మంచి ఫలితాలను ఇవ్వకుండా వుండే అవకకాశం వుంది. కాబట్టి దానిని పర్టిక్యులర్‌గా తీసుకుని వాక్సిన్ ఇచ్చే వారికి ట్రైయినింగ్ ఇవ్వాలి. అలాగే ట్రాన్స్‌పోర్టేషన్‌లో జాగ్రత్తలు తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితాలు వస్తున్నాయని తెలియజేస్తున్నాను. మరి నేషనల్ ఇమ్యునిజేషన్ ప్రోగ్రామ్ కాకుండా రెగ్యులర్‌గా త్రూ అవుట్ ఇయర్ చిన్న పిల్లలకు వాక్సిన్ ఇవ్వడానికి అవకాశం వుంది. ప్రతి బుధవారం , శనివారం రెండు రోజులూ పిహెచ్‌సిలలో లేక గ్రామాలలో మిడ్ వైఫ్స్‌కు , యాక్సిలరీ నర్సుల ద్వారా వాక్సిన్ వేయడానికి మనం ఏర్పాట్లు చేస్తున్నాము. అంతేగాకుండా ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో డ్రగ్స్, వాక్సిన్ కూడా ఎప్పుడూ దొరుకుతాయి. కాబట్టి ఆ అవకాశాన్ని ఉపయోగించుకోవలసిందిగా మనవి చేస్తున్నా.

ఫీల్డ్ లెవెల్ పోస్టులు ఖాళీలు వున్నాయని సభ్యులు అంటున్నారు. డాక్టర్స్ పోస్టులు ఫిలప్ చేయవలసినవి ఉన్నాయి. గాని టెక్నీషియన్స్, నర్స్‌ల పోస్టులలో ఖాళీలు లేవు. ఆపోస్టులను ఎప్పటికప్పుడు ఫిలప్ చేయడం జరుగుతోంది. అందువల్ల ఆ పోస్టులు ఖాళీలు లేవు. యాంటీ స్నేక్ వెనం గురించి చెప్పారు. అది తాత్కాలికంగా ఎక్కడైతే ఎగ్జాస్ట్ అయి , వాక్సిన్ లేదో అక్కడి వారు అంటే ఆ హాస్పటల్ సూపరింటెండెంట్ ముందుగా ఈ విషయం గవర్నమెంట్‌కు ఇంటిమేట్ చేస్తే, లేక ఇండెంట్ చేస్తే తప్పకుండా మేము సరఫరా చేస్తున్నాము. ఫీల్డ్ లెవెల్‌లో ఈ గ్యాప్ రాకుండా మేము చూస్తున్నాము. చెప్పారు. వాక్సిన్ హెపిటైటిస్ బి ప్రొక్యూర్‌మెంట్ కోర్టు లిటిగేషన్‌లో వుందని గౌరవ సభ్యులు డా. మైసూరా రెడ్డి గారు చెప్పారు. దీని కొరకు మనం ఒక ఇంటర్నేషనల్ బిడ్డింగ్‌ను పిలవడం జరిగింది. దానిలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సర్టిఫికేట్ ఉన్న వాక్సిన్ మాత్రమే సేకరించాలని కూడా మనం నిర్ణయం తీసుకున్నాము. అందువల్ల వేరే కంపెనీల వారు కోర్టుకు పోయారు. దీని వలన జిల్లాలలో ఇవ్వవలసిన డోస్ డిలే అయింది. అలా కావడం వల్ల ఆ గ్యాప్ ఫిలప్ చేయడం కోసం ఫ్లోర్ లీడర్స్‌ను పిలవడం మాట్లాడటం జరిగిందని మనవి చేస్తున్నాను.

అలాగే కష్టమ్స్ డ్యూటీ పే చేయక పోవడం మూలంగా ఏర్‌పోర్ట్‌లో వాక్సిన్ ఉండి పోయిందని తెలిపారు. ప్రభుత్వానికి, ఏర్ పోర్ట్‌లో కష్టమ్స్ డ్యూటీ పే చేయకుండా వున్న వాక్సిన్‌కు సంబంధం లేదు. We are procuring through UNICEF or other companies. This is not concerned with the Government. అంతేగానీ గవర్నమెంట్ కష్టమ్స్ డ్యూటీ కట్టకపోవడంతో వాక్సిన్ అక్కడ ఆగలేదు.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి :–అధ్యక్షా, ఏర్ పోర్ట్‌లో కష్టమ్స్ డ్యూటీ పే చేయకుండా వుండిపోయిన హెపెటైటిస్ – బి వాక్సిన్‌కు గవర్నమెంట్‌కు సంబంధం లేకపోయినా, అది ఏ సంస్థకు సంబంధించిందో చెప్పండి?

డా. కోడెల శివ ప్రసాద్ రావు :– దాని డీటెయిల్స్ నాకు తెలియవు. గవర్నమెంట్ కష్టమ్స్ డ్యూటీ కట్టక పోవడం మూలంగా ఆగిపోయిన వాక్సిన్ మాత్రం కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే నరసింహయ్య గారు పారా మెడికల్ సిబ్బందికి సంబంధించి తెలిపారు. బోగస్ సర్టిఫికెట్స్ కలిగిన వారిని , బోగస్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో శిక్షణ పొందిన వారిని ఉద్యోగాలలో తీసుకోకూడదని, వారికి ఉద్యోగాలు ఇవ్వకూడదని మనం నిర్ణయం తీసుకోవడం జరిగింది. 2,700 మంది పారా మెడికల్ మేల్ సిబ్బందికి సంబంధించి ఉద్యోగాలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను.

భారత ప్రభుత్వం అనేక విధాలుగా యూనివర్శల్ ఇమ్యునిజేషన్ ప్రోగ్రామ్‌లో సహకరిస్తున్నది. ఎక్కడైతే గ్యాప్ వస్తుందో అక్కడ వారు ఇచ్చేది చాలకపోవడంతో మనం కొత్త కార్యక్రమాలను తీసుకోవడం జరుగుతోంది. అందుకోసం ఒక యాక్షన్ ప్లాన్ పెట్టుకోవడం జరిగింది. ఉదాహరణకి హెపటైటిస్ – బి మనం తీసుకున్నాము. It is not in the programme of Government of India. దాని కొరకు మనం ప్రోగ్రామ్ తీసుకున్నాము. బిల్ అండ్ మెలిండా గేట్స్ వారు పన్నెండున్నర మిలియన్ డాలర్స్‌ను ఇచ్చి ఈ విషయమై మనకు సహకరిస్తున్నారు. అంతేగాకుండా భారత ప్రభుత్వం నుంచి వచ్చే షేర్ రూ. 20 కోట్లు . ఆ మొత్తాన్ని వినియోగించి ఈ ప్రోగ్రాము విజయవంతం చేస్తాము.

గౌరవ సభ్యులు ఈ కార్యక్రమాన్ని 6 జిల్లాలలో మాత్రమే తీసుకున్నారని అడిగారు. ఎక్స్‌పెరిమెంట్‌గా 6 జిల్లాలలో తీసుకోవడం జరిగింది. 2001 వ సంవత్సరంలో 6 జిల్లాలను తీసుకోవడం, 2002 లో మరో 6 జిల్లాలను తీసుకోవడం జరిగింది. 2003 సంవత్సరానికి మిగిలిన జిల్లాలను తీసుకున్నాము. ఆ విధంగా మొత్తం పని చేయాలని మేము ప్రయత్నం చేస్తున్నామని కూడా మీ ద్వారా తెలియజేస్తున్నాను.

వాక్సిన్ వల్ల ఏర్పడే కాంప్లికేషన్స్ గురించి సభ్యులు అడిగారు. కొన్ని వాక్సిన్స్ వల్ల కాంప్లికేషన్స్ ఉన్న మాట నిజం . రేబిస్ వాక్సిన్ వల్ల రేర్ కేసులలో పరాలిసెస్ రావడం లేక పోతే రెండు కాళ్లూ, రెండు చేతులూ చచ్చుబడే అవకాశం వుంది. This is the possible complication of Rabis vaccine. అందు వల్ల కొన్ని సందర్భాలలో కాంప్లికేషన్స్ రావడానికి అవకాశం వుంది. కాబట్టి వాక్సిన్ ఇచ్చే ముందు టెస్ట్ డోస్ ఇచ్చి ముందుగా జాగ్రత్తలు తీసుకోవలసిందిగా సిబ్బందికి తెలియజేయడం జరుగుతోంది.

ఎయిడ్స్‌కు సంబంధించి వాక్సిన్ గురించి సభ్యులు అడిగారు. దీనికి సంబంధించిన వాక్సిన్ ప్రారంభ దశలో ప్రయోగాత్మక దశలో వుంది. అది వస్తే ఎయిడ్స్ వ్యాధిని కంట్రోల్ చేయడానికి, పూర్తిగా నిర్మూలించడానికై ప్రభుత్వం పని చేస్తున్నది. ముఖ్య మంత్రి గారు ఏ వ్యాధికి గాని వాక్సిన్ వచ్చినట్లైతే వాటిన ఉపయోగించుకుని ఆ వ్యాధులు ఈ సమాజాన్ని కలుషితం చేయకుండా ఎంత ధనం ఖర్చు అయినా ఫర్వాలేదు మనం బడ్జెటులో కేటాయించుకుందామని , ప్రజలకు వాక్సిన్ ఇద్దామని ఒక నినాదం ఇచ్చారు. ఆ విధంగా పకడ్బందీగా , పటిష్టంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని కూడా ఆయన తెలిపారు. అలా వాక్సిన్స్ ద్వారా మంచి ఫలితాలు కలుగుతాయని , రోగాలు తగ్గుముఖం పట్టాయని కూడా మీ ద్వారా తెలియజేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: Second 304, "To riase the matter regarding illegal activities of D.J.S. and S.I.M.I. with active support of I.S.I. in killing innocent people in the State," is postponed.

## 2003 – 2004 వార్షిక ఆదాయ వ్యయ పట్టిక పై సాధారణ చర్చ

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్) ః- అధ్యక్షా, ఆర్థిక శాఖా మంత్రి గారు ఫిబ్రవరి , 22 వ తారీకున బడ్జెట్‌ను ప్రవేశ పెడుతూ సభను ఆమోదించవలసిందిగా కోరారు. బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన ఆర్థిక శాఖా మంత్రి గారు సభలో లేరు.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Sir, Hon'ble Finance Minister, because of the wedding took place in his house recently, has gone out. It is on personal issue. We have mentioned it. This is known to everyone who came to B.A.C. also. Hon'ble Member can speak what all points he wants. We are taking note of what he says. Without transmission losses it will be noted and due reply will be given on that.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ ః- అధ్యక్షా, తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత , ముందుగా నేటి ముఖ్య మంత్రి గారు ఆ నాడు ఆర్థిక శాఖా మంత్రి గా ఉన్నారు . ఆయన మొదటగా బడ్జెటును ప్రవేశ పెట్టడం జరిగింది. తర్వాత ఇప్పుడు రెవెన్యూ మినిష్టరుగా వున్న శ్రీ అశోక గజపతి గారు వరుసగా 4 బడ్జెట్‌లను ప్రవేశ పెట్టారు. రెండవ సారి తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీ యనమల రామకృష్ణుడు గారు ఇప్పటితో కలిపి మొత్తం 4 సార్లు బడ్జెటును ప్రవేశ పెట్టారు. నేటి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ప్రవేశ పెట్టిన బడ్జెటుతో కలిపి మొత్తం 9 బడ్జెట్‌లు ప్రవేశ పెట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. మొన్న మన ఆర్థిక శాఖా మంత్రి గారు బడ్జెటు ప్రవేశ పెడుతూ , ఆమోదం తెలియజేయమంటూ, నిధుల కేటాయింపు అనేది రైతు విత్తనాలను జల్లడం వంటిదని, నాటిన ప్రతి విత్తనం కూడా, 100 విత్తనాలుగా తిరిగి రావాలన్న అభిప్రాయంతో , నమ్మకంతో రైతు విత్తనాలను జల్లడం జరుగుతుందని మహాత్ముని మాటలను వారు చెప్పారు. మహాత్ముని అభిప్రాయం చాలా కరెక్ట్. ఆ సూక్తి చాలా వాస్తవం . ఆ విధంగా రైతు అనుకుని విత్తనాలను జల్లడం వాస్తవం . కానీ ఈ ప్రభుత్వం ఆ విధంగా చేయడం లేదు. సూక్తి చెప్పడానికి బాగుంది. అసలు ఈ ప్రభుత్వం ఈ విత్తనాలు తీసుకుని ఆ భూమి దాకా పోయి చల్లే దాకా నమ్మకం లేదు.

మ.12.30

అసలు విత్తనాలు భూమిలో వేస్తారో లేదో నమ్మకం లేదు. ఎందుకంటే గత అనుభవాన్ని బట్టి బడ్జెటు కేటాయించేటప్పుడు చాలా పెద్ద ఎత్తున కేటాయించడం, తరువాత ఖర్చు పెట్టడానికి వచ్చేటప్పటికి 10, 20 శాతం కోత పెట్టడం కొన్ని శాఖలకు అయితే 30, 40 శాతం కోత పెట్టడం కొన్ని శాఖలకు అయితే అసలు ఇవ్వకపోవడం జరుగుతోంది. రైతు పొలాన్ని రెండు, మూడు సార్లు బాగా దున్ని అందులో మంచి ఎరువు వేసి బాగా పంట పండాలనే ఉద్దేశ్యంతో చేస్తాడో ఆ విధంగా చేయడానికి ఈ ప్రభుత్వం సిద్దంగా లేదు. గతంలో ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 9 బడ్జెట్సు చూసినప్పుడు ఈ విధంగా బోధపడుతుంది. 2,3 సార్లు దున్నాలనే ఆలోచన మంచి ఎరువు వేయాలనే ఆలోచన, పగడ్బందిగా కావాలి ఉండాలనే ఆలోచన పొదుపు చేయాలనే ఆలోచన ఏమి లేదు. చాలా బ్రహ్మాండంగా మహాత్మాగాందీని పోలుస్తు ఆయన సూక్తులను చెప్పడం సత్యదూరం, అసలు ఈ ప్రభుత్వం చిత్తశుద్ధి చెప్పడానికే ఒకసారి గుర్తు చేస్తున్నాను. తెలుగు దేశం ప్రభుత్వానికి బడ్జెటు సభలో పెట్టి ఆమోదం తీసుకోవాలి, బడ్జెటులో ఉన్న మాదిరిగా ఖర్చు చేయాలి అనే ఆలోచనే లేదు. కానిస్ట్యూషనల్ ప్రొవిజన్ స్పెసిఫై చేసి బడ్జెటు శాసన సభలోఆమోదం తీసుకోలేకపోతే బడ్జెటు అనేది పెట్టకపోదురు. అసలు బడ్జెటు పెట్టి ఆమోదం తీసుకొని చేయాలనే ఆలోచనే లేదు. వాస్తవంగా చెప్పాలంటే బడ్జెటుకు పవిత్రత వుంది, ప్రాముఖ్యత వుంటుంది, పరపతి వుంటుంది. ఒకసారి అసెంబ్లీలో బడ్జెటు ప్రవేశపెట్టిన తరువాత శాఖల వారిగా బడ్జెటు నిర్దేశించిన తరువాత తప్పనిసరిగా ఆ డబ్బు ఖర్చు

పెట్టాలి. కానిస్ట్యూషన్ ప్రొవిజన్ ఈ ప్రభుత్వం ఏ మాత్రం గౌరవించడం లేదు, బడ్జెటుయొక్క పవిత్రత లేకుండా, ప్రాముఖ్యత లేకుండా చేయడం జరిగింది. ఈ బడ్జెటుకు, చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఒకసారి స్ట్రేటజీ పేపర్సు అని, ఇంకోసారి జిరో బేస్డు బడ్జెటు అని, ఫెర్‌ఫార్మన్స్ బడ్జెటు అని ఓపెన్ బడ్జెటు అని రకరకాలుగా చెబుతున్నారు. ఒకసారి జీరో బేస్డు బడ్జెటు కొత్తగా ప్రారంబిస్తున్నాము, చాలా గట్టిగా అమలు చేస్తాము, మొదటసారిగా ఈ దేశంలోనే ఈ రాష్ట్రంలో అమలు చేస్తున్నామని చెప్పిన ప్రభుత్వం మళ్లీ 6 నెలలు తిరగక ముందే ఆ జీరో బేస్డు బడ్జెటు ఎక్కడికి పోయిందో ఈ ప్రభుత్వానికి తెలియదు. ఇవి అన్నీ చూసినప్పుడు ఈ ప్రభుత్వానికి బడ్జెటు యొక్క పవిత్రత కాపాడాలని, దాని ప్రధాన్యత నిలబెట్టాలని కాని ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్త శుద్ధి లేదు. గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన స్వర్గీయ నీలం సంజీవరెడ్డిగారు, కాసు బ్రహ్మానందరెడ్డిగారు, శ్రీ పి.వి. నరసింహరావుగారు, ఆ తరువాత కోట్ల విజయభాస్కరరెడ్డిగారు బడ్జెటులో ఏదన్నా కార్యక్రమం తీసుకొంటే దానికి పవిత్రత ఉండేది, డబ్బు ఖర్చు అయ్యేది, దాని ద్వారాఅభివృద్ధి జరిగేది, ఫలితాలు ప్రజలకు అందేటటువంటి అవకాశం వుండేది. నిజంగా అప్పటి ముఖ్యమంత్రులకు బడ్జెటు మీద ఎంతో గౌరవం ఉండేది, దానికి ప్రాముఖ్యత ఇచ్చేవారు, ఇవి అన్నీ ఒకసారి గుర్తు చేస్తున్నాను. నాకు ఒక పెద్ద వ్యక్తి చెప్పారు. స్వర్గీయ కాసు బ్రంహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కోస్తా జిల్లాలో ప్రత్యేకంగా జిల్లా ఐడియాలేదు పోతుల గున్నయ్యఅనే ఒక ఎం.ఎల్.ఏగారు ఉన్నారు. ఆయనకు చదువురాదు కరణం దగ్గర అసిస్టెంటుగానో, పాలేరుగానో వుండేవారు,రిజర్వేషన్ వచ్చింది అతన్ని ఎంఎల్ఏగా చేయడం జరిగింది.2 సార్లు ఎంఎల్ఏగా గె ల్చారు, కాని ఎంఎల్ఏగా ఆ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయినాడు. ఆ ప్రాంత రైతులు అందరు ఒక లిఫ్టి ఇరిగేషన్ కావాలని చెప్పి గున్నయ్యగారిని అడిగారు. వారికి అవగాహన లేక 5,6గురి రైతులను తీసుకొని హైద్రాబాదు వచ్చి అప్పటి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారిని కలిశారు. మా రైతులు లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్ కావాలని అడుగుతున్నారు ఆ స్కీమ్ మంజూరు చేయమని అడుతున్నారు ఎట్లా అన్నా చేయండి అన్నారు. ఎట్లా గున్నయ్య బడ్జెటులో ప్రొవిజన్ వుందోలేదో ఒకసారి ఎగ్జామిన్ చేయాలి అది లేకుండా ఎట్లా చేస్తాము అయ్యా కనీసం బడ్జెటులో టోకెన్ గ్రాంటుగా 100/- రూపాయలు అయినా ఉండాలి లేకపోతే చేయడానికి వీలులేదని చెప్పారు, ఒకటికి రెండు సార్లు చేప్పారు అక్కడ ఉన్న రైతులు అందరూ విన్నారు. వీళ్లు బయటకు వచ్చి ఏమిటయ్యా ఇట్లా అంటున్నారు అని 4,5గురు రైతులు తల 100/- రూపాయలు వేసుకొని 500/- రూపాయలు చేసుకొని వెళ్లారు. మీరు బడ్జెటులో 100/- రూపాయలు ప్రొవిజన్ ఉండాలన్నారు, 500/- రూపాయలు తీసుకొని వచ్చాము మంజూరు చేయండి అన్నపుడు, ఆయన నవ్వి అట్లా కాదు గున్నయ్య , ఎందుకు చెబుతున్నాను అంటే బడ్జెటు మీద అంత గౌరవం ఉండేది. ఆయన అనుకొంటే చేయగల్గేవాడు, చేయడం గొప్ప విషయం కాదు. అట్లా కాదు గున్నయ్య పుస్తకాల్లో బడ్జెటు ప్రవిజన్ ఉండాలి కనీసం రూపాయి అయినా ఉండాలి లేకపోతే వచ్చే బడ్జెటులో చేస్తాము, అట్లాగే మీ పైసలు కాదు, బడ్జెటులో ఉండాలి చెప్పారు. '' నాకు అంతా తెలియదు పుస్తాకాల్లో ఏమి వుందో నాకు తెలియదు'' అని గున్నయ్యగారు ముఖ్యమంత్రిగారితో అన్నారు. వచ్చేసారి చేస్తాను, ఎగ్జామిన్ చేయించి లేకపోతే తప్పకుండా చేస్తాము ముఖ్యమంత్రిగారు అన్నారు. బడ్జెటులో ఉంటేనే చేస్తాను లేకపోతే చేయడానికి వీలులేదని ఆలోచనతోటే చేయలేదు. వాళ్లు బడ్జెటు యొక్క పవిత్రతను ఎట్లా కాపాడాలో, ప్రాముఖ్యతను ఎట్లా కాపాడాలోబడ్జెటు అంటే ఎంత గౌరవం ఉండేదో ఒకసారి ఆలోచన చేయండి. కాని ఇప్పుడు అట్లాలేదు. వాస్తవంగా బడ్జెటులో 2003-2004 సంవత్సరానికి ప్లాన్ బడ్జెటు 13,175 కోట్ల 56 లక్షల రుపాయలు అన్నారు. నేను గత అనుభవాలను బట్టి చూస్తే ఒరిజినల్ బడ్జెటు కాస్త సప్లమెంటరీ బడ్జెటు అయిపోయింది. అసెంబ్లీ అయిన తరువాత ముఖ్యమంత్రిగారు జిల్లాలకు పోయినప్పుడు 100, 200 కోట్ల రూపాయలు బడ్జెటు ఆమోదం లేకుండానే ప్రకటించడం అది సప్లమెంటరీ బడ్జెటు కాస్తా ఒరిజనల్ బడ్జెటుగా అయిపోయే పరిస్థితి వుంది. ఈ ప్రభుత్వానికి బడ్జెటు మీద ఎంత గౌరవం వుందో ఒకసారి ఆలోచించమని చెబుతున్నాను. గతంలో జన్మభూమి కార్యక్రమం, వెలుగు కార్యక్రమం, ముందడుగు కార్యక్రమం ఇవి అన్నీ అయిపోయి మలుపు ఎదో ఒకటి వచ్చింది. ఇవి అన్నీ బయటవి బడ్జెటులో వుండవు. వాటికి బడ్జెటులో ప్రొవిజన్ ఉండదు, కాని బయట పనులు జరిగిపోతాయి . బడ్జెటులో మంజూరు అయినవి జరగవు అవి మూలపడిపోతాయి. ఈ బడ్జెటు పవిత్రతను

గురించి ఇంకా చెప్పుకోవాలి. గతంలో బడ్జెటు అసెంబ్లీలోప్రవేశ పెడుతున్నారు అంటే ఏమి వస్తుందో అనే ఆలోచనతోటి ఎంఎల్ఏ బెంచీలు ఫుల్‌గా వుండేవి.

ము.12.40

ఇక్కడే కాదు పార్లమెంట్‌లో కూడా మొత్తం లోక్‌సభ సభ్యులు, రాజ్యసభ సభ్యులు బడ్జెట్ చదివేవరకు పన్నులు ఏమైనా పెంచారో, తగ్గించారో, బడ్జెట్ స్వరూపం ఎట్లా ఉందో అనే విషయాలపై ఒక ఆసక్తి, ఇంట్రెస్ట్ చూపించేవారు. ఇప్పుడు అదంతా ఏమీలేదు. బడ్జెట్ ప్రవేశపెట్టిన నాడే సగం మంది కూడా లేరు. ముసాయిదా బడ్జెట్ పెట్టారు కాబట్టి చూస్తారా, చస్తారా అనే ఆలోచనతో ఎవరూ లేరు. బడ్జెట్ మీద చర్చ సందర్భంగా ఈరోజు ఎంతమంది ఉన్నారు? గతంలో బడ్జెట్ ప్రవేశపెడితే ఆరోజు రేడియోలో ప్రత్యేకంగా వార్తలు వినటం, తెల్లవారగానే పేపర్లు చూడటం చేసేవారు. ఈనాడు బడ్జెట్‌కు అటువంటి పవిత్రత లేకుండాపోయింది. ఈనాడు ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించేది ఒకటి, వాస్తవంగా ఖర్చుపెట్టేది మరొకటి. 2001-02లో బడ్జెట్‌లో పెట్టింది రూ.1,082 కోట్లు. కాని దానిని రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో రూ.9,075గా చేశారు. ఆ సంవత్సరం ఎకౌంట్స్ వచ్చేసరికి రూ.7,968 మాత్రమే. సుమారు రూ.2,100 మనం ఆమోదం తెల్పిన బడ్జెట్‌కంటే తక్కువగా ఖర్చుపెట్టారు. ఈ ప్రభుత్వం నిజంగా బడ్జెట్‌ను చాలా గొప్పగా మంజూరుచేయటం, ప్రజలను మభ్యపెట్టటం కార్యక్రమంగా పెట్టుకున్నది. ఇన్ని వేల కోట్ల రూపాయలు, వందల కోట్ల రూపాయలు ఆయా శాఖలకు కేటాయిస్తున్నామని చెప్పటం, వాస్తవ ఎక్స్‌పెండిచర్ చూస్తే 10%, 15%, 20% తక్కువగా ఖర్చుచేయటం వారికి ఆనవాయితీగా, అలవాటుగా అయిపోయింది. 2002-03 సంవత్సరంలో బడ్జెట్ ఎస్టిమేట్స్ రూ.11,299.50 కోట్లు కాగా రివైజ్డ్ ఎస్టిమేట్స్ రూ.9,998.43 కోట్లు. అదే సంవత్సరంలో ఎకౌంట్స్‌లోకి రూ.500 కోట్లు నుండి రూ.100 కోట్ల వరకు తక్కువ వచ్చిన పరిస్థితి ఉన్నది. ఈ సభముందు పెట్టి బడ్జెట్ అప్రూవల్ తీసుకోవటం, సభ్యులతో ఆమోదం తీసుకుని ప్రజలకు ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెడతామని మభ్యపెట్టటం జరుగుతోంది. నీటిపారుదలశాఖవారిని చూస్తున్నాము. నిజంగా ఇంత డబ్బు కేటాయిస్తే అభివృద్ధి జరుగుతుందని ఆశపడినవారు తీరా ఖర్చువచ్చేసరికి పూర్తిగా చేయకపోవటం నిరాశాజనకంగా ఉన్నది. ఇది ఈ ప్రభుత్వానికి అలవాటుగా మారినది. రూ.13,175.56 కోట్లు ఇప్పుడు బడ్జెట్‌లో పెట్టారు. కనీసం రూ.10,000 కోట్లు అయినా వచ్చే సంవత్సరం తప్పనిసరిగా ఖర్చుపెడతారనే నమ్మకం కలుగచేయాలని మనవిచేస్తున్నాను. మీరు రూ.13,175.56 కోట్లు ప్లాన్డ్ బడ్జెట్‌లో అప్రూవల్‌కు పెట్టారు. ఆర్థికశాఖామంత్రిగారు మాట్లాడేప్పుడే ఆయనమీద నమ్మకం ఉండదని ఆయన చెప్పారు. వారి బడ్జెట్ ప్రసంగంలో ఒకసారి చెబితే నమ్మరని మరలమరల వాగ్దానం చేస్తున్నామని, గిల్టీ కాన్షెస్‌తో మరలమరల వాగ్దానం చేస్తున్నామని చెప్పారు. మీరు కేటాయించిన ఈ రూ.13,175.56 కోట్లు ఖర్చుపెడతామని మీరు హామీ ఇస్తారా? ఖర్చుపెట్టకపోతే దాని సంగతి ఏమిటి? గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బడ్జెట్‌కు కేటాయింపులకు 20%, 25% తక్కువగా ఖర్చుచేసి ఉంటే ఈనాడు లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ పూర్తి అయి ఉండేదా? అప్పుడు అప్పులు తీసుకురాలేదు. ఒక్క రూపాయి ప్రపంచబ్యాంక్‌నుండి, విదేశాలనుండి, కేంద్రప్రభుత్వంనుండి అప్పులు తీసుకురాకుండానే ప్రజలవద్దనుండి వచ్చిన టాక్సెస్‌తోనే ఆ ప్రాజెక్ట్ కట్టారంటే ఒక్కసారి ఆలోచించాలి. ఖచ్చితంగా బడ్జెట్‌లో పెట్టింది ఖర్చుపెట్టారు కాబట్టే అది పూర్తయినది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్, శ్రీశైలం ప్రాజెక్ట్, కృష్ణా బ్యారేజ్‌లేకాకుండా ధవళేశ్వరం కూలిపోతే మరల కట్టడంగాని, ఈవిధంగా చెప్పుకుంటూ పోవచ్చును. ఆరోజు బడ్జెట్‌కు ప్రాముఖ్యత ఇచ్చారు కాబట్టే, బడ్జెట్‌లో కేటాయించిన మొత్తాన్ని పూర్తిచేసేవరకు వదిలిపెట్టలేదు కాబట్టే అవన్నీ పూర్తిచేయగలిగారు.

ప్రభుత్వంయొక్క ఆర్థిక నిర్వహణ చూస్తే మిస్‌మేనేజ్‌మెంట్ ఎక్కువ కన్పిస్తోంది. మొన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ రాజశేఖరరెడ్డిగారు డాక్టర్ అయ్యారు, ఎకనామిస్ట్ అయితే బాగుండేదని చెప్పారు. ఎకనమిస్ట్ కావచ్చు, నేను కాదనటంలేదు. మీ మేధాసంపత్తినిగాని, మీ ఎకనమిస్ట్‌లయొక్క ప్రావీణ్యతనుగాని బడ్జెట్‌లో చూపిస్తే బాగుండేది. మీ బడ్జెట్‌ను చూస్తే అసలు మీకు అవగాహన ఉందా, లేదా అనేది అర్థంకావటంలేదు. మిస్‌మేనేజ్‌మెంట్ చేస్తున్నారని

తెలియచేస్తున్నాను. 1990-91 నుండి 1994-95 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నది. అప్పుడు ఈ రాష్ట్ర ఆదాయ రిసీట్స్ మొత్తం 5 సంవత్సరాలకు కలిపి రూ.35,734.36 కోట్లు కాగా ఖర్చుపెట్టింది రూ.36,681.80 కోట్లు. అంటే మొత్తం 5 సంవత్సరాల్లో రెవెన్యూ డెఫిసిట్ ఎంత ఉందంటే రూ.942 కోట్లు మాత్రమే. 1995-96 నుండి 2001-02 వరకు 7 సంవత్సరాలో రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ రూ.1,49,517 కోట్లు కాగా అందులో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ రూ.16,361 కోట్లు. కాంగ్రెస్ గవర్న్‌మెంట్ రూ.36,681 ఖర్చుపెడితే అందులో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ రూ.13,128 కోట్లుకాగా ఈ ప్రభుత్వం సుమారు రూ.1,50,000 కోట్లు ఖర్చుపెడితే అందులో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కేవలం రూ.16,361. ఈ ప్రభుత్వానికి ఏవిధంగా మరలా ఆదాయం వస్తుందో ఆలోచించాలి. ఏడు సంవత్సరాల్లో ఈ ప్రభుత్వ రెవెన్యూ రిసీట్స్ సుమారు రూ.16,000 కోట్లు. ఈ తెలుగుదేశం ప్రభుత్వం యొక్క మిస్‌మేనేజ్‌మెంట్‌వల్ల మన రాష్ట్రప్రభుత్వం దివాళా తీసే పరిస్థితికి వచ్చింది. దివాళా తీసిందని చెప్పటంలో సందేహంలేదు. సంవత్సరానికి రూ.43,000 కోట్లు ఆదాయం ఉన్నప్పుడు రూ.57,000 కోట్లు ఇంకా అప్పులు అవుతున్నాయని చెప్పినప్పుడే ఈ ప్రభుత్వం దివాళా తీసిందని చెప్పవచ్చును. ఆర్థిక నిర్వహణ పూర్తిగా ఫెయిల్యూర్ అయినదని చెప్పటంలో ఎటువంటి సందేహంలేదు. ప్రభుత్వం ఏదైనా అభివృద్ధి సాధించిందంటే రెవెన్యూ డెఫిసిట్‌లో అభివృద్ధి సాధించింది, ఫిస్కల్ డెఫిసిట్‌లో అభివృద్ధి సాధించింది. అప్పులు తేవటంలో బాగా అభివృద్ధి సాధించింది, వడ్డీలు కట్టటంలో బాగా అభివృద్ధి సాధించింది తప్ప ఆస్తులు పెంచటంలో ఈ ప్రభుత్వం పూర్తిగా వెనుకబడిపోయింది, విఫలమైనదని చెప్పకతప్పదు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ.11,670 కోట్ల అప్పులు తెచ్చి రూ.13,258 కోట్ల విలువైన ఆస్తులు కల్పించటం జరిగింది. అప్పుడు అప్పులు, ఆస్తుల రేషియో 1: 1.1 కాగా ఇప్పుడు కనుక చూస్తే ఆ రేషియో 1:0.43గా అయినది. అప్పు ఒక రూపాయి అయితే ఆస్తి 0 .43 పైసలకు పడిపోయింది. ఇది ఈ రాష్ట్ర ప్రభుత్వంయొక్క నిర్వహణ అని చెబుతున్నాను.
మ. 12.50

అధ్యక్షా, సాధారణంగా ఎవరైనా సరే తమ కుటుంబం కోసం ఆస్తులను కూడగడతారు. అలా ఆస్తులు కూడగట్టలేకపోయినా కనీసం వారికున్న ఆస్తులనైనా అమ్మకుండా చాలావరకుకాపాడు కోవడానికి ప్రయత్నిస్తారు. కనీసం ఆ విధంగానైనా తమ వారసులకు అప్పు మిగల్చకుండా వుండడానికి తీవ్రంగా ప్రయత్నిస్తారు. కాని, ఈ ప్రభుత్వం అప్పులు తేవడంలో దిట్ట.ఈ ప్రభుత్వం ఏం చేస్తున్నదంటే విపరీతంగా అప్పులు తీసుకువచ్చింది. కాని వాటికి తగిన ఆస్తులను క్రియేట్ చేయలేకపోగా వున్న ఆస్తులను అమ్మడంలో అభివృద్ధి సాధించింది. ఆ విధంగా మళ్లీ అధికారంలోకిరాబోయే కాంగ్రెస్ గవర్నమెంటుకు అప్పులను వారసత్వంగా ఇవ్వబోతున్నది.

(అధికార పక్ష సభ్యుల వైపు నుండి అంతరాయం)

ఈ ప్రభుత్వం చేస్తున్న అప్పులు చూస్తే తలసరిగా ఒక్కొక్కరిపైన ఎనిమిది వేల రూపాయల అప్పు వుంటుంది. ఈవిధంగా తలసరి ఎనిమిది వేల రూపాయల అప్పు మిగిలించిన ఘనత చంద్రబాబు నాయకత్వంలోని ఈ తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది.

(మళ్లీ అధికార పక్ష సభ్యుల వైపు నుండి అంతరాయం)

అధ్యక్షా, ఈ విధంగా ఈ ప్రభుత్వం ఒక్కొక్కరి తలపైనా ఎనిమిది వేల రూపాయల అప్పుల భారం మోపుతున్నందున ఆర్థిక నిర్వహణలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పకతప్పదు. ఈ విధంగా ఈ ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేస్తున్నది. అధ్యక్షా, ఆవిధంగా నాపై అప్పు భారం వుండడం నాకు ఇష్టం లేదు కాబట్టి ఆ ఎనిమిది వేల రుణాన్ని నేను కట్టేస్తే ప్రభుత్వం చేసిన రుణంతో నాకు ఎటువంటి సంబంధం లేదని ఒక సర్టిఫికెట్ నాకు ఇస్తారా అని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం రు.57,150 కోట్ల అప్పులు తీసుకురావడమే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చిన గ్యారంటీలు ఇంకొక 15, 16

వేలు కలుపుకుంటే మొత్తం రు.70 వేల కోట్ల మేరకు అప్పు తేలుతుంది. ఈవిధంగా అప్పులు తేవడంలో ఈ రాష్ట్రం భారతదేశంలోనే రెండవ స్థానాన్ని ఆక్రమించుకుంది. ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను. ఈ అప్పులు తగ్గించుకోవాలంటే మీరు చేస్తున్న దుబారా ఖర్చులను మానివేయమని నా డిమాండ్. అదేవిధంగా శక్తికి మించిన వాగ్దానాలు కూడా చేయవద్దనికూడా నేను కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు చేసిన వాగ్దానాలు అమలు కావాలంటే దాదాపు 30 వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని నేను ఒక వార్తాపత్రికలో చదవడం జరిగింది. ఇటువంటి విషయాలను ఇకమీదట దయచేసి అర్థం చేసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కనీసం భావి తరాల వారికైనా అప్పులు మిగల్చవద్దని కోరుతున్నాను. కనీసం తెచ్చిన అప్పులనైనా సక్రమంగా వినియోగించి వాటికి తగిన ఆస్తులను క్రియేట్ చేయడం వల్ల ఆదాయం వస్తుంది, తద్వారా రాష్ట్రం ముందుకు వెళుతుంది. దయచేసి ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవలసిందిగా మనవిచేస్తున్నాను. అధ్యక్షా, ఈ ప్రభుత్వం 22వ తేదీన ఇచ్చిన ఆర్థిక సర్వే వివరాల ప్రకారం చూసినట్లయితే ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన అప్పులు ఈ రాష్ట్రం యొక్క GSDP(Gross State Domestic Product)లో ఎంత శాతం వున్నదంటే... అది 1995-96లో సమారు 19 శాతం వుంది. 1996-97లో అది 19.1 శాతం, 1997-98లో 21 శాతం, 19988-99లో కూడా 21 శాతం, 1999-2000 సం.లో 23.2 శాతం, 2000-01లో 25.62 శాతం, 2001-02లో 28.31 శాతం, 2002-03లో 30.29 శాతం మేరకు వుంది. ఈ విధంగా ప్రభుత్వం తెచ్చిన అప్పులు మన రాష్ట్రం యొక్క జి.ఎస్.డి.పి.లో ప్రతి సంవత్సరం 20 శాతానికి పైగా పెరుగుతూనేవున్నాయి. మరి ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ చేస్తామని చెప్పడం ఆత్మవంచన తప్ప మరొకటి కాదు. మీరు ఈ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ కాదు రుణాంధ్రప్రదేశ్‌గా చేస్తున్నారు. అధ్యక్షా, ఇకఈ ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సర్వే రిపోర్ట్ ప్రకారం అందులో పేర్కొన్న వివరాలను ఈ ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆ రిపోర్టులో పేర్కొన్న ప్రకారం Fiscal Deficit(ద్రవ్యలోటు) మరియు మీరు తెచ్చిన రుణాలపై వడ్డీల చెల్లింపులు ఒకసారి చూసినట్లయితే....1995-96లో ద్రవ్యలోటు రు.2445 కోట్లుండగా, రుణాలపై వడ్డీల చెల్లింపు రు.1525 కోట్లుంది. అదే 1996-97లో రు.2763కోట్ల ద్రవ్యలోటుండగా , రు.1839 కోట్లు అప్పులపై వడ్డీ చెల్లించారు. 1997-98లో ఫిస్కల్ డెఫిసిట్ రు.రు.2408 కోట్లు, వడ్డీ చెల్లింపులు రు.2153 కోట్లు, 1998-99లో ఫిస్కల్ డెఫిసిట్ రు.5705 కోట్లు, వడ్డీల చెల్లింపు రు.2644 కోట్లు, 1999-2000 సం.లో రు.4943 కోట్ల మేరకు ఫిస్కల్ డెఫిసిట్, రు.3101 కోట్ల మేరకు రుణాలపై వడ్డీ చెల్లింపులు, 2000-01లో రు.7306 కోట్లు ఫిస్కల్ డెఫిసిట్, రు.4354 కోట్లు రు. రుణాలపై వడ్డీ చెల్లింపులు, 2001-02లో ఫిస్కల్ డెఫిసిట్ రు.6723 కోట్లు, రుణాలపై వడ్డీ చెల్లింపులు రు.5158 కోట్లు, 2002-03లో రు.7499 కోట్ల మేరకు ఫిస్కల్ డెఫిసిట్ రు.6365 కోట్లు రుణాలపై వడ్డీ చెల్లింపులు వున్నాయి. ఆవిధంగా ప్రతి సంవత్సరం ద్రవ్య లోటు మరియు రుణాలపై వడ్డీల చెల్లింపులూ పెరుగుతూనే వున్నాయి. మరి ఈ కాలంలో మనకు వచ్చిన ఆదాయం రు.13,176 కోట్లు కాగా ఈ వచ్చిన ఆదాయం కాస్తా ప్రతి సంవత్సరం ద్రవ్యలోటు మరియు రుణాలపై వడ్డీల చెల్లింపులకే సరిపోయాయంటే ఈ ప్రభుత్వం యొక్క ఆర్థిక నిర్వహణ ఏ మేరకు వుందో మనం అర్థం చేసుకోవచ్చు. పోనీ రాష్ట్రం ఏమైనా అభివృద్ధి చెందిందా అంటే అదీ లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్న ఐదేళ్ల కాలంలో యావరేజిన సంవత్సరానికి ఏడు వేల కోట్ల రెవిన్యూ రిసీట్స్ మాత్రమే వున్నప్పటికీ అంత అప్పులు తేలేదు. కాని తెలుగుదేశం అధికారంలో వున్న ఈ ఏడేళ్ల కాలంలో రెవిన్యూ రిసీట్స్ యావరేజిన సంవత్సరానికి16 వేల వరకు వున్నాయి. అంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పటికంటే ఎక్కువగా వచ్చాయి. అంటే మీరు సంవత్సరానికి దాదాపు తొమ్మిది వేల కోట్ల రూపాయల చొప్పున పన్నులు అధికంగా వసూలు చేశారు. మీరు అధికంగా పన్నులు వసూలు చేసినప్పటికీ అప్పులు పెరిగాయి కాని ఆస్తులు ఏమాత్రం పెరగలేదు. మీ ఆర్థిక నిర్వహణ ఇంత అధ్వాన్నంగా పెట్టుకొని మీరు స్వర్ణాంధ్రను ఏవిధంగా సాధిస్తారో అర్థం చేసుకోవచ్చు. ఇక ఇరిగేషన్ రంగానికి వస్తే ఈ ఏడు సంవత్సరాల్లో ప్రభుత్వం ఒక్క ఎకరం కూడా అదనంగా ఆయకట్టు తీసుకురాలేకపోయింది. కాని ముఖ్యమంత్రి గారేమో కొన్ని లక్షల ఎకరాలు ఆయకట్టులోకి తీసుకురావడం జరిగిందని, కొన్ని లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించడం జరిగిందని చెప్పారు.

(మళ్లీ అధికార పక్ష సభ్యుల వైపు నుండి అంతరాయం)

నేను గుడ్డిగా చెప్పడం లేదు. కావాలంటే మేజర్ ఇరిగేషన్ శాఖ మంత్రి గారు మా జిల్లాకు చెందిన వారే వున్నారు. వారిని అడగండి.

అధ్యక్షా, ఇది నేను చెప్పడం లేదు. కావాలంటే ప్రభుత్వం 22వ తదీన ఇచ్చిన2002-03కు సంబంధించిన ఎకనామిక్ సర్వేలోనే వుంది చూడండి....అందులోని 5.7 అనెగ్జర్‌లోఒకసారి చూడండి.
మ. 1.00

1994-95 లో కెనాల్స్ ద్వారా ఇరిగేట్ అయిన భూమి 21.84 లక్షల హెక్టార్లు . ట్యాంక్స్ ద్వారా 7.69 లక్షల హెక్టార్లు, బావుల ద్వారా 20.17 లక్షల హెకార్లు, ఇతర వనరుల ద్వారా 2.15 లక్షల హెక్టార్లు - మొత్తం 51.85 లక్షల హెక్టార్ల భూమి ఇరిగేట్ అయింది. ప్రతి సంవత్సరానికి సంబంధించిన లెక్కలు ఇక్కడ వున్నాయి. అదే విధంగా 2001-2002లో కెనాల్స్ ద్వారా 20.89 లక్షల హెక్టార్లు ఇరిగేట్ అయింది. దీన్ని 94-95తో పోల్చినపుడు ఒక సుమారు లక్ష హెక్టార్లు తగ్గిపోయింది. మీరు ఇచ్చిన లెక్కల ప్రకారమే చెబుతున్నాను. ట్యాంక్స్ ద్వారా 94-95లో 7.69లక్షల హెక్టార్లు ఇరిగేట్ కాగా, 2001-2002 లో 6.34 లక్షల హెక్టార్లకు తగ్గిపోయింది. బావుల ద్వారా 94-95 లో 20.17 లక్షల హెక్టార్లు ఇరిగేట్ కాగా, 2001-2002 సంవత్సరంలో అది 26.18 లక్షల హెక్టార్లకు పెరిగింది. బావుల క్రింద మాత్రమే సుమారుగా ఆరు లక్షల హెక్టార్ల సాగు పెరిగింది. కాని కెనాల్స్ క్రింద మాత్రం ఒక లక్ష హెక్టార్ల వరకు సాగు తగ్గిపోయింది. అదే విధంగా చెరువుల క్రింద ఒక లక్ష హెక్టార్లు తగ్గిపోయింది. బావుల క్రింద ఆరు లక్షల హెక్టార్లు పెరిగిందంటే అందులో మీ గొప్పతనం గాని, ప్రభుత్వ గొప్పతనం గాని ఏమీ లేదు. ప్రభుత్వం సహకారం అందించిందేమీ లేదు. రైతులే బావులను త్రవ్వుకుని, మోటార్లను తీసుకొచ్చి కష్టపడ్డారు కాబట్టి ఆవిధంగా పెరిగిందే తప్ప మీరు ఒక పది రూపాయలు ఇచ్చి ఆదుకునిందేమీ లేదు. ఇందులో ప్రభుత్వ సహకారం ఏమాత్రం లేదు. ఇదంతా రైతు గొప్పతనమే . పరిస్థితులు ఈవిధంగా వుంటే, మేము లక్షల ఎకరాలను సాగులోకి తీసుకొచ్చాం, లక్షల ఎకరాలను స్థిరీకరించామని ముఖ్యమంత్రిగారు ఏదైతే చెబుతున్నారో దాన్ని ఏవిధంగా నమ్మాలి? ఇదంతా మీ ఎకనామిక్ సర్వేలో వున్న డేటా చెబుతోంది. ఒక్క ఎకరం కూడా యాడ్ కాలేదు, ఇంకా తగ్గిందని సర్వే చెబుతోంది. మేజర్ ఇరిగేషన్ మంత్రి కడియం శ్రీహరిగారు మా జిల్లాకు సంబంధించిన వారు. సార్, మీరు కావాలంటే ఎకనామిక్ సర్వేలో చూసుకోండి. మేము అభాండాలు వేయడం లేదు. అందులో వున్నదే చెబుతున్నాం . ఒక్క తెలంగాణా ప్రాంతమే కాదు, రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలలో వున్న ప్రజలందరూ కూడా ప్రాజెక్టుల కోసం ఆందోళన పడుతున్నారు. సాగు తగ్గుతోందే గాని ఎక్కడా కూడా పెరగడం లేదు. ఈరోజు పదెకరాల రైతు తిండి గింజలు లేక రెండు పూటలా భోజనం దొరకక ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ రాష్ట్ర ప్రజలకు, ఈ దేశ ప్రజలకు పట్టెడు అన్నం పెట్టే రైతన్నకు కనీసం రెండు పూటలైనా భోజనం సరిగా లేకుండా వస్తులుండే పరిస్థితి ఏర్పడింది. మేజర్ ఇరిగేషన్ మినిష్టర్‌గార్కి, ముఖ్యమంత్రిగారు కూడా ఎక్కడి నుంచో చూస్తుండవచ్చు, ఇద్దరికీ మనవి చేస్తున్నాను. ఎస్ఆర్ఎస్‌పి సెకండ్ ఫేజుకు సంబంధించి మన ముఖ్యమంత్రిగారు 1996లో పార్లమెంటు ఎన్నికల సమయంలో వరంగల్ జిల్లాలో శంఖుస్థాపన చేశారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలలో 4.40 లక్షల ఎకరాలను సాగు లోకి తీసుకరావాలే ఉద్దేశ్యంతో ఈ సెకండ్ ఫేజుకు శంఖు స్థాపన చేశారు. దానికి కేంద్ర జల సంఘం నుంచి అనుమతి, ఇతరత్రా అనుమతులన్నీ కూడా వచ్చాయి. శంఖుస్థాపన చేసి ఏడు సంవత్సరాలైంది, ఇప్పటి వరకు పది, ఇరబై కోట్ల రూపాయల కంటె ఎక్కువ ఖర్చు పెట్టలేదు. భూసేకరణ కూడా పూర్తి కాలేదు. మాకు ఇచ్చిన లెక్కల్లో ఆ ప్రాజక్టుకు ఎంత కేటాయించారో మంత్రిగారు ఏమీ చెప్పలేదు. బడ్జెటు పుస్తకంలో కూడా ఆవిషయం గురించి ఏమీ చెప్పలేదు. వరంగల్ జిల్లాలో 1,13,570 ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 68914 ఎకరాలు, నల్గొండ జిల్లాలో 2,57,516 ఎకరాలు, ఆదిలాబాదు జిల్లాలో 1,47,000 ఎకరాలకు మొత్తం సుమారు ఐదు లక్షల ఎకరాలకు సాగు నీరందించే అవకాశం వున్న పెద్ద ప్రాజెక్టు అది. 1982 వరకు అధికారంలో వున్న కాంగ్రెస్ హయాంలో ఎస్ఆర్ఎస్‌పి ని కట్టారు. వరంగల్‌లో 234 కిలోమీటర్ల వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నపుడే త్రవ్వారు. ఆ సంవత్సరం తర్వాత ఐదు సంవత్సరాలు కూడా త్రవ్వారు. ఇవతల వున్నది కేవలం 50 కిలోమీటర్లు మాత్రమే . కాకపోతే సెకండ్ ఫేజు ఒక ముప్పై , నలభై కిలోమీటర్లు వుంటుంది. మేము ప్రాజెక్టులు కట్టాం , కనీసం మీరు కాల్వనైనా త్రవ్వండి. రూ. 1258కోట్ల అంచనాకు టెక్నికల్ శాంక్షన్ ఇచ్చారు. బడ్జెటులో ఈ సంవత్సరం ఎంత కేటాయిస్తున్నారు? ఎప్పటివరకు

ఎస్ఆర్ఎస్పి ని పూర్తి చేస్తారు? సెకండ్ ఫేజు క్రింద నాలుగు లక్షల ఎకరాలకు పైగా సాగు అయ్యే అవకాశం వుంది, చాలా పెద్ద ప్రాజెక్టు ఇది, ఎప్పటి వరకు పూర్తి చేస్తారు? రూ. 1258కోట్లు ఖర్చు చేస్తే పూర్తి అవుతుంది. ఒక్కొక్క సంవత్సరానికి 20 శాతం, 25శాతం, 30 శాతం నిధులు ఇస్తున్నారు, అసలు ఎప్పుడు పూర్తి చేస్తారో మేజర్ ఇరిగేషన మంత్రిగారు మాట్లాడినపుడైనా చెప్పాలి, లేదా ఆర్థిక శాఖామంత్రిగారు మాట్లాడినపుడైనా దయచేసి చెప్పాలని కోరుతున్నాను. నా డిమాండు ఏమంటే ఈ బడ్జెటులో కనీసం రూ. 200 కోట్లు అయినా కేటాయించండి. ఆ లెక్కన ఇస్తేనే ఒక ఆరేడు సంవత్సరాలలో పూర్తి చేయడానికి అవకాశం వుంటుంది.

అదే విధంగా వరద కాలువకు 1991లో శంఖుస్థాపన చేశారు. 1996లో రూ. 1337కోట్లతో టెక్నికల్ శాంక్షన్ ఇచ్చారు. దీనికి కేంద్ర జల సంఘం అనుమతి కూడా వచ్చింది. 20 టిఎంసిల కెపాసిటీతో కరీంనగర్, వరంగల్, నల్గొండ జిల్లాలలో 2.20లక్షల ఎకరాలకు సాగు నీరిచ్చే ఈ వరద కాలువను కూడా వెంటనే చేపట్టాలి. ప్రతి సంవత్సరమూ భూసేకరణలో సమస్యలు వస్తున్నాయని, రైతలేదో ఇబ్బంది పెడుతున్నారని చెప్పి సమయాన్ని గడిపేయడం న్యాయం కాదు. దీనికి ఈ బడ్జెటులో ఎన్ని నిధులు కేటాయిస్తున్నారు, ఎప్పటి వరకు పూర్తి చేస్తారు, అసలు చేస్తారా? లేదా? దయచేసి చెప్పవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను . ఎస్ఆర్ఎస్పి సెకండ్ ఫేజుకు గాని, మొదటి ఫేజుకు గాని నీళ్లు రావాలంటే ఎల్లంపల్లి దగ్గర ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాలి. దాన్ని మానేరు డ్యాము వరకు లిఫ్ట్ చేయాలి. ఆవిధంగా చేస్తేనే మనం అనుకున్న భూమి సాగులోకి వస్తుంది. కాబట్టి ఎల్లంపల్లి ఎత్తిపోతల పథకం ఎప్పుడు మొదలు పెడతారు? అసలు దానికి సంబంధించి ఆలోచన ఏమైనా వుందా? ఎంత డబ్బు కేటాయిసున్నారు? నలభై టిఎంసిల నీరు సుమారుగా కావాలి . దాని ద్వారా 65 టిఎంసిల నీరు ఎస్ఆర్ఎస్పి ఫస్ట్ ఫేజు, సెకండ్ ఫేజుకు రావలసిన అవసరం వుంది. దీన్ని కడితేనే భవిష్యత్తులో ఈ కాలువలకు నీరు ఇవ్వడానికి అవకాశం వుంటుదని నాకున్న పరిజ్ఞానం ప్రకారం చెబుతున్నాను. కాబట్టి దయచేసి ఈ విషయం గురించి చెప్పవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, పోయిన స్థానిక సంస్థల ఎన్నికల ముందు మన ముఖ్యమంత్రిగారు ఆఘమేఘాల మీద దేవాదుల ప్రాజెక్టుకు, సర్వే చేయించారో లేదో తెలియదు గాని, శంఖుస్థాపన చేశారు. ఒకటి రెండు నెలలుంటే దానికి శంఖుస్థాపన చేసి కూడా రెండు సంవత్సరాలు పూర్తవుతోంది. పోయిన సంవత్సరం రూ. 50కోట్లు కేటాయించామన్నారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. ఈ సంవత్సరం ఎంత కేటాయిస్తున్నారు? మీరు చెప్పిన దాని ప్రకారం 2003 సంవత్సరానికి సర్వే పూర్తి చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల వరకు ఏవేవో కాకమ్మ కథలు చెప్పి పరిస్థితిని దాటేసుకుని పోయే ఆలోచన ప్రభుత్వానికి వున్నట్లు కనబడుతోంది. అయినా అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి అలవాటే. 1983లో ఎస్ఆర్ఎస్పి కి ఎన్.టి.రామారావుగారు శంఖుస్థాపన చేశారు, 1996లో చంద్రబాబుగారు ఎస్ఆర్ఎస్పి సెకండ్ ఫేజుకి శంఖుస్థాపన చేశారు. ఒకే కాకతీయ కెనాలుకు మూడు, నాలుగు చోట్ల ప్రారంభోత్సవం చేయడం, గత సంవత్సరం నీళ్లు వదలి పెట్టడం జరిగింది. అది వేరే విషయం . అసలు దేవాదుల సంగతేంటి? 2003 సంవత్సరం వరకు దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేస్తామని మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు చెప్పినట్లు ఎక్కడో ఒకసారి పేపర్లో చూశాను. అసలు సర్వేనే పూర్తి కాలేదు. అసలు ఎక్కడ కడుతున్నారు, ఎన్ని చోట్ల లిఫ్ట్ చేస్తారు? పర్యావరణ అనుమతి, కేంద్ర జల సంఘం అనుమతి ఇతరత్రా అన్నీ వచ్చాయా? వస్తే ఈ దేవాదుల ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తారు? అసలు ఎన్ని సార్లు తెలంగాణా ప్రజలను మోసం చేస్తారు? ఎస్ఆర్ఎస్పి సెకండ్ ఫేజుకి 1996లో శంఖుస్థాపన, మరొకసారి దేవాదుల ప్రాజెక్టుకు శంఖుస్థాపన, ఇంకొక సారి వరద కాలువకు శంఖుస్థాపన, మరొకసారి కల్వకుర్తి, భీమా ప్రాజెక్టులకు శంఖుస్థాపన ఈవిధంగా చేసుకుంటూ తెలంగాణా ప్రజలను ఎన్ని సార్లు మోసం చేస్తారు? వెనుకబడ్డ ప్రాంతమైన తెలంగాణాను ఈ ప్రభుత్వాలేమీ పట్టించుకోవడం లేదనే ఆందోళన ఈ ప్రాంత ప్రజల్లో వుంది. తిండి దొరకని పరిస్థితుల్లో ఈరోజు సాగునీరు అందించవలసిన అవసరం ఎంతైనా వుంది. సాగునీటి కోసం తెలంగాణా ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

వాళ్ల ఆందోళన పోవాలంటే మీరు ప్రాజెక్టులకు నిధులు కేటాయించి, ఖర్చు చేసి వెంటనే ఆ కార్యక్రమాలు చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ. 1.10

ఇవేకాకుండా ఎన్నో ప్రాజెక్టులు ఉన్నాయి, శ్రీశైలం కుడిగట్టు కాలువ 2 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చేది, లెండి ప్రాజెక్టు 27 వేల ఎకరాలకు నీరు ఇచ్చేది, ప్రాణహిత ప్రాజెక్టు 58 వేల ఎకరాలకు, దిగువ పెనుగంగ 40 వేల ఎకరాలకు, నిజాంసాగర్ ఎత్తిపోతల పథకం 80 వేల ఎకరాలకు, అలిమినేటి మాధవరెడ్డి కాలువ 2 లక్షల 70 వేల ఎకరాలకు, భీమా ఎత్తిపోతల పథకం 2 లక్షల ఎకరాలకు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం 2 1/2 లక్షల ఎకరాలకు , వంశధార ప్రాజెక్టు 1 లక్షా 46 వేల ఎకరాలకు నీరు ఇచ్చేది. అదేవిధంగా సింగూరు ప్రాజెక్టు, నెట్టెంపాడు – ఇలా ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ చదవాలంటే అరగంట పడుతుంది. ఈ ప్రాజెక్టులన్నింటికీ ఎప్పుడు డబ్బు ఇస్తారు? వీటిని ఎప్పుడు పూర్తి చేస్తారు? వీటి గురించి చెప్పుకొంటూ, చెప్పుకొంటూ రాజకీయ పబ్బం గడుపుకోవడమేనా లేకుంటే పూర్తి చేసేది ఉందా లేదా? వీటి గురించి ప్రభుత్వం వివరంగా సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. మనకు పదవులు శాశ్వతం కాదు, పదవులు వస్తాయి, పోతాయి. కాని పదవిలో ఉన్నప్పుడు ఏం చేసామో గుర్తు ఉండేట్టు చేయాలి. అందువల్ల కడియం శ్రీహరిగారికి మనవిచేస్తున్నాను. మన పదవులు శాశ్వతం కాదు....

శ్రీ కడియం శ్రీహరి ః మొన్ననేకదా మీ నియోజకవర్గానికి ఇచ్చాము....

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ ః అసలు కాలువలు పూర్తి కాలేదు. అందుకోసమే చెపుతున్నాను. ఇక పరిశ్రమల విషయానికి వస్తే ముఖ్యమంత్రిగారు దావోస్‌కు పోతుంటారు, సింగపూర్‌కు పోతుంటారు, అమెరికాకు పోతుంటారు, ఇంకా ఎక్కడెక్కడికో పోతుంటారు. నేను ఈ ప్రభుత్వాన్ని స్ట్రెయిట్‌గా అడుగుతున్నా , గత 8 సంవత్సరాలుగా కనీసం వెయ్యి మందికి ఉద్యోగం ఇచ్చే పరిశ్రమ ఏదైనా తెచ్చారా చెప్పండి? నాలుగైదు సార్లు దావోస్‌కు పోయారు, సింగపూర్‌కు పోయారు, అమెరికాకు పోయారు, చైనాకు పోయారు. మమ్ములను కూడా పంపించారు, మేము కూడా పోయాం . మీరు వెయ్యి మందికైనా ఉపాధి కల్పించే ఒక ఫ్యాక్టరీ తెచ్చారా? ప్రక్కనున్న తమిళనాడు రాష్ట్రాన్ని చూడండి, కరుణానిధిగారు పెద్దగా చదువుకొన్న వ్యక్తి కాదు, పెద్ద ఎకానమిస్ట్ కాదు, ఆయన మామూలుగా చదువుకొన్న వ్యక్తి. అయినా ఆయన హయాములో అక్కడ 3 కార్ల ఫ్యాక్టరీలు, ఆటోమొబైల్ ఫ్యాక్టరీలు వచ్చాయి. అదేవిధంగా కర్నాటక రాష్ట్రంలో పటేల్, ఎస్.ఎం . కృష్ణ హయాములో 3 కార్ల ఫ్యాక్టరీలు వచ్చాయి. మన రాష్ట్రంలో ఒక్క కార్ల ఫ్యాక్టరీ కాదు కదా, కనీసం బొమ్మల ఫ్యాక్టరీ అయినా వచ్చిందో లేదో తెలియదు. డ్వాక్రా మహిళలు చేసే బుట్టలు, పిట్టలు – ఆ ఫ్యాక్టరీలు ఉంటే ఉండవచ్చు కాని ఒక్క ఫ్యాక్టరీ కూడా రాలేదు. అవి కూడా తక్కువేనని అంటున్నారు మావైపు సోదరీమణులు. నేను ఒక్కటే మనవిచేస్తున్నాను. మన ముఖ్యమంత్రిగారు ఒక్క ఫ్యాక్టరీ కూడా తేలేకపోయారు. మన ముఖ్యమంత్రిగారికి ఎంత పరపతి ఉంది, ఎంత ప్రచారం ఉందంటే ఉదయం లేచింది మొదలు అంతర్జాతీయ లెవల్లో మాట్లాడతారు. ఒకనాడు బిల్ గేట్స్‌తో మాట్లాడతారు, ఇంకొకనాడు బుష్ తో మాట్లాడతారు, బిల్ క్లింటన్‌తో మాట్లాడతారు, టోనీ బ్లెయిర్‌తో మాట్లాడతారు. ఇంత పరపతి ఉన్న నాయకుడు వంద మందికి ఉద్యోగాన్ని కల్పించే ఒక ఫ్యాక్టరీని కూడా తేలేదు అంటే ఏమనుకోవాలి? నిజంగా పరిశ్రమలు తేవాలనే ఆలోచన ఉందా? నేను ముఖ్యమంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే మనం ఇన్ని సంవత్సరాలు పదవిలో ఉండాలి అని కాదు, పదవిలో కొనసాగడానికి చేసే కార్యక్రమం కాదు, మనం ఉన్నప్పుడు ఈ రాష్ట్రానికి ఏం చేసాం, ఎన్ని ఫ్యాక్టరీలు తెచ్చాం, ఎన్ని ప్రాజెక్టులను కట్టాం అనేది ముఖ్యం . తెలుగుగంగ ప్రాజెక్టు 20 సంవత్సరాలైనా ఇప్పటికీ పూర్తి కాలేదు. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ విషయానికి వస్తే ఈ రాష్ట్రంలో 1 లక్షా 41 వేల యూనిట్స్ మూతపడ్డాయి. 1 లక్షా 41 వేల యూనిట్స్ మూతపడ్డాయంటే ఈ ప్రభుత్వంయొక్క గొప్పతనం అనుకోవాలా? అసమర్థత అనుకోవాలా? ఏమనుకోవాలి? 1 లక్షా 41 వేల యూనిట్స్ మూతపడడం వల్ల 15 లక్షల మంది నిరుద్యోగులై రోడ్డు మీద పడ్డారు. ఒక వంద మందికి ఉద్యోగం ఇవ్వడం కాదు, ఉద్యోగాలు ఉన్నవాళ్లు 15 లక్షల మంది నిరుద్యోగులయ్యారు.

అంతేకాదు, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మేజర్ అండ్ మీడియం ఇండస్ట్రీస్ విషయం తీసుకొంటే 387 ఫ్యాక్టరీస్ మూతపడ్డాయి, బి.ఐ.ఎఫ్.ఆరు. కు పోయాయి. 387 ఇండస్ట్రీస్ మూతపడితే సుమారు 1,95,480 మంది ఉద్యోగులు రోడ్డు మీద పడతారని బి.ఐ.ఎఫ్.ఆర్. వారు సలహా ఇచ్చారు. ఇన్ని ఫ్యాక్టరీలను క్లోజ్ చేసారంటే ఈ ప్రభుత్వంయొక్క సమర్థత ఎంత ఉందో ఆలోచించండి. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్, మీడియం మరియు మేజర్ ఇండస్ట్రీసే కాకుండా కొఆపరేటివ్ సంస్థల క్రింద ఉన్న 23, 24 ఫ్యాక్టరీస్‌ను, కొఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్‌నుగాని, షుగర్ ఫ్యాక్టరీస్‌నుగాని అమ్మివేయడం జరిగింది. కొఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్‌కుగాని, షుగర్ ఫ్యాక్టరీస్‌కుగాని ఒక్కొక్కదానికి ప్రభుత్వం 30 నుంచి 40 కోట్ల రూపాయలవరకు ఖర్చుపెడితే వాటిని కారు చౌకగా కేవలం 5 నుంచి 10 కోట్ల రూపాయలవరకు అమ్మివేయడం జరిగింది. ఈ ఫ్యాక్టరీలు, మిల్స్‌లో సుమారు 11 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ డబ్బు ఇరుక్కొని ఉంది, వీటిని ప్రైవేటువారికి ధారాదత్తం చేయడంవల్ల వేలాది మంది నిరుద్యోగులు బజార్లలో పడ్డారని తెలియజేస్తున్నాను. పరిస్థితి ఈవిధంగా ఉంటే ముఖ్యమంత్రిగారేమో ఫ్యాక్టరీస్ వచ్చాయి, లక్షల కోట్లు, వేల కోట్లు పెట్టుబడిగా వస్తుందని చెప్పారు. 2001 డిసెంబరు లో అందరు పారిశ్రామికవేత్తలను పిలిచినప్పుడు 37 వేల కోట్ల రూపాయలమేరకు ఎం .ఒ.యు. లపై సంతకాలు అయ్యాయని చెప్పారు. కాని ఇంతవరకూ 3, 4 వేల కోట్ల రూపాయలు కూడా రాలేదు. నేను మీద్వారా ఒక విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. పోయిన జనవరి 5,6 తారీఖులలో పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ – భాగస్వామ్య సమ్మేళనం జరిగింది. ఆ సమ్మిట్‌కు దేశ హోం మంత్రి అధ్వానీగారు, 23 దేశాల ప్రతినిధులు కూడా వచ్చారు. అయితే జరిగింది ఏమిటి? 23 విదేశాలనుంచి ప్రతినిధులు వస్తే ఫైవ్ స్టార్ హోటళ్లలో వారికి విందులు, వినోదాలు జరిగాయి, వారికి చార్మినార్ చూపెట్టారు, ఫిల్మ్ సిటీ చూపెట్టారు, ఎన్.టి.ఆర్. గార్డెన్ చూపెట్టారు, మంచి విందు భోజనం పెట్టి పంపించారు. అప్పుడు 17 వేల కోట్ల రూపాయలమేరకు యం .ఓ.యు. ల మీద సంతకాలు అయ్యాయన్నారు, అవి ఉన్నాయో, లేవో తెలియదు కాని ప్రభుత్వ డబ్బు మాత్రం ఖర్చయింది. దీనివల్ల జరిగింది ఏమిటి? ఈ రాష్ట్రానికి ఏమీ జరగలేదు, ఒక్క రూపాయి కూడా లాభం రాలేదు. జరిగింది ఏమిటంటే తెలుగుదేశం మంత్రులకు వారితో పరిచయాలు ఏర్పడ్డాయి, సంబంధాలు పెరుగుతున్నాయి, వారి స్వంతానికి అక్కరకు వస్తే రావచ్చు, రేపు ఎన్నికలలో అక్కరకు రావచ్చేమో తెలియదు కాని ఈ రాష్ట్రానికి మాత్రం జరిగింది ఏమీ లేదని తెలియజేస్తున్నాను. నేను ఒక్కటే మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుగారు అధికారంలోకి వచ్చిన తరువాత 3 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి, ఇంతవరకూ ఒక్కటికూడా భర్తీ చేయలేదు, కనీసం ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టులను కూడా భర్తీ చేయలేదు. లక్షలాది మంది నిరుద్యోగులు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీలలో రిజిస్టర్ చేసుకొని ఉన్నారు, కాని ఒక్క ఖాళీ కూడా భర్తీ కాలేదు. ఈ రకంగా ప్రభుత్వం ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్నదని మనవిచేస్తున్నాను.

అంతేకాకుండా వ్యవసాయ విషయానికి వస్తే అనేక మంది మాట్లాడారు.

మ.1.20

అధ్యక్షా విద్యుత్తు విషయం తీసుకుందాము. 1956లో 5150 మెగావాట్లకు విద్యుత్తును ప్రభుత్వం పెంచగలిగింది. 1983లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రంగాన్ని నిర్లక్ష్యం చేసి ఐదేళ్ల పాటు ఈ రాష్ట్రంలో తమ యిష్టం వచ్చినట్లు చేశారు. 1983కి ముందు పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, మహరాష్ట్ర, కర్నాటక, కేరళ మొదలగు ఏడు రాష్ట్రాలకు సర్‌ప్లస్ కరెంట్‌ను సప్లయ్ చేసిన ఘనత ఈ రాష్ట్రానికి వుంది. ఈ ప్రభుత్వం హై రేటుకు కరెంట్‌ను కొంటోంది. మెగావాట్ ఉత్పత్తికి రు . 2 కోట్లు, రు. 3 కోట్లు ఖర్చయ్యేది, రు. 4 కోట్లకు, రు. 5 కోట్లకు కొంటున్నాము. రూరల్ ఏరియాస్ విషయంలో , చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంవత్సరానికి 50 వేల కనెక్షన్స్‌ను రైతులకు యిస్తామని చెప్పడం జరిగింది. ఈ ఏడు సంవత్సరాల్లో 3 లక్షల 50 వేల కనెక్షన్స్ యివ్వవలసి వున్నది. గత సంవత్సరం వరకు ఈ అంశాన్ని బడ్జెట్‌లో పెట్టారు. కనీసం 700 కనెక్షన్స్ అయినా యిచ్చారా అని అడుగుతున్నాను. ప్రతి సంవత్సరం 50 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్స్ యిస్తామని బడ్జెట్‌లో పెట్టి, రైతులను మభ్యపెట్టి దగా చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో యస్‌సి, యస్‌టి, బిసిల

వ్యవసాయబావులు 5000 దాకా విద్యుత్ కనెక్షన్స్ లేనందున నిరుపయోగంగా పడివున్నాయి. ప్రభుత్వం డబ్బు యిచ్చి బావులను తవ్వించింది. కొంతమందికి మోటర్స్ వున్నాయి. కొంతమంది పర్ హెచ్‌పి రు. 3,300 చొప్పున కట్టారు. జీవన్‌ధార బావులకు కూడా కనెక్షన్ యిచ్చే పరిస్థితి లేదు. యస్‌సి, యస్‌టి, బిసి, వీకర్ సెక్షన్స్ కాలనీలకు సంబంధించి ఒక్క కాలనీకి కూడా ఎలక్ట్రిఫికేషన్ చేసే పరిస్థితి లేదని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, 4 సంవత్సరాల క్రితం ప్రభుత్వం సుమారు 2 లక్షలమంది రైతుల దగ్గర నుండి 3 హెచ్‌పి మోటర్ కొరకు రు. 3,300, 5 హెచ్‌పి మోటర్ కొరకు రు. 5,500 చొప్పున సుమారు రు. 70 కోట్లు కట్టించుకుంది. ఎందుకు ఈ రకంగా కట్టించుకుంటున్నారని అడిగితే పోల్, వైర్, మ్యాచింగ్ మెటీరియల్ యిస్తామని చెప్పారు. నాలుగు సంవత్సరాలు పూర్తయి, 5వ సంవత్సరం నడుస్తున్నా పోల్స్, వైర్, మెటీరియల్ ఏదీ యివ్వలేదు. రెండు, మూడు పోల్స్‌కు సర్వీస్ వైర్ పెట్టుకొని బావుల దగ్గరకు రాత్రులు వెళ్లి, దొంగలు ఎత్తుకుపోతారేమోననే ఆలోచనతో రైతులు కాపలా వుండే పరిస్థితి వుందంటే, ప్రభుత్వ నిర్వాకం ఏవిధంగా వుందో గమనించవలసిందిగా కోరుతున్నాను. అంతే కాకుండా ''మూలిగే నక్క మీద తాటికాయ పడినట్లు''గా రైతులను ఈ ప్రభుత్వం మోసం చేస్తోంది. ఒకవైపు విద్యుత్ ఛార్జెస్ పెంచకుండానే పరోక్షంగా పెంచుతోంది. తెలుగుదేశం సహచర శాసనసభ్యులారా, మీకు తెలుసో లేదో, ట్రాన్స్‌కో ద్వారా ఒక ఆర్డర్ ఎఇలకు, డిఇలకు వెళ్లింది. ఇకముందు 2 హెచ్‌పి, 3 హెచ్‌పి వుండదట. మినిమం 5 హెచ్‌పి వుంటుందట. 2 హెచ్‌పి, 3 హెచ్‌పి అంటే తక్కువ డబ్బు అంటే రు. 1000, రు. 1200 కడితే సరిపోతుంది. 5 హెచ్‌పి అంటే మినిమం రు.2500 కట్టవలసి వుంటుంది. రు. 1000, రు. 1200 బిల్ కట్టినా డిపార్ట్‌మెంట్ వారు స్టార్టర్స్, మోటర్స్ పీక్కుపోతున్నారు. లేదా పీకి బావుల్లో వేస్తున్నారు. అటువంటిది మినిమం 5 హెచ్‌పి అంటే రైతులు భరించలేరు. దయచేసి ఈ విషయం నోట్ చేసుకోవలసిందిగా కోరుతున్నాను. ఫైనాన్స్ మినిస్టర్ గారు సభలో లేరు. మినిమం 5 హెచ్‌పి అనేదాన్ని వెంటనే విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను. లేనట్లయితే రైతుల నుండి ఆందోళన వచ్చి తీరుతుందని తెలియజేస్తున్నాను. మూలిగే నక్క మీద తాటికాయ పడి నడుం విరిగి నక్క చచ్చినట్లు రైతులు చనిపోతారు. ఇప్పుడే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వెంటనే దీన్ని విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల బాధ్యత వుందా, లేదా అని అడుగుతున్నాను. మన ముఖ్యమంత్రిగారు గత జూలై నెలలో వర్షాకాలంలో, 2002 ఆగస్ట్ 15వ తేదీ నుండి ఈ రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదార్లకు అందరికీ రోజుకు 24 గంటలు కరెంట్ యిస్తామని అన్నారు. ఆ మాటలు రాష్ట్రంలోని 23 లక్షలమంది విద్యుత్ వినియోగించే రైతాంగం నమ్మారు. పేపర్‌లో అడ్వర్‌టైజ్‌మెంట్ యివ్వడమే కాకుండా, టివిలో చెప్పడమే కాకుండా స్వయంగా ముఖ్యమంత్రి శాసనసభలో చెప్పడం వల్ల, వారికున్న ఎకరం, రెండెకరాల పొలాలలో అప్పులు తెచ్చి ఎరువులు, విత్తనాలు తెచ్చి నాట్లు వేశారు. ఆగస్ట్ 15 నాడు పెద్ద ఎత్తున ప్రారంభోత్సవం చేశారు. నేను చాలాసంతోషపడ్డాను. నాకు కూడా వ్యవసాయం వుంది కనుక 24 గంటలు కరెంట్ వుంటుందంటే సంతోషపడ్డాను. ఈసంవత్సరమైనా పంటలు పండుతాయని అనుకున్నాను. ఆగస్ట్ వెళ్లిపోయి, సెప్టెంబర్ వచ్చిందో లేదో 24 గంటలు కరెంట్ కాదు కదా 2 గంటలు, 3 గంటలు కూడా కరెంట్ రాకుండా పోయింది. ముఖ్యమంత్రి ఈమాట అనకపోయి వుంటే రైతులు వున్న నీటి వసతిని బట్టి అర ఎకరమో, పావు ఎకరమో నాట్లు వేసుకునేవారు. ముఖ్యమంత్రిగారి మాట విని నాట్లు వేసుకుంటే పంటలు ఎండిపోయి పెట్టుబడి కూడా రాకుండా పోయింది. కరెంట్ రాలేదు, పంటలు పండలేదు. ఈ రకంగా ఈ ముఖ్యమంత్రిగారి మాటలు నమ్మి చేసిన సాగు, వేసిన పంటలు వేసినవి వేసినట్లే ఎండిపోయాయి. ఇప్పుడు కూడా రోజుకు 9 గంటలు యిస్తున్నామనడం శుద్ధ పొరబాటు. ఎవరయినా ఒక మంత్రిని నాతోపాటు రమ్మనండి. ఉదయం 5 గంటల నుండి రాత్రి 7 గంటలవరకు ఏ రెండు గంటలో, మూడు గంటలో కరెంట్ యిస్తారు. నాలుగుసార్లు యింటరప్షన్స్ రావడం, కరెంట్ ట్రిప్ కావడం జరుగుతోంది. రాత్రి 12 గంటల తరువాత మిగతా కరెంట్ యిస్తామని అంటున్నారు. వేరే నాట్లు పెట్టవద్దని అంటున్నారు. ఈ ప్రభుత్వం మాట నమ్మి వేసిన పైరులు ఎండిపోయి రైతులు నష్టపోయారు. పెట్టుబడి పైసా కూడా రాలేదు. మీరు అన్న మాట ప్రకారం విద్యుత్ సరఫరా చేయలేదు. విద్యుత్ బిల్లులను మాఫీ చేసే బాధ్యత మీకు లేదా? విద్యుత్ సరఫరా చేయనప్పుడు విద్యుత్ బిల్ ఎందుకు కట్టాలని అడుగుతున్నాను. ముఖ్యమంత్రిమాటలు నమ్మి రోజంతా కరెంట్ వస్తుందని, రోజుకు 9 గంటలు కరెంట్ వస్తుందని నమ్మి వ్యవసాయం చేస్తే,, కరెంట్‌రాక పైర్లు ఎండిపోతే దానికి బాధ్యులెవరు? ఈ ప్రభుత్వం తప్పకుండా విద్యుత్ బిల్లులను రద్దు చేయాలి. రైతులు బిల్లులు కట్టే పరిస్థితిలేదు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే

పరిస్థితి వుంది. వారికి రెండు పూటలా భోజనం లేదు. రైతులు రైతు కూలీలుగా మారారు. రద్దు చేయవలసిన అవసరం , బాధ్యత ప్రభుత్వానికి వుందని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, మరొక విషయం. ముఖ్య మంత్రిగారికి సరియగు సలహాలు యివ్వడంలేదో, లేక తెలిసే చేస్తున్నారో తెలీడం లేదు. రైతు అనే వాడు 50 వేలు పెట్టి బావి త్రవ్వి, 15 వేలు పెట్టి పోల్, వైర్, ట్రాన్స్‌ఫార్మర్, మెటీరియల్ అన్నీ కొనుక్కొని, రు. 3,300 ట్రాన్స్‌కోకు డబ్బు కట్టి వ్యవసాయం చేసే పరిస్థితి వుందా? ఏ రైతుకు అంతటి ఆర్థిక పరిస్థితి వుంది? రైతుల ఆర్థిక పరిస్థితి గురించి మీకు ఐడియా వుంటే పోల్, వైర్ మొదలైనవి కొనే పద్ధతి పెట్టరు. మీకు ఆ అవగాహన లేనట్లుంది. ఇది వెంటనే విత్‌డ్రా చేసుకోవాలి. రైతు పోల్ వైర్‌కొనడం ఏమిటి? ఇది రైస్ మిల్లా, లేక ఫ్యాక్టరీనా? ఇదేం పద్ధతి? వెంటనే విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

(బెల్)

అధ్యక్షా, నా మీద కోపమా? ఇంకా గంట కూడా కాకుండా బెల్ కొడితే ఎలా? అధ్యక్షా, వ్యవసాయం విషయంలో ఒకటి, రెండు పాయింట్స్ చెబుతాను .

మ. 1.30

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సాగు భూమి తగ్గింది. దిగుబడి తగ్గింది. పెర్ ఏకర్ ఈల్డ్ తగ్గింది. ఉదాహరణకు 2001-02లో రు. 173.13 కోట్లు బడ్జెట్ వ్యవసాయానికి ఇచ్చారు. 70 శాతం ప్రజలకు జీవనాధారం కల్పించే రంగం అది. ఎంత చిత్తశుద్ధి ఉందో ఆలోచించాలి. జి.ఎస్.డి.పిలో 30 శాతం స్థూల ఉత్పత్తి ఉన్న రంగానికి రు. 173 కోట్లు ఇస్తే, ఖర్చు చేసింది రు. 141 కోట్లు. 2002-03 సంవత్సరంలో రు. 388 కోట్లు ఇస్తే, ఖర్చు చేసింది రు. 257 కోట్లు. ఏ విధంగా వ్యవసాయ రంగం ముందుకు పోతుంది? సాగు భూమి విషయంలో 2000-01లో రు. 76.76 లక్షల టన్నులు ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేస్తే, 2001-02లో అది 140 లక్షల టన్నులకు తగ్గింది. ఇదీ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో సాధించిన ఘనత. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో రైస్ ఉత్పత్తి హెక్టార్‌కు 2.7 టన్నులు. తమిళనాడులో 3.7 టన్నులు ఉంది. షుగర్ కేన్ విషయంలో 82 టన్నులు మన రాష్ట్రంలో ఉత్పత్తి చేస్తే, తమిళనాడులో 110 టన్నులు హెక్టార్‌కు ఉత్పత్తి అవుతుంది. అంటే ప్రభుత్వం ఏ మాత్రం కూడా వ్యవసాయం మీద శ్రద్ధ చూపకపోవడం, రైతాంగానికి సహకరించకపోవడం వల్ల, కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీ కల్పించకపోవడం వల్ల ఇటువంటి పరిస్థితి వచ్చింది. రైతు పరిస్థితి ఎట్లా ఉందంటే, రైతులు విత్తనాలు వేసుకున్న తరువాత విత్తనాలు సప్లయ్ చేస్తారు. ప్రైవేటు వారి వద్ద అప్పులు చేసి, విత్తనాలు వేసుకున్న తరువాత, పది సార్లు తిరిగితే, కాస్తో, కూస్తో సహకార బ్యాంకులు అప్పులు ఇస్తాయి. సకాలంలో వారిని ఆదుకోకపోవడం, నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు, అన్ని విధాలుగా రైతులను ఆదుకోక పోవడం వల్ల వ్యవసాయ రంగం కుంటు పడుతున్నది. రైతులకు సరైన గిట్టుబాటు ధర ఇవ్వ కపోవడం జరుగుతోంది. మరొకటి. మొన్న గవర్నరు గారి ప్రసంగంలో రు. 1200 కోట్లు డ్రిప్ ఇరిగేషన్‌కు ఇస్తామన్నారు. ఇది బృహత్తర పథకం అన్నారు. తీరా బడ్జెట్‌లో చూస్తే రు. 100 కోట్లు అన్నారు. ఏ మాట నమ్మాలి? ప్రభుత్వం మీద ఎవరికీ నమ్మకం లేకుండా పోయే అవకాశం ఉంది. రు. 1200 కోట్లు వాస్తవమా? రు. 100 కోట్లు వాస్తవమా? వారి ఉద్దేశం ఏమిటి? అమలు చేస్తారా, లేదా? డ్రిప్ ఇరిగేషన్ కాంగ్రెస్ గవర్నమెంట్‌లో కూడా ఉంది. మూడు, నాలుగు సంవత్సరాల నుంచీ చూస్తున్నాము. సెంట్రల్ సబ్సిడీ 90 శాతం ఇచ్చేది ఉంది. దానిని ప్రాపర్‌గా వాడుకోవడం లేదు. ఈ డ్రిప్ ఇరిగేషన్ అమలు చెయ్యదలుచుకుంటే, వాస్తవంగా రైతులకు డైరెక్ట్‌గా సబ్సిడీలు అందేలా చెయ్యాలి. మధ్య దళారులు ఉండరాదు. ఇజ్రాయిల్ టెక్నాలజీ కుప్పంలో మాదిరిగా అవసరం లేదు. రైతులకు లాభం కలిగేలా ఉండాలి.

స్థానిక సంస్థల విషయం. 73-74 రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్రప్రభుత్వం స్థానిక సంస్థలను పరిపుష్టి చెయ్యాలి. గ్రామీణ వ్యవస్థను అభివృద్ధి చెయ్యాలి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చెయ్యాలనే ఉద్దేశంతో రాజ్యాంగ సవరణ తెచ్చారు. 29 అధికారాలను

బదలాయిస్తే, నామమాత్రంగా డబ్బు లేని శాఖలను ఇవ్వడం జరిగింది. సగం అధికారాలు కూడా ఇవ్వలేదు. ఉన్న అధికారాల మీద నోడల్ అధికారుల వ్యవస్థ పెట్టి సర్పంచ్‌లకు, ఎం.పి.పిలకు ఎటువంటి అధికారాలు లేకుండా అయింది. ప్రభుత్వానికి స్థానిక సంస్థల మీద ప్రేమ ఉంటే, వాటిని బలోపేతం చెయ్యాలంటే, వెంటనే 73-74 రాజ్యాంగ సవరణ ద్వారా సంక్రమించిన అధికారాలనను బదలాయించాలి. రూరల్ వ్యవస్థను అభివృద్ధి చెయ్యాలంటే నోడల్ వ్యవస్థను వెంటనే రద్దు చెయ్యాలి. ఎన్నికయిన ఎం.పి.పిలకు, ఎన్నికయిన నాయకులకు అవకాశం ఇవ్వాలి. ఈ స్థానిక సంస్థలను ఏర్పాటు చేసినప్పుడు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. లోకల్ బాడీస్‌కు ఆర్థిక పరిపుష్టి కల్పించడానికి కార్పొరేషన్ పనిచేస్తోందా? ఏమీ లేదు. కనీసం వారి యొక్క రిపోర్టు కూడా అసెంబ్లీలో పెట్టలేదు. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రాజ్యాంగబద్ధంగా లోకల్ బాడీస్‌కు వచ్చే నిధులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నానను. 10వ ఆర్థిక సంఘం ఇచ్చిన డబ్బును ఈ రాష్ట్ర ప్రభుత్వం రు. 194 కోట్లు వాడుకుంది. దానిని వెంటనే లోకల్ బాడీస్‌కు రిలీజ్ చెయ్యాలి. ఉదాహరణకు జవహర్ రోజగార్‌ను ఎస్.జిఆర్.వైగా మార్చారు. వరంగల్ జిల్లాలో దీని క్రింద రు. 16 కోట్లు ఇండికేషన్ ఇస్తే, ఇప్పటి వరకు రు. 12 కోట్లు మాత్రమే రిలీజ్ చేశారు. మిగతాది ఏప్రెల్‌లో రిలీజ్ చేస్తారు. దానిని వచ్చే సంవత్సరానికి మొదటి దశగా లెక్కలు వేస్తారు. దాని వల్ల రు. 4 కోట్లు ఆ జిల్లాకు. నష్టం జరిగింది. రాష్ట్రానికి రు. 100 కోట్ల నష్టం జరిగింది.. ఈ విధంగా లాస్ అవుతున్నాను. వెంటనే ఈ సంవత్సరం డబ్బు లోకల్ బాడీస్‌కు రిలీజ్ చెయ్యాల్సిన అవసరం ఉంది. లోకల్ బాడీస్ విషయంలో మరొకటి. ఒక మండల ప్రజాపరిషత్ ఆఫీసు ఉంటే ఎలక్ట్రిసిటీ, టెలిఫోన్, ఇతర ఖర్చులు ఉంటాయి. శాలరీస్ ఉంటాయి. అన్నీ కలిపి సెంబర్ స్టేట్‌మెంట్ అంటారు. అధికారులకు తెలుస్తుంది. దాని ద్వారా ఆ మండలానికి రిలీజెస్ చెయ్యాలి. గత నాలుగయిదు సంవత్సరాల నుంచీ రిలీజ్ చెయ్యడం లేదు. దాని వల్ల మండలాల తలసరి ఆదాయం, ఆ మండల అభివృద్ధికి వాడవలసింది శాలరీస్‌కు వాడారు. దాంతో అభివృద్ధి నిలిచిపోయింది. లోకల్ బాడీస్‌కు సెంబర్ స్టేట్‌మెంట్ ప్రకారం నిధులు రిలీజ్ చెయ్యవలసిన బాధ్యత ఉంది.

ఎడ్యుకేషన్‌ను తీసుకుందాము. ఉదాహరణకు నా నియోజక వర్గంలో 15 ప్రైమరీ స్కూల్స్‌ను అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌గా మార్చారు. కొన్నిటిని హైస్కూల్స్‌గా మార్చారు. పరిస్థితి ఏమంటే, కరవు ప్రాంతంగా డిక్లేర్ చేసి ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా, తమ పని అయిపోయిందనుకున్నట్లుగా అప్‌గ్రేడ్ చేసిన అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌కు టీచర్స్ లేకపోతే ఎట్లా? టీచర్స్ కావాలి. సబ్జెక్ట్ టీచర్లు కావాలి. జడ్.పి స్కూల్స్‌కి టీచర్ పోస్టులు కావాలి. భవనాలు లేవు. తరగతి గదులు లేవు. టీచర్లు లేరు. సబ్జెక్ట్ టీచర్లు లేరు. నామమాత్రంగా ఉంది. నేను డిమాండ్ చేస్తున్నానను.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

పాఠశాల భవనాలకు డబ్బు కేటాయించి, మంజూరు చెయ్యాలి. అదే విధంగా టీచర్ పోస్టులు మంజూరు చెయ్యాలి. సబ్జెక్ట్ టీచర్ పోస్టులు మంజూరు చెయ్యాలి. ఈ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. ఇంజనీరింగ్ కానీ మెడికల్ కానీ బిఇడి కానీ అన్నీ కూడా ప్రైవేటు కాలేజీలే. వీటిలో డబ్బు గల వారు చదువుకోగలుగుతారు. మామూలు వారు చదువుకోలేరు. ప్రభుత్వపరంగా కాలేజీలు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాను. ప్రైవేటు కాలేజీలిచ్చి, చదువుకునే అవకాశం కల్పించామనడం భావ్యం కాదు. పేద పిల్లలు చదువుకోడానికి అవకాశం రావాలంటే ప్రభుత్వ కాలేజీలు రావాలని డిమాండ్ చేస్తున్నాను.

జన్మభూమి కార్యక్రమం 18 విడతలు చేశామంటున్నారు. బలహీన వర్గాల జన్మభూమి, దళితుల జన్మభూమి, రైతు జన్మభూమి, మహిళా జన్మభూమి, వికలాంగుల జన్మభూమి అంటూ రకరకాలు పెట్టారు. కానీ ఈ 18 జన్మభూమి కార్యక్రమాలలోను రేషన్ కార్డులు కావాలని ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? వాటిని పరిశీలించారా? ఎప్పటికి వాటిని పరిశీలించి రేషన్ కార్డులు అర్హులైన వారికి ఇస్తారు? వృద్ధాప్య ఫించనులకు ధరఖాస్తులు ఎన్ని వచ్చాయి? ఎప్పటి వరకూ మంజూరు చేస్తారు? విడో

పెన్షన్స్‌కు ఎన్ని వచ్చాయి, హౌస్ సైట్స్‌కు ఎన్ని వచ్చాయి? ఎప్పటికి మంజూరు చేస్తారు? ఇళ్లు కావాలని ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి? ఎప్పటి వరకూ ఇస్తారు
ము.1.40

మనం జన్మభూమి కార్యక్రమం జరుపుకుంటున్నాము. ఆఫీసర్లను సంరించడం జరుగుతోంది. జన్మ భూమి కార్యక్రమంలో ఆఫీసర్లను నిలదీయమని ప్రజలకు చెప్పడం జరుగుతోంది. జన్మ భూమిని సార్థకం చేయాలంటే ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ఎంత మందికి ఇచ్చారు? మీరు జవాబు చెప్పేటప్పుడు చెప్పండి. ఎవరికి ఇస్తున్నారు? వికలాంగులకు సంబంధించి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? మూడు చక్రాల వాహనాలు కాని, కిరాణా కొట్లు కాని ఇచ్చారా? వారికి పెన్షన్స్ ఇచ్చారా? ఎంతమందికి ఇచ్చారు? ఎంత ఆర్థిక సహాయం ఇచ్చారో చెప్పండి.

నీరు–మీరు, ఫుడ్ ఫర్ వర్క్ – ఇది ఒక భోజన కార్యక్రమం. రు.1650 కోట్లు బూడిదలో పోసిన పన్నీరే అయింది తప్ప ఏమీ లేదు. అసలు ప్రభుత్వం ఎక్కడ ఉందో ముఖ్యమంత్రి గారు చెప్పాలి. ఆరు మీటర్లో, అర మీటరో గ్రౌండ్ వాటర్ పెరిగిందని ముఖ్యమంత్రి గారు చెప్పారు. నాకు గుర్తు లేదు. బాగానే ఉంది. పెరిగితే సంతోషమే. వద్దనడం లేదు. కానీ ముఖ్యమంత్రి గారే బోర్లు ఎండిపోయాయి అన్నారు. ఇప్పుడు ఎన్నో వేల బావులు ఎండి పోయాయని మీరు అంటున్నారు. రు.1650 కోట్లు ఖర్చు పెడితే గ్రౌండ్ వాటర్ ఎందుకు పెరగలేదు? మంచినీటి సమస్య ఎందుకు తీరలేదో చెప్పమనండి. జన్మ భూమి సమయంలో 50 శాతం రోడ్ల కార్యక్రమం, మట్టి కార్యక్రమం పెట్టి భోజనం చేశారు. నీరు–మీరు కార్యక్రమంలో చెక్ డ్యామ్స్, ఫీడర్ ఛానల్స్ అన్నారు. ఇది భోజన కార్యక్రమం తప్ప మరొకటి కాదు. డ్రింకింగ్ వాటర్. ఇది చాలా ఘోరం. ఇప్పుడు ప్రభుత్వాన్ని చూసి నవ్వాలో, ఏడవాలో అర్థం కావడం లేదు. సెప్టెంబరులోనో, అక్టోబరులోనో కరవు ప్రాంతాలుగా ప్రకటించారు. ఇక అంతేనా? చేతులు దులుపుకోవడమేనా మీ పని? ఎన్ని బోర్స్ ఎండిపోయాయి? ఎన్ని వాటర్ స్కీమ్స్‌కు ఎంత డబ్బు ఖర్చు పెట్టారు? బావులను లోతు చేయాలనే కనీస ఆలోచన ఉందా? కనీసం మంచినీళ్లు ఇవ్వడం లేదు. ఇవ్వాళ నా నియోజక వర్గంలో 125 బోర్‌వెల్స్ ఎండిపోయాయి. కొత్త బోర్లు వేయలేదు. 58 బావులు ఎండిపోయాయి. వాటర్ స్కీమ్స్ క్రింద ఉన్న బావులే కాదు. 125 బోర్లలో అరగంటా, గంట కంటే నీళ్లు రావడం లేదు. లోతు చేయవలసిన అవసరం ఉంది. దాని గురించి ఆలోచన చేయవలసిన అవసరం లేదా? కరెంటు కనెక్షన్స్ ఇవ్వవలసిన అవసరం లేదా? మంచి నీళ్లు లేక చాలా దుర్భరమైన పరిస్థితి ఉంది. కనీసం మంచి నీళ్లు తాగించలేకపోతే ఈ ప్రభుత్వం ఎందుకు ఉంది?

(అంతరాయం)

మొన్న 16 న ఆర్‌డబ్ల్యుఎస్ పైన డి.ఇలు, ఏ.ఇలు, ఎమ్.డి లతో ఒక మీటింగ్ పెట్టాము. ఎండిపోయిన బోర్ల స్థానంలో కొత్త బోర్లు వేయడానికి గాని, ట్రాన్స్‌పోర్టేషన్ ఆఫ్ వాటర్ కాని, బావుల లోతు తీయడానికి, ఎండిపోయిన బావుల స్థానంలో కొత్త బావులు తవ్వడానికి కనీసం రు. 2.00 కోట్లు నా నియోజక వర్గంలో ఖర్చు చేయాలి. దీని పైన ఈ సంవత్సరం మీరు ఏమి చర్య తీసుకున్నారు? జిల్లాకు రెండు కోట్లు, మండలానికి మూడు కోట్ల రూపాయలు ఇచ్చి సమ్మర్ ఓవర్‌కమ్ కావడానికి మంచినీళ్లు తాగించడానికి ఎట్లా వీలవుతుందో నాకు అర్థం కావడం లేదు. మొత్తం రాష్ట్రంలో ఉన్నటువంటి కాన్‌స్టిట్యుయన్సీస్‌లో 1036 మండలాలు ఉన్నాయి. మండలానికి కోటి రూపాయలు మంచినీటికి ఇస్తేనే సమ్మర్ నీటి కొరతను ఎదుర్కోవడానికి వీలు ఉంటుంది.

అదే విధంగా జత రు.10 వేలు ఖరీదు చేసే పశువులను తీసుకుపోయి రెడు వేలకు కబేళాలకు అమ్ముకుంటున్నారు. మా నియోజక వర్గంలో సోమ వారం సంత జరుగుతుంది. ఆ సంత రోజున లారీల మీద హైదరాబాదులో కబేళాలకు కోతకు

తీసుకుపోతున్నారు. లక్షల పశు సంపద నాశనం అవుతున్నది. రైతు పశు గ్రాసం కొని పశువులను సాకే పరిస్థితిలో లేడు. సన్నకారు, చిన్నకారు రైతులకు పశు గ్రాసం ఉచితంగా ఇవ్వండి. మా దగ్గర గడ్డి మోపు రు.60, 70 లు అమ్ముతున్నారు. ఇంకా ముందు ఎంతో కాలం ఉంది. మంచినీటిని యుద్ధ ప్రాతిపదికన ఇవ్వండి.

ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ ఇవ్వమంటే మండలానికి రు.200, 300 లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఇవ్వాళ కూలీలు వలస పోయారు. ఇళ్లకు తాళాలు వేసి ఉన్నాయి. గ్రామాలలో మహా ఉంటే 30, 40 మంది అదీ 60, 70 సంవత్సరాలు కలిగిన ముసలి వారు ఉన్నారు. వారికి కూడా భోజనం దొరకని పరిస్థితి ఉంది. ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ ఊరిలో 200, 300 మందికి ఇవ్వాలి. వారికి ఇచ్చేది రు.75 లు. ఒక్క రోజు మన సిటింగ్ ఫీజు కూడా కాదు. విడో పెన్షన్స్ రు.50 లు ఇస్తున్నారు. వారికి ఈ డబ్బుతో రెండు పూటలా భోజనం వస్తుందా? దానిని కూడా పెంచాలి. కనీసం నెలకు మన ఒక రోజు సిటింగ్ ఫీజు అయినా ఇవ్వమని నేను కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్, బిసి వెల్ఫేర్ లేదు. వెనుకబడిన వర్గాలపైన, దళిత వర్గాల పైన ఈ ప్రభుత్వానికి ప్రేమ లేదు. ఎన్నికల ముందు ఎన్నో వాగ్ధాలు చేస్తున్నారు. ముందడుగు, చైతన్యం, చేయుత, రోష్ని, ఆదరణ, మలుపు , సుఖీభవ లాటి ఎన్నో కార్యక్రమాలు ప్రకటిస్తున్నారు. ఎన్నికలు కాగానే అవి ఎక్కడికి పోతున్నాయో ఏవీ కనపడవు. ఈ ప్రభుత్వ పరిస్థితి అది. ఎస్‌సి., ఎస్‌టి లకు జనాభా ప్రాతిపదికన ఇవ్వాలి. ఎస్‌టిలు 6 శాతం ఉంటే 6 పర్సెంట్ ఇవ్వాలి. ఎస్‌సి లు 15 శాతం ఉంటే 15 శాతం బడ్జెటు ఇవ్వాలి. కనీసం బడ్జెటులో ఎక్కడా రెండు శాతం మించి ఇవ్వడం లేదు. పూర్తిగా వెనుకబడిన తరగతుల, దళితుల సంక్షేమం ప్రభుత్వం మర్చి పోయింది. ఇచ్చిన డబ్బు కూడా ఖర్చు పెట్టలేదు. ఎస్‌సి, ఎస్‌టి లకు గతంలో ఉన్న స్కీమ్స్ ల్యాండ్ పర్చేజింగ్ కాని, హౌసింగ్ కాని ఎక్కడకు పోయిందో తెలియదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 1978 లో బెస్ట్ ఎవైలబుల్ స్కూల్స్‌లో బ్రైట్ స్టూడెంట్స్‌ను తీసుకోవాలని స్కీమ్ పెట్టారు. మొన్నటి వరకు ఉంది. గత సంవత్సరం నుంచి దానిని ప్రభుత్వం రద్దు చేశారు. గిరిజన పిల్లలు మంచి స్కూలులో చదువుకునే అర్హత లేదా? రామంతపూర్ పబ్లిక్ స్కూల్ లాటి మంచి స్కూల్స్‌లో చదువుకోవడానికి వీరికి అవకాశం లేకుండా పోయింది. మరలా ఈ స్కీమును పునరుద్ధరించాలని కోరుతున్నాను.

ల్యాండ్ పర్చేజింగ్ స్కీమ్ పునరుద్ధరించాలి. జీవన ధార పథకం కొనసాగించాలి. పైపులైన్స్ వేసుకోవడానికి, మోటార్లను వేసుకోవడానికి సబ్సిడీ ఇచ్చే విధానాన్ని పునరుద్ధరించాలి. వికలాంగులకు పెన్షన్స్ ఇవ్వడం లేదు. మూడు చక్రాల బండి ఇవ్వడం లేదు. సబ్సిడీలు మంజూరు చేసినా బ్యాంకులు అప్పు ఇచ్చే పరిస్థితి లేదు. డిజేబుల్డ్ వెల్ఫేర్ గురించి వెంటనే చేయూత పథకం క్రింద డబ్బు ఇచ్చి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

వుమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ క్రింద పుట్టిన ప్రతి అమ్మాయికి అయిదు వేలో, ఎనిమిది వేలో ఇస్తామని అన్నారు. వాటిని కూడా ఇవ్వడం లేదు. ఎందుకు ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం లేదు? నిలబెట్టుకోలేనప్పుడు వాగ్ధానాలు ఎందుకు చేయాలి? వుమన్ వెల్ఫేర్‌లో డ్వాక్రా స్కీమ్ పి. వి నరసింహా రావు గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన పథకం. దానిని చంద్రబాబు నాయుడు గారు హైజాక్ చేశారు. సుమారు 4 లక్షల మంది డ్వాక్రా స్కీములో ఉంటే నీకు సీనియారిటీ లేదు కాబట్టి మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వము అంటున్నారు. దానిని అందరికీ ఇవ్వండి. మీరు ఏదైతే ప్రస్తుతం రు.10 వేలు ఇస్తున్నారో దానిని రు.15 వేలకు పెంచండి. అదే విధంగా వుమన్ లింకేజ్ స్కీమ్స్ క్రింద రుణాలు ఇప్పించండి. ఆ విధంగా ఆదుకుని వాటిని పరిపుష్టి

చేయవలసిన అవసరం ఉంది. హౌసింగ్ స్కీము అన్న మాట నిజంగా ఈ ప్రభుత్వానికి గుర్తు ఉండదా? లేకపోతే వీరికి ఏమైనా మందగించిందో నాకు తెలియదు కాని తెలుగు దేశం పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోను ఒకసారి చూసుకోమని అశోక గజపతి రాజు గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మా తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే సంవత్సరానికి 7 లక్షల ఇళ్ల చొప్పున 5 సంవత్సరాలలో 35 లక్షల ఇళ్లు కేటాయిస్తామని చెప్పారు. గుడిసె పథకం గాలిలో కలసిపోయింది. గత రెండు సంవత్సరాలలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. ఇంకో విచిత్రం ఏమంటే ఈ మూడు సంవత్సరాల మూడు నెలల్లో 5 లక్షల ఇళ్లు కూడా ఇవ్వలేదు. ఆ ఇచ్చిన వారు కూడా కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారు. మీరు ఇచ్చేదానిలో కాక వారు స్వంతానికి రు.650 లు ఇడబ్ల్యుఎస్‌లో లెట్రిన్స్ కట్టుకోవడానికి ఇవ్వాలి. బేస్‌మెంట్‌కు ఒక ఫోటో, లింటల్‌కు ఒక ఫోటో, రూఫ్ లెవల్‌కు ఒక ఫోటో ఇవ్వాలి. ఎందుకు ఇళ్లు కట్టడం? ఇవన్నీ కూడా ఏ.ఇ చూడాలి. డి.ఇ చూడాలి. డి. ఎమ్ గారికి ఫైలు పంపాలి. బ్యాంకులో జమ కావాలి. ఈయన పోయి తెచ్చుకునే సరికి ఆరు నెలు పడుతుంది. చెప్పులు అరుగుతున్నాయి కాని పని కావడం లేదు. దయచేసి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఈ రోజు రు.15500 లలో ఇల్లు ఎవరైనా కడ తారా? రు.15,500 ఉన్న దానిని రు.30 వేలకు పెంచాలి. రు.30,000 పర్ యూనిట్ చేస్తేనే నిజంగా వారికి న్యాయం చేసిన వారం అవుతాము. వారికి ఇళ్లు ఇచ్చిన వారం అవుతాము. లేకపోతే ఒక పక్కన ఇచ్చినట్లు ఇచ్చి ఇంకో పక్క లాక్కునేట్లుగా చేయడం ఎందుకు?
మ.1.50

అధ్యక్షా మీరు బెల్ కొట్టి నన్ను యిబ్బందిపెడుతున్నారు. పంచాయతీ రోడ్స్, ఆర్ అండ్ బి రోడ్స్‌కు సంబంధించి తెలుగుదేశం శాసనసభ్యులు చెబితే నాబార్డ్‌లో పని అవుతుంది. పియంజియస్‌వై మొదలైనవన్నీ వారికి అవుతాయి. మా నియోజకవర్గాల ప్రజలు పన్నులు కట్టరా? రోడ్స్ అనేవి రాష్ట్రం అంతటా కావాలి. అప్పుడే రాష్ట్రం అభివృద్ధి అవుతుంది. ఇంత అన్యాయమా? వడ్డించేది మీ చేతిలో వుంది కాబట్టి మీ వారికి ఈ రకంగా చేస్తారా? నాబార్డ్ నిధులు, పియంజియస్‌వై, వరల్డ్ బ్యాంక్ లోన్, ఆర్ఆర్‌యం, యంయన్‌పి మొదలైనవాటి ద్వారా నిధులు వచ్చినప్పుడు అందరు శాసనసభ్యులను సమానంగా చూడాలి. అప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లి ముందుకు పోతుంది. చంద్రబాబు నాయుడు గారూ, కాన్‌స్టిట్యుయెన్సీ డవలప్‌మెంట్ ఫండ్ ఎక్కడికి పోయింది? మమ్ములను ఈ రకంగా యిబ్బందిపెడితే ఎలా? ఒక శాసనసభ్యుడు ఒక గ్రామానికి పోతే బోర్ అడిగినా యివ్వలేక పోతే ఈ పదవి ఎందుకు? మోటర్ కాలిపోయిందంటే రిపెయిర్స్‌కు కూడా డబ్బు యివ్వలేకపోతే ఎలా? కాన్‌స్టిట్యుయెన్సీ డెవలప్‌మెంట్ ఫండ్ తీసివేయడం దురన్యాయం . మీ యంపిలనేమో కేంద్రం నుండి రు. 3 కోట్లో, రు. 4 కోట్లో అడిగి తీసుకురండని చెబుతారు. కాన్‌స్టిట్యుయెన్సీ డెవలప్‌మెంట్ ఫండ్ యివ్వవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

అదే విధంగా ప్రతిపక్ష సభ్యులనే వివక్ష లేకుండా అందరికీ సమానంగా ఈ ఫండ్ యివ్వాలి.

అధ్యక్షా, మైనారిటీస్ విషయం ప్రస్తావించదలచాను. వీరికోసం బడ్జెట్‌లో రు. 40 కోట్లు కేటాయిస్తే రు. 20 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తారు. ఖర్చు చేయగలిగినంత మాత్రమే బడ్జెట్‌లో కేటాయించండి.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, జనరల్ బడ్జెట్ మీద డిస్కషన్ జరుగుతోంది. డిస్కషన్ జరుగుతూ వున్నప్పుడు మధ్యాహ్నం 1. 30 గంటల తరువాత కూడా కూర్చున్న సందర్భాలు వున్నాయి. దురదృష్టం ఏమంటే ముఖ్యమంత్రిగారు న్యాయంగా అయితే వుండాలి, కానీ లేరు . వారు బిజీగా వుండవచ్చు. ఫైనాన్స్ మినిస్టర్ గారు కూడా లేరు. సంప్రదాయబద్ధంగా వ్యవహారం

చేసుకుందామనుకుంటే సరే. లేదా యిప్పుడు కూడా డిస్కషన్ లేకుండా పాస్ చేసుకుంటామంటే మాకు అభ్యంతరం లేదు. డిస్కషన్ లేకుండా పాస్ చేసుకోవడం సాంప్రదాయం అవదు. ఒక పద్ధతిలో పోవాలి. సభలో సీరియస్‌నెస్ లేకపోతే ఎలా? ఒక ఎక్స్‌పీరియన్స్ వున్న ట్రైబల్ శాసనసభ్యుడు , ప్రజల యిబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ వుంటే నోట్ చేసుకొని, హర్షించి ఏవిధరగా చేయాలనేది ఆలోచించకపోగా, ఈ రకంగా చేస్తే ఎలా? I request the Hon'ble Speaker to see that the Finance Minister, Chief Minister and all the Ministers are available while discussion on the Budget takes place. సీరియస్‌నెస్ లేకపోతే బడ్జెట్ పెట్టడం ఎందుకు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: త్వరగా కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్: ప్రభుత్వానికి ఈ బడ్జెట్‌పై విశ్వాసం లేదు.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు: అధ్యక్షా, ఎవరూ నోట్ చేసుకోవడం లేదు, ఎవరూ పట్టించుకోవడం లేదు అనుకోవడం పొరబాటు. డిబేట్ మొదలయ్యేటప్పుడు ఈ విషయం చెప్పడం జరిగింది. మేము బయటకు వెళ్లినా టివి చూస్తున్నాము. ఎక్కడికీ వెళ్లడం లేదు. మేము మంచి ఐడియాస్ కోసం సెర్చ్ చేస్తున్నాము. We are serious about the issue. We are searching for ideas. This is a forum which we can never neglect. We cannot afford to neglect it and it is also not proper to neglect it. Evey point raised by the Hon'ble Member is being noted down irrespective of the fact as to whether we take it or not. But this is a wrong concept to say that nothing is being noted down. Everybody is very very serious.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్: బడ్జెట్ అంటే తెలుగుదేశం శాసనసభ్యులకు ఎంత చిత్తశుద్ధి వుందో, ఎంత ప్రేమ వుందో, విశ్వాసం వుందో ఒకసారి ఆలోచన చేయండి. నేను బడ్జెట్ డిస్కషన్ యినిషియేషన్ చేస్తూ వుంటే వినే ఓపిక లేకపోతే ఎలా? ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో కాన్‌స్టిట్యుయెన్సీ డెవలప్‌మెంట్ ఫండ్ పెడితే, అది చూసి కేంద్రం కూడా పెట్టింది. మీరేమో కేంద్రం నుండి తెచ్చుకోండని యంపిలకు చెబుతున్నారు. రాష్ట్రంలో మాత్రం అమలు చేయడం లేదు. దీన్ని పునరుద్ధరించవలసిందిగా కోరుతున్నాను.

అదేవిధంగా మైనారిటీస్ కోసం బడ్జెట్‌లో కేటాయించినంత ఖర్చు పెట్టడం లేదు. మీరు మైనారిటీస్‌ను మభ్యపెడుతున్నారు. గత సంవత్సరం రు. 36 కోట్లు కేటాయించి రు. 20 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. గత మూడు సంవత్సరాలుగా యిదే పరిస్థితి వుంది. బడ్జెట్‌లో కేటాయించింది ఖచ్చితంగా ఖర్చు చేయండి. లేదా ఖర్చు చేయగలిగినంత మాత్రమే బడ్జెట్‌లో పెట్టండి. ఎక్కువ కేటాయించి తక్కువ ఖర్చు చేయడం ఎందుకు?

అధ్యక్షా, లా అండ్ ఆర్డర్ విషయం ప్రస్తావించదలచాను. గత ఆరేడు సంవత్సరాలుగా చూసినట్లయితే దొంగతనాలు , దోపిడీలు పెరిగాయి. హైదరాబాదు చుట్టుపట్ల హత్యలు, రాజకీయ హత్యలు, దళితులపై అత్యాచారాలు, లాకప్ డెత్స్ పెరిగాయి. ఎన్‌కౌంటర్స్, బూటకపు ఎన్‌కౌంటర్స్, ఆర్థిక నేరాలు, మహిళలపై అత్యాచారాలు, సైబర్ నేరాలు, పిల్లల కిడ్నాప్స్ పెరిగాయి. ఈ నేరాలన్నింటితో ఆంధ్ర రాష్ట్రం అతలాకుతలం అవుతోంది. ఆర్థిక నేరాలు పెరిగాయి. చార్మినార్ బ్యాంక్ మూతపడింది. మదర్ థెరిసా బ్యాంక్‌లో పేదలు దాచుకున్న డబ్బును తిన్నారు. కృషి బ్యాంక్ వ్యవహారం ఏమయింది? వెంకటేశ్వరరావును పట్టుకున్నారా? ఆయన ప్రభుత్వానికి దొరికే అవకాశం వుందా అని ఛాలెంజ్ చేస్తున్నాను. ఇది లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి మీ గొప్పదనం . ఈ ప్రభుత్వం ఎందులో ముందడుగులో వుందంటే

1. అప్పు కోసం విదేశీ ఆర్థిక సంస్థలకు దాసోహం

2. 57 వేల కోట్లకు పైగా అప్పులపై సంవత్సరానికి కట్టే వడ్డీ 8 వేల కోట్లు, రాష్ట్ర బడ్జెట్‌లో దాదాపు ఇది 30 శాతం
3. విద్యుత్, రవాణా, తదితర రేట్లు పెంచడంలో ఉరుకులు, పరుగులు
4. రైతులు, రైతు కూలీలు, చేనేత కార్మికులు, మహిళలు మరియు కార్పోరేటు విద్యా సంస్థల విద్యార్థుల ఆత్మహత్యలు
5. రైతులు తిండి కొరకు కిడ్నీలు అమ్ముకోవడంలో
6. ఎయిడ్స్ రోగుల సంఖ్యలో అంటు వ్యాధుల్లో
7. మతోన్మాదులను, మతతత్త్వశక్తులను బలపరచడంలో
8. స్థానిక సంస్థల అధికారాలు హరించివేయడంలో
9. ఆర్భాటంగా వినూత్న పథకాలు ప్రారంభించి--అటు తరువాత వాటిని అటకెక్కించడంలో
10. అంగన్ వాడి కార్యకర్తలను (ముఖ్యంగా మహిళలు ) గుర్రాలతో తొక్కించడంలో
11. పసిపిల్లల అమ్మకాలలో
12. నకిలీ ఎన్‌కౌంటర్లు చేయించడంలో
13. లాకప్ మరణాలు చేయడంలో
14. హత్యలు, అత్యాచారాలు, మానభంగాలలో
15. గిరిజనుల భూములను అన్యాక్రాంతం చేయించడంలో
16. ప్రైవేటు, సహకార బ్యాంకులు, ఫైనాన్స్, చిట్ ఫండ్ కంపెనీలు బోర్డులు రాత్రికి రాత్రి తిప్పేసి డిపాజిటర్లకు శఠగోపం పెట్టడంలో
17. మంత్రులు హత్యలు చేయించడంలో
18. మంత్రులు అసమర్థులుగా తయారవడంలో
19. ముఖ్యమంత్రి పట్టి వాగ్దానాలు చేయడంలో
20. తెలుగుదేశం నాయకులు, మంత్రులు ఎం .ఎల్.ఏ.లు పనికి ఆహార బియ్యం స్వాహా చేయడంలో
21. సహకార సంఘాల ఎన్నికలను వాయిదా వేయడంలో
22. అక్కరకురాని టెలి, వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించడంలో
23. ప్రజాధనాన్ని సొంత ప్రచారానికి మంచి నీళ్లలా ఖర్చు పెట్టడంలో
24. దళిత బలహీన వర్గాల పిల్లల యొక్క స్కాలర్‌షిప్‌లను దిగమింగడంలో
25. ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులను, నాయకులను, కార్యకర్తలను అణచి వేయటంలో
26. ప్రభుత్వ పనితీరుపై ప్రజలలో నిరసన, అసంతృప్తిలో
27. నీటి పన్ను, ఆస్థి పన్ను, పాల ధరలు పెంచడంలో
28. పోలీసు, హాస్పిటల్ ఫైర్ ఇంజన్‌లలో యూజర్ ఛార్జీలను వేయడంలో
29. మంచిగా నడుస్తున్న పరిశ్రమలను అతి తక్కువ ధరలకు అమ్మివేయడంలో
30. పరిశ్రమలను మూసి వేయించడంలో
31. కార్మికులను వీధి పాలు చేయించడంలో
32. అవినీతి, అక్రమాలు, అన్యాయాలలో
33. మిత్రపక్షాల విశ్వాసాన్ని కోల్పోవడంలో
34. విదేశీయానాలు చేయటంలో
35. రాష్ట్రాన్ని ప్రజానీకాన్ని ఊహాలతో విహరింప చేయడంలో
36. మైనార్టీల విశ్వాసాన్ని కోల్పోవడంలో
37. రోడు యాక్సిడెంటులలో
38. కాలేజీ (ఇంజనీరింగ్ ) ఫీజులు పెంచడంలో

39. పరీక్షలు సక్రమంగా నిర్వహించలేకపోవడంలో
40. నిరుద్యోగులను పెంచడంలో
41. ప్రతి వ్యక్తి యొక్క తలసరి అప్పును నిత్యం పెంచడంలో
42. ప్రకృతి వైపరీత్యాలు సంభవించడంలో
43. ఆటలలో అరువు పథకాలను సాధించడంలో
44. ఆర్‌బిఐ నుండి ఓవర్‌డ్రాఫ్ట్ తీసుకోవడంలో
45. కేంద్రం నుంచి తగిన నిధులు రాబట్టలేకపోవడంలో
46. జన్మభూమిలోని పనులు పచ్చ చొక్కాల వారికి కేటాయించడంలో
47. పవర్ కట్‌లో
48. కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను మళ్లించడంలో
49. శాసనసభ చేత ఆమోదించబడిన బడ్జెట్‌ను ఇష్టమొచ్చినట్లు మార్పులు చేస్తూ పవిత్రమైన శాసనసభను అవమానించటంలో
50. చివరకు, ప్రజలను అన్ని రకాలుగా ఫూల్స్ చేయడంలో నారా వారి ప్రభుత్వం ముందంజలో ఉన్నది.

ఈ ప్రభుత్వ నిర్వాకం గురించి చెబుతూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: రేపు ఉదయం 8.30 గంటలకు సమావేశమగుటకు గాను హౌస్‌ను వాయిదా వేస్తున్నాను.

( సభ మరునాడు అనగా 25.2.2003, మంగళవారం ఉదయం 8.30 గంటలకు సమావేశమగుటకు గాను మధ్యాహ్నం 1.59 గంటలకు వాయిదాపడింది. )